ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఫిబ్రవరి 26, 2010
పదకొండవ సమావేశము, సంపుటము II, నంబరు.3
విరోధినామ సంవత్సర పాల్గుణ శు.13

**FRIDAY, THE 26TH FEBRUARY, 2010**

**ELEVENTH SESSION, VOLUME II, NO.3**

**7 PHALGUN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**శుక్రవారం, ఫిబ్రవరి 26, 2010**

విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

    విషయం : i) వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

    ii) చీమకుర్తిలోని గ్రానైట్ గనిలో ప్రమాదం గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. ప్రత్యేక ప్రస్తావన ః

4. సభా కార్యక్రమం ః

    విషయం: చీమకుర్తి ఘటనపై చర్చకు అనుమతి గురించి.

5. అర్జీల సమర్పణ ః

6. అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట ః

    విషయం : ముషీరాబాద్ మండలంలో ప్రభుత్వ భూమి అక్రమ స్వాధీనత గురించి.

7. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

8. 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు ః

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
## 2010, ఫిబ్రవరి 26 వ తేది, శుక్రవారం
## పదకొండవ సమావేశపు తొమ్మిదవ రోజు

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

### సభా కార్యక్రమం

### i) వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : ఛైర్మన్ సర్, నాయిదా తీర్మానం ఒకటి ఇచ్చి ఉన్నాము. దానిని ఒకసారి మీరు చదివి వినిపించి ఒక 30 సెకండ్లు నాకు సమయం ఇవ్వండి.

MR. CHAIRMAN: The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding deaths of labourers in an accident at Hamsa Quary in Chimakurthy, Prakasham District, steps taken to prevent and protect the lives of quary workers has been disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding accidental deaths of several Quary workers due to illegal mining at Chimakurthi in Prakasham District has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu and others regarding frequent power cuts in Urban and Rural areas causing problems to students and ryots in the State has been disallowed.

The fourth adjournment motion notice given by Sri Dachuri Rami Reddy Garu and others regarding accidental death of Quary workers due to illegal mining at Chimakurthi in Prakasham District and action against the management and concerned officials has been disallowed.

The fifth and the last adjournment motion notice given by Smt Majji Sarada Garu and others regarding introduction of Women Reservation Bill in Parliament in the light of the Cabinet approval for the same has also been disallowed.

### ii) చీమకుర్తిలోని గ్రానైట్ గనిలో ప్రమాదం – గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, చీమకుర్తిలోని గ్రానైట్ గనిలో యాక్సిడెంట్ జరిగింది . మనకు తెలిసిన వార్తల ప్రకారం, రెండు మృతదేహాలు బయటకు వచ్చాయి. ఇంకా 10, 15 భూమిలో 150 అడుగుల లోతున పడివున్నాయి. 15, 16 అడుగుల ఎత్తు కలిగిన స్లాబ్ కూలిపోయిందని విన్నాము . ఈ అంశం సభదృష్టికి తేవడానికిగాను వాయిదా తీర్మానం ఇచ్చాము. ఇంతకుముందు కూడా యాక్సిడెంట్స్ జరిగాయి, మట్టిపెళ్లలు, రంగురాళ్లు వంటివాటిలో, ఇల్లీగల్ మైనింగ్ జరుగుతున్నది . వారికి డబ్బు ఆదాయం బాగావస్తుంది. సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలేదు . అందువలన చర్చించడానికి వాయిదాతీర్మానం

అడిగాము. సభ ప్రొసీడింగ్స్ స్టాప్‌చేసి చర్చించాలని అభిప్రాయపడుతున్నాము . మీరు అనుమతి ఇస్తే చర్చిద్దాము.

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : అధ్యక్షా, మైనింగ్‌లో జరుగుతున్న అక్రమాలకు చీమకుర్తిలో జరిగిన సంఘటన ఒక ఉదాహరణగా చెప్పవచ్చు . మైన్స్ సెక్యూరిటీ అంశం కేంద్రప్రభుత్వం తాలూకు పరిధిలోకి వస్తుందనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వ అధికారులు దానిపైన నిర్లక్ష్యం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ అధికారులు మైనింగ్ లైసెన్స్ ఇవ్వడానికే పరిమితం అవుతున్నారు తప్ప దానిని కరక్టుగా చేస్తున్నారా లేదా? తగు రక్షణ సదుపాయాలు కల్పిస్తున్నారా, కార్మికులకు సేఫ్టీ ఉందా లేదా? ప్రజలకు అసౌకర్యంగా ఉందా అనే విషయంపైన దృష్టి పెట్టడంలేదు . దీనిని చర్చించాల్సిన అవసరం ఉంది . ప్రజలకు, కార్మికులకే కాకుండా ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు చాలా ఉన్నాయి . అందువలన ఎడ్జర్నమెంట్ మోషన్ ఎలౌచేసి చర్చ చేపట్టవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, నిన్న చీమకుర్తిలో జరిగిన సంఘటన టివిలలో, పత్రికలలో చాలా వివరంగా వచ్చింది . కేవలం నిన్నటి సంఘటన మాత్రమే కాదు, గత 5, 6 సంవత్సరాల నుండి 150 మంది చనిపోయారని తెలుస్తున్నది . క్రిందకు వెళ్లిన తరువాత, ప్రొటెక్షన్ వాల్స్ కట్టిన తరువాత లోతుగా తవ్వాలి . అవేమీ పట్టించుకోకుండా, లాభాలు దండుకుని తినడమే ధ్యేయంగా పెట్టుకున్నారు . మాకున్న సమాచారం ప్రకారం 50 మంది చనిపోయారని, చాలామందికి దెబ్బలు తగిలాయని సుమారు రెండువందల టన్నుల రాళ్లు, మట్టిలో పడి కూరుకుపోయి బయటకు తేవడానికి వీలులేని పరిస్థితి వచ్చింది . ఇక్కడే కాకుండా, సింగరేణి బొగ్గుగని, ఇతర గనులలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని , సెక్యూరిటీ మెజర్స్‌తో పాటు, బాధిత కుటుంబాలకు ఎప్పటి మాదిరిగా రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, వారికి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను .

MR CHAIRMAN: I have called the names, who have given the Adjournment Motions on Chimakurthi incident. I am not allowing any discussion on this.

(జూపూడి ప్రభాకర రావు మాట్లాడేందుకు ప్రయత్నించారు )

ప్రభాకర్ గారూ, మైనింగ్‌పైన బిఏసిలో అప్రూవ్ చేద్దాము. అప్పుడు డీటెయిల్డ్‌గా డిస్కస్ చేయవచ్చు. You have not given your name. సభకు మర్యాద ఉంది సార్, ప్లీజ్ టేక్ యువర్ సీట్? మీరు సీనియర్ లీడర్, వాళ్లు పేర్లు ఇచ్చారు కాబట్టి it is my boundened duty to ask them, since they have given their names. The Minister came with a reply. మైనింగ్ మీద డిస్కషన్ వచ్చినపుడు టేకప్ చేద్దాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మైనింగ్ డిస్కషన్ వచ్చేప్పటికి చాలా డిలే అవుతుంది . స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు బహుశా మంత్రిగారు రెడీగా ఉండి లేస్తున్నారేమో .

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మైనింగ్ మినిస్టర్ he is also the District Minister. వారు సంఘటనాస్థలంలో ఉన్నారు. వారు రావడానికి ఈరోజు, రేపు కూడా కుదరదు. ఈ విషయం మీద సభలో స్టేట్‌మెంట్ చేయడానికి అభ్యంతరం లేదు.

MR. CHAIRMAN: After the concerned Minister comes, he will give the statement.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ఈ మినిస్టరుగారు రెడీగా ఉన్నారా? లేక ఆ మినిస్టరుగారు వచ్చిన తరువాత చేయిస్తారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మినిస్టరుగారు సంఘటనాస్థలంలో ఉన్నారు. వచ్చిన తరువాత, స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, కరంటు కోతపైన వాయిదాతీర్మానం ఇచ్చాను. కరంటు కోత రాష్ట్రంలో చాలా తీవ్రంగా ఉంది. రాత్రి 10 గంటలకు పోయి, ఉదయం 4 గంటలకు వస్తోంది. మళ్లీ ఉదయం 11 గంటలకు పోయి సాయత్రం 4 గంటలకు వస్తోంది. మోటర్లు నడవడంలేదు. వాటర్ ట్యాంకులు నిండడంలేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, దయచేసి సబ్జక్టులోకి పోవద్దు. వారు సబ్జక్టుపైన మాట్లాడిన తరువాత, మాకు కూడా ఎంబరాసింగ్‌గా ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : మెన్షన్ చేయండి. ప్రతిరోజు ఒక ఎడ్జర్నమెంట్ మోషన్ మీపేరు మీద వస్తుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, సర్కారు పని షరా మామూలుగా ఉన్నంతకాలం, మేము కూడా షరా మామూలుగానే వ్యవహరించవలసి వస్తుంది. కరంటు లేక అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. లో వోల్టేజి వలన మోటార్లు కాలిపోతున్నాయి. వాటర్‌ట్యాంకులు నిండడంలేదు, తోటలు, పొలాలు ఎండిపోతున్నాయి. లోవోల్టేజి సమస్య చాలా తీవ్రంగా ఉంది.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అధ్యక్షా, చట్టసభలలో మహిళా రిజర్వేషన్ పైన గత డిసెంబరులో స్టాండింగ్ కమిటీ పెట్టారు. అది క్యాబినెట్ ఆమోదం పొంది, పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది. దానిని యథాతథంగా అమలుచేసేందుకు ఇక్కడ కూడా అవకాశం ఇస్తే చర్చించి, ఒక రిజల్యూషన్ పంపడానికి అవకాశం ఉంటుంది.

ఉ.10.10

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు ఏదయితే కోరుతున్నారో, దానికి సంబంధించి, గతంలో అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపించాము. అది అడ్వాన్స్ స్టేజ్‌లో వుందని అన్నారు. గౌరవ సభ్యులు చెప్పిన విషయం గురించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాను. అవసరమైతే ఇక్కడ మరొక తీర్మానం ఏకగ్రీవంగా పాస్ చేసి పంపించవచ్చు.

మిస్టర్ చైర్మన్ ః కేంద్ర మంత్రివర్గం బిల్లు ప్రవేశపెట్టడానికి నిర్ణయించారు కాబట్టి ప్రధాన మంత్రి గారిని, యుపిఎ చెయిర్ పర్సన్ గారిని ఈ సభ అభినందిస్తున్నది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమధానములు

## COTTAGE INDUSTRIES IN AGENCY AREAS

Q. No. 71 (3771)

SRI GADE SRINIVASULU NAIDU (SRIKAKULAM, VIZAINAGARAM, VISAKHAPATNAM) :

Will the Minister for Small Scale Industries be pleased to state:

a) Whether the Government is contemplating for setting up Cottage Industries basing on the produce available in agency areas so as to provide employment to Girijans;

b) If so, the product-wise and types of cottage industries proposed to be set- up;

c) Whether the Government will extend assistance and subsidy to set-up such Cottage Industries; and

d) if so, the details thereof?

MINISTER FOR SMALL SCALE INDUSTRIES, SUGAR, KHADI AND VILLAGE INDUSTRIES, PRINTING & STATIONERY (SMT D. K. ARUNA):

a) No, Sir.

b) Does snot arise.

c) Yes Sir

d) The Board is financing under Prime Minister's Employment Generation Programme (PMEGP) Scheme for units to set up in the agency areas by providing Margin Money/ Subsidy of 35% on the project cost. The Bank has to sanction the Loan.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, ఏజన్సీ ఏరియాలలో మన రాష్ట్రంలో 11 ఐటిడిఎ ప్రాంతాలు వున్నాయి. అడవులనుంచి అనేకమైన అటవీ ఉత్పత్తులు వస్తున్నాయి. జల వనరులు కూడా బాగానే వున్నాయి. కాని ఇక్కడ ఈ చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఆర్థిక సహాయం గురించి ఏమీ లయేజన్ చేయకపోవడం వల్ల హైడల్ ప్రాజుక్టులు పెట్టుకోవడానికి కాని, పట్టు పరిశ్రమలు పెట్టుకోవడానికి కాని తోడ్పాటు కరువవుతోంది. గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరేది , ఐటిడిఎ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు మోటివేట్ చేయడానికి, ఏ ప్రాజక్టులు ఏర్పాటు చేస్తే బాగుంటుందో వివరించడానికి, వారిని అనేక రకాలుగా ఆదుకుంటామనే నమ్మకం కల్పించడానికి ఒక లయేజన్ ఆఫీసరును ఏర్పాటు చేసి, అటవీ ప్రాంతంలో కూడా ఈ చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకునే వెసులుబాటును విస్తృతంగా కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ ః అధ్యక్షా, 20, జూన్, 2008లో పరిశ్రమలు, వాణిజ్య శాఖ నుంచి జారీ చేయబడిన జిఓ ఎంఎస్ 149 ను అనుసరించి, పారిశ్రామికాభివృద్ధి పెట్టుబడి విధానం, 2005-10 పథకం క్రింద ఎస్సి,

ఎస్‌టి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇస్తోంది. ఇదే కాక, 2005-10 ఇండస్ట్రియల్ పాలసీ పథకాలను అనర్హత జాబితాలో వున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవడం కోసం ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల విషయంలో అర్హత కలిగిన వాటిగా చేయడం జరిగింది.

ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు ఈ ప్రోత్సాహకాలు లభ్యంగా వున్నాయి. ఎస్‌టి లకు ఇచ్చే యూనిట్స్‌కు అందించే రుణాలపై 35 శాతం సబ్సిడీ వుంటుంది. అదే వుమన్ అయితే 40 శాతం వుంటుంది. అదే విధంగా యూనిట్ కాస్ట్ 50 లక్షల రూపాయలకు లిమిటేషన్ వుంది. యూనిట్ చెల్లించే విక్రయ పన్నులో 50 శాతం రీఎంబర్స్‌మెంట్ చేయడం జరుగుతుంది. ప్రతి ఎనర్జీ యూనిట్‌కు రూ.100 చొప్పున విద్యుత్ ఖర్చును రీఎంబర్స్ చేయడం జరుగుతుంది. స్టాంపు డ్యూటీని నూటికి నూరు శాతం రీఎంబర్స్ చేయడం జరుగుతుంది. పావలా వడ్డీకే రుణాలను వర్తింపజేయడం జరుగుతుంది. ఈ ఐడియల్ ఇండస్ట్రియల్ పార్కులో కొనుగోలు చేసిన భూమికి సంబంధించి, భూమి ఖర్చులో 1/3 వ వంతు రీఎంబర్స్ చేయడం జరుగుతుంది.

ఏజన్సీ ప్రాంతంలో లభ్యంగా వున్న ఉత్పత్తుల ఆధారంగా ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు ఇచ్చే కాటేజ్ ఇండస్ట్రీలకు సంబంధించి, చింతపండు గింజలు తీయడం, తేనె ప్రాసెసింగ్, వెదురు ఉత్పత్తులు, ఔషధ ఉత్పత్తులు, అగర్‌బత్తుల తయారీ, జీడిపప్పు ప్రాసెసింగ్, పసుపు, అనాస, మామిడి తాండ్ర, చెరుకు, టొమాటో జెల్లీ, ప్రత్తి గింజలు తియ్యడం – ఇటువంటివి ఎన్నో వున్నాయి. ఆయా ప్రాంతాలలో వారికి లభ్యమయ్యే ఉత్పత్తులనుబట్టి ఏ యూనిట్ పెట్టుకుంటే బాగుంటుందో పారిశ్రామిక వేత్తలు నిర్ణయించి ముందుకు వస్తే, ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుంది. అటువంటి విషయాలను చూడడానికి సెపరేట్‌గా ఒక లయేజన్ ఆఫీసర్ కావాలని వారు కోరడం జరిగింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో ఆ విధమైన ఆలోచనను చేస్తాము. ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి సరియైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) ః అధ్యక్షా, పారిశ్రామిక రంగానికి సంబంధించి, ఎస్‌సి, ఎస్‌టిలు పూర్తిగా తక్కువ సంఖ్యలో వున్నారని దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్.రాజశేఖర రెడ్డి గారు గుర్తించి, చాలా కార్యక్రమాలనను వారి కొరకు చేయడం జరిగింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతమంది ఎస్‌సిలను ఎంకరేజ్ చేసారు, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని యూనిట్లను నెలకొల్పారు ?

శ్రీ రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) ః అధ్యక్షా, దివంగత నేత డా. వైఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎస్‌సి, ఎస్‌టి బెనిఫిషియరీలను ఎంకరేజ్ చేయడానికి అనేకమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. మంత్రి గారు చెబుతున్నట్లుగా ఆ పథకాలు అమలు జరుగుతున్న మాట వాస్తవం . కాని, బ్యాంకర్లకు సంబంధించి, లోన్స్ ఇచ్చే విషయంలో వారు వెనకడుగు వేస్తున్నారు. లబ్దిదారులకు ప్రభుత్వమే బ్యాంకుకు గ్యారంటీ ఇచ్చే విధంగా క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ ఏర్పాటు చేసే కార్యక్రమానికి వైఎస్.రాజశేఖర రెడ్డి గారు రూపకల్పన చేసారు. దాని ప్రకారం బయట నుంచి ఎవరూ వారికి సెక్యూరిటీ ఇవ్వవలసిన అవసరం లేదు. అది అమలు చేసే ప్రతిపాదన ఏమైనా వుందా లేదా అనేది చెప్పాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) ః అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి గారు ఒక అద్భుతమైన పాలసీని తయారు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈ రాష్ట్రంలో నేషనలైజ్డ్ బ్యాంకులు, ఈ దేశంలో 25 శాతంగా వున్న పేదల నికర ఆదాయాన్ని

బ్యాంకుల ద్వారా గ్రామీణ వికాసానికి ఖర్చు చేయవలసిన ఒక అద్భుతమైన స్కీముకు ఎవరూ కన్‌సెంట్ ఇవ్వడం లేదు. అందరూ చేయాలని కోరుకుంటున్నారు కాని ఎవరూ చేయడం లేదు. అందువల్ల దీనిని ఎట్లా ముందుకు తీసుకెళ్లాలో ఆలోచించాలని కోరుతున్నాను. ప్రాక్టికల్‌గా చూస్తే, మీరు వచ్చిన తరువాత ఎంత మంది అప్లయ్ చేసుకున్నారు, ఎంతమంది రియల్‌గా ఇండస్ట్రీని స్థాపించారు అనే వివరాలను చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, ఎస్సి, ఎస్టిలకు సంబంధించి, 2005 నుంచి 2009 వరకు 157 యూనిట్లకు రూ.63.96 కోట్ల టెర్మ్ లోన్స్ ఇప్పించడం జరిగింది. రూ.31.35 కోట్ల సబ్సిడీని ఇవ్వడం జరిగింది. ఎస్సిలకు 59 యూనిట్లకు గాను రూ.26.19 టెర్మ్ లోన్స్‌ను, సబ్సిడీగా రూ.12.05 కోట్లను ఇప్పించడం జరిగింది. 2010లో 454 యూనిట్లకు ఇంత వరకు రూ.1465 కోట్ల సబ్సిడీని మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో 18 యూనిట్లకు 6 జిల్లాలలో షెడ్యూల్డు తరగతులకు చెందిన పరిశ్రమలకు సంబంధించి, రూ.21.23 లక్షలను సబ్సిడీగా మంజూరు చేయడం జరిగింది.

బ్యాంకర్ల నుంచి అనుకున్న స్థాయిలో సరియైన సహకారం లేని మాట వాస్తవం . అయినప్పటికీ మేము కెవిఐబి ద్వారా కాని, ఇతర విధాలుగా ఇండస్ట్రీ తరపున కాని, బ్యాంకర్లతో కూర్చుని ఫ్రీక్వెంట్‌గా మీటింగ్స్ జరుపుకోవడం, అప్లికేషన్లు పెట్టుకున్న వారికి అందరికీ ఇప్పించే ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. బ్యాంకర్లు మనం ఇచ్చే టార్గెట్లను పూర్తి చేయలేకపోతున్నప్పటికీ, వారి మీద వత్తిడి తీసుకొచ్చి, పూర్తి చేయించే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. పిఎంఇజిపి చాలా చక్కటి ప్రోగ్రామ్. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న యూనిట్లను ఏర్పాటు చేసి, ఉపాధిని కల్పించడం అనేది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా దివంగత నేత డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారు తీసుకురావడం జరిగింది.

ఆ పథకం క్రింద పెద్దఎత్తున జిల్లాలలోకి వెళ్లి మీటింగులు పెట్టి బ్యాంకర్లను కలసి, బ్యాంకర్ల ద్వారా ప్రజలను మోటివేట్ చేయడం జరుగుతోంది. చాలా వరకూ రుణాలు ఇవ్వడానికి వారు ముందుకు వస్తున్నారు. అందువల్ల టార్గెట్లను చాలా వరకూ పూర్తి చేయించే దిశలో ప్రయత్నం చేస్తున్నాము. ఎస్సి, ఎస్టి లకు రూ.250 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఈ మధ్యనే ఆర్‌బిఐ అప్రూవల్ రావడం జరిగింది. ప్రభుత్వ అనుమతి కోసం లేఖ వ్రాయడం జరిగింది. త్వరలోనే దీనిని పరిశీలించి వారు లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ESTBLISHMENT OF SOCIAL WELFARE HOSTELS

Q. No. 78 (3686)

SRI K.R.AMOS (ASSEMBLY), SRI S. JAGADEESWAR REDDY (MEHABOOB NAGAR), SRI T. BHANU PRASAD RAO (KARIMNAGAR),

Will the Minister for Social Welfare be pleased to state:

a) Whether it is a fact that Welfare Hostels for Scheduled Castes are not in accordance with the demand in certain Districts.;

b) If so, the action being taken for establishing sufficient number of Hostels; and

c) the district-wise details of Welfare Hostels established during the last thirty years?

MINISTER FOR SOCIAL WELFARE (SRI PILLI SUBASH CHANDRA BOSE)

a) No, Sir.
b) Does not arise.
c) District-wise details of the Hostels/ Institutions during the year 2009-10 are as follows;

| S.No | District Name | No. of Institutions | | |
|---|---|---|---|---|
| | | Boys | Girls | Total |
| 01. | Srikakulam | 42 | 21 | 63 |
| 02. | Vizianagaram | 42 | 20 | 62 |
| 03. | Visakhapatnam | 55 | 31 | 86 |
| 04. | East Godavari | 76 | 46 | 122 |
| 05. | West Godavari | 87 | 67 | 154 |
| 06. | Krishna | 98 | 66 | 164 |
| 07. | Guntur | 57 | 38 | 95 |
| 08. | Prakasham | 89 | 28 | 117 |
| 09. | Nellore | 102 | 50 | 152 |
| 10. | Chittoor | 197 | 31 | 128 |
| 11. | Kadapa | 107 | 41 | 148 |
| 12. | Anantapur | 90 | 36 | 126 |
| 13. | Kurnool | 76 | 26 | 102 |
| 14. | Mahaboobnagar | 82 | 20 | 102 |
| 15. | Ranga Reddy | 47 | 20 | 67 |
| 16. | Hyderabad | 13 | 8 | 21 |
| 17. | Medak | 67 | 23 | 90 |
| 18. | Nizamabad | 53 | 14 | 67 |
| 19. | Adilabad | 60 | 18 | 78 |
| 20. | Karimnagar | 81 | 24 | 105 |
| 21. | Warangal | 76 | 23 | 99 |
| 22. | Khammam | 55 | 29 | 84 |
| 23. | Nalgonda | 88 | 38 | 126 |
| | TOTAL | **1640** | **718** | **2358** |

ఉ. 10.20

శ్రీ కె. ఆర్. ఆమోస్ ః హాస్టళ్లలో ఉన్న సీట్లు ఎన్ని? మొత్తం హాస్టళ్లలోని సీట్లు భర్తీ అయ్యాయా? ఇంకా ఖాళీలు ఉన్నాయా? సీట్లు లేకుండా విద్యార్థులు వేయిటింగులో ఉన్నారా? రెండవ విషయం, మెడికల్ ఫెసిలిటీస్ రెగ్యులర్‌గా హాస్టల్‌లో కల్పించవలసినవి కల్పించడం లేదని కంప్లయింట్. దానిని మంత్రిగారు కొంచెం క్లారిఫై చేయాలి. ఇన్యూరెన్స్ సదుపాయాలు హాస్టల్‌వారికి కల్పించాలని 2006లో ప్రభుత్వం డిసైడ్ చేసినది. ఇంతవరకూ ఎంతమందికి ఇన్యూరెన్స్ ప్రొవైడ్ చేశారు. 2,500 ఎస్.సి హాస్టల్స్ నిర్వహణకు రూ.300 కోట్లు కేటాయించారు. కాని విడుదల అయిన నిధులు రూ.120 కోట్లు మాత్రమే. కాంట్రాక్టర్‌కి అడ్వాన్స్ పేమెంట్ చేస్తారు. వర్క్ ప్రారంభం కావు అయినా అడ్వాన్స్ పేమెంట్ చేస్తారు. హాస్టల్స్ నడవాలి. డబ్బులు కరెక్ట్ టైమ్‌లో ఇవ్వకపోతే హాస్టల్స్ ఎలా నడుస్తాయి ? దయచేసి ఈ విషయాలను క్లారిఫై చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : మన రాష్ట్రంలో 2,358 సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయి. దానిలో మొత్తం శాంక్షన్ అయిన సీట్లు 2,60,800, ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య 2,48,320. సరిపడా హస్టల్స్ మంజూరు చేయడం జరిగింది. ఇక్కడ ఇంకా సీట్లు ఉన్నాయి. కొత్త హాస్టల్స్ ఇవ్వవలసిన అవసరం లేదు. ఉన్నవాటిని సక్రమంగా నడుపుకుంటే సరిపోతుంది. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల నిష్పత్తి చూస్తే సరిపోతుంది. గౌరవ సభ్యులు పెద్దలు ఆమోస్‌గారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వివరణ ఇవ్వమన్నారు. విద్యార్థులు ఎవరైతే హాస్టల్స్‌లో బోర్డర్లుగా ఉన్నారో వారికి హెల్త్ అకామడేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ప్రతీ నెల స్థానికంగా ఉన్న పిపిసిలోని డాక్టర్లు వసతి గృహాలకు వెళ్లడం, పరీక్షలు చేయడం, సదరు కార్డ్స్‌లో మెన్షన్ చేయడం జరుగుతుంది. అదీకాకుండా, మెడి క్లైమ్ ఇన్స్యూరెన్స్ వచ్చింది. ఒక సంవత్సరానికి ఒక విద్యార్థికి రూ.26 లు, చొప్పున దాదాపు రూ.88 లక్షల వరకూ ఇన్సూరెన్స్ కట్టడం జరిగింది. వారికి ఏ వ్యాధి ఉన్నప్పటికీ తక్షణం వారు ఇన్స్యూరెన్స్ కంపెనీ సకాలంలో స్పందించకపోయినా, ఏదైనా సాంకేతిక కారణాల వల్ల వారు పేమెంట్ చేయకపోయినా, వ్యాధికి సంబంధించి పేమెంట్ ఇబ్బందిపడి ఇవ్వలేకపోయినా సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది., వారి ఆరోగ్యంలో శ్రద్ధ తీసుకొని ఇంకా అవసరమయితే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తీసుకొని విద్యార్థులందరి ఆరోగ్య విషయంలో డబ్బు లేదనే కారణంగా ఎక్కడా ఇబ్బంది కలగచే యకుండా చర్యలు తీసుకుంటున్నాము. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలో ఒక విద్యార్థికి ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండ్ నుండి రూ.4,30,000 మంజూరు చేయడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్య విషయంలో రూ.88 లక్షలు ఖర్చు పెట్టిన దాని మీద గౌరవ సభకు విజ్ఞప్తి చేసేదేమంటే, ఇన్స్యూరెన్స్ స్కీమ్ వల్ల ప్రభుత్వానికి రూ.88 లక్షలు ఖర్చు పెట్టినా, మనం తీసుకునేది చాలా తక్కువగా ఉంటుంది. గత సంవత్సరం కేవలం రూ.22,000 మాత్రమే క్లైమ్ చేశాము. దాని మీద విస్తృత సమావేశం కూడా షెడ్యూల్డు కులాల గౌరవ శాసనసభ్యులతో, శాసన మండలి వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నుండి చేయాలనే ఆలోచన ఉంది. త్వరలో వారందరిని పిలిచి సమావేశం ఏర్పాటు చేసి, దాని మీద ఒక అభిప్రాయం తీసుకోవాలనే ఆలోచన ఉంది. ఆ చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ : ఇక సప్లిమెంటరీ ఏముంది? అభిప్రాయాలు సేకరిస్తారు. ఇక ఏమి ఉంటుంది ?

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి: 23 డిసెంబర్‌న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో ఒక వార్త వచ్చింది. ఏసిబి., అధికారులు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ అధికారుల మీద దాడి చేశారు. చాలా ఇర్రెగులారిటీస్ ఉన్నాయని కనుకున్నారు. వాటి మీద విచారణ జరిపిస్తారా? నేను పేపర్ కటింగ్ తమకు పంపిస్తాను.

( గౌ. సభ్యులు పేపర్ కటింగ్‌ను పంపించడం జరిగింది )

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: హాస్టల్స్ పని మెరుగుపరచడానికి వివిధ ప్రభుత్వ అధికారులు వరుసగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వారు చెప్పినట్లుగా, తప్పు చేసిన వారిని ఎవర్ని విడిచిపెట్టే సమస్య లేదు. మామూలుగా మా అధికారులు ఎవరు చేసినా, విడిచిపెట్టే అవకాశం లేదు. ఇక ఏసిబివారు చేస్తే సమస్యే లేదు. క్షమించే ప్రశ్న తలెత్తదు. మామూలుగా తహసీల్దారు తనిఖీ చేసిన రిపోర్ట్ మీద కూడా చర్యలు తీసుకుంటాము. ఏసిబి రిపోర్ట్ మీద క్షమించే ప్రశ్న లేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : నేను ఒక స్పెసిఫిక్ ప్రశ్న అడుగుతున్నాను. ప్రకాశం జిల్లా కందుకూరులో ఎలుగుబంటి సూర్యనారాయణ నాయకత్వంలో రూ.40 లక్షలు ఖర్చు పెట్టి హాస్టల్ భవనం కట్టారు. 5 సంవత్సరాలు అయింది. దాదాపు రూ.1.00 లక్ష ఖర్చు పెట్టి చిన్న రిపేర్లు చేస్తే హాస్టల్‌ని షిఫ్ట్ చేయడం జరుగుతుంది. కానీ ఆ హాస్టల్ ప్రైవేట్ బిల్డింగ్‌లో నడుపుతూ నెలకు రూ.8,000లు అద్దె కడుతున్నారు. ఎప్పటిలోగా చిన్న రిపేర్లు చేసి అక్కడ షిఫ్ట్ చేస్తారు? అక్కడ సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఉంది. 500 మందికి పైగా పిల్లలు ఉన్నారు. అగ్గిపెట్టెల పరిశ్రమ మూతపడితే అందులో ప్రారంభించారు. మొత్తం 15 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. 80 మంది పడుకునే చోట 150 మంది పిల్లలు పడుకుంటున్నారు. త్రాగునీరు లేదు. ట్యాంకర్లలో నీరు తెచ్చుకుంటున్నారు. ఈ ప్రశ్న రెండు సంవత్సరాల క్రింద వస్తే, త్వరలో కడతామని రిప్లై కూడా ఇచ్చారు. ఎప్పుడు కడతారో సీరియస్‌గా చెప్పమనండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, కరీంనగర్, నిజామాబాద్) : సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాల్లో ఎన్ని ఉన్నాయి? సొంత భవనాల్లో ఎన్ని ఉన్నాయి? రెండవ ప్రశ్న, పిల్లలకు రాత్రిపూట కోచింగ్ ఇచ్చే టీచర్స్, విద్యావాలెంటీర్లను ఏర్పాటు చేస్తారా?

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) : జిల్లాలవారీగా బాలబాలికల హాస్టల్స్ లిస్ట్ ఇచ్చారు. సంతోషం. ఈ హాస్టల్స్‌లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కి ఆఫీసర్లు ఇన్‌ఛార్జ్‌లు ఎక్కువగా ఉన్నారు. పోస్టులన్నీ ఖాళీలుగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, చట్టాలు ఎన్ని ఉన్నప్పటికి, క్షేత్ర స్థాయిలో ఇంప్లిమెంట్ కావడం లేదు. మూడు నెలల క్రిందట వరంగల్ పట్టణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులు విష జ్వరంతో బాధ పడుతున్నట్లుగా, పేపర్లో చూసి నేను వెళ్లి వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లాను. వైద్యం చేయించాను. జిల్లాలలో హాస్పిటల్ కమిటీలు ఉన్నాయి. వాటి సమావేశాలు జరగడం లేదు. కనీసం ఆ సమావేశం జరిపిస్తారా? వాటి మీద పర్యవేక్షణ ఉంటుందా? మూడు రోజుల క్రితం ఏటూరు నాగారం ఎస్.టి హాస్టల్‌లో ఒక అమ్మాయి సూసైడ్ చేసుకుంది. దానికి కారణం కేవలం వార్డన్ అని పేపర్లో వచ్చింది. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఉ.10.30

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ప్రస్తుతం 593 వసతి గృహాలు అద్దె భవనాలలోనూ, 1765 వసతి గృహాలు ప్రభుత్వ భవనాలలోనూ ఉన్నాయి. దివంగత డా.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంటెగ్రేటెడ్ హాస్టల్స్ కాన్సెప్ట్ తీసుకున్న తరువాత 77 ఇంటెగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయి. అదే విధంగా, అవినీతి ఆరోపణలు ఉన్న ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టడం లేదు. పెద్ద వారి మీద కూడా డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటున్నామని మీ ద్వారా గౌరవ సభ్యురాలు పద్మావతి గారికి తెలియచేస్తున్నాను. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గౌరవ సభ్యులు చెప్పిన దానికి, నెల రోజుల క్రితమే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను రెండు వందల వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరడం, వారు ప్రకటన కూడా ఇవ్వడం జరిగింది. ఏపీపీయస్సీ నుండి ఎంపికైన అభ్యర్థుల లిస్టు రాగానే ఆ రెండు వందల మందిని జాయిన్ చేసుకోవడానికి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, రామిరెడ్డి గారు చెప్పిన గ్రామాల పేర్లు వినపడ లేదు. మరల చెపితే సమాధానం తెలియచేస్తాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ప్రకాశం జిల్లా శింగరాయకొండ సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల 10 సంవత్సరాల నుండి 15 ఎకరాల స్థలంలో ఉన్న ఒక అగ్గిపెట్టెల కర్మాగారంలో నడుస్తోంది. దానిని పునఃనిర్మిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ పాఠశాలలో పిల్లలకు త్రాగడానికి నీళ్లు లేవు. ఎప్పటిలోపు పనులు మొదలుపెడతారు? అలాగే, ప్రకాశం జిల్లా కందుకూరులో రూ.35లక్షల రూపాయలతో భవన నిర్మాణం జరిగి మూడు సంవత్సరాలు అయినా కొద్దిగా మరమ్మత్తులు ఉన్నందున దానిలో చేరలేదు. ఒక లక్ష రూపాయలు అదనంగా కేటాయిస్తే ఈ మరమ్మత్తులు చేయించవచ్చు. ఇప్పుడు అక్కడ పాఠశాల అద్దె భవనంలో నడుస్తోంది. కందుకూరు, శింగరాయకొండలలోని పాఠశాలల గురించి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, కందుకూరు పాఠశాల గురించి వెంటనే రిపోర్టు తెప్పించుకొని దానిని ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకుంటాం. రెండవది, శింగరాయకొండ పాఠశాల విషయంలో నిధులు లభ్యతను బట్టి వెంటనే తగిన చర్య తీసుకొనుట జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, నేను అడిగిదానికి సమాధానం రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : పద్మావతి గారూ, మీ జిల్లాలో రెవ్యూ మీటింగు జరిగినప్పుడు అక్కడ ఈ పాయింటును రేయిజ్ చేయండి.

**తూర్పుగోదావరి జిల్లాలో ఇందిరమ్మ పథకం కోసం భూమి లభ్యం కాకపోవుట**

ప్రశ్న నెం. 72 (3702)

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి), కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో, ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో భూమి లభ్యం కాకపోవటం వల్ల ఇందిరమ్మ కార్యక్రమం క్రింద గృహ నిర్మాణాలు ఆలస్యం అయిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి? పథకాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు ప్రారంభించారా?

గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి) ః

అ) కొన్ని కేసులలో, ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద ఇండ్ల స్థలాలు లభ్యం కాకపోవటం వల్ల గృహాల నిర్మాణాన్ని చేపట్టడానికి వీలు కలుగలేదు.

ఆ) తూర్పు గోదావరి జిల్లా విషయంలో 1,77,063 మంది లబ్ధిదారులలో 91,728 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమయింది. తదుపరి, 85,335 మంది లబ్ధిదారులకు ఇంకా ఇళ్ల స్థలాలు కేటాయించవలసి ఉంది. భూ సేకరణ ప్రక్రియ వివిధ దశలలో ఉంది. కొన్ని కేసులలో, కోర్టు స్టే ఉత్తరువులు వున్నందున ఇళ్ల స్థలాల పంపిణీని నిలిపి వేయడమయింది. స్టే ఉత్తరువులను ఖాళీ చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ గిడుగు రుద్రరాజు ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుతం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాములలో ఇందిరమ్మ గృహాలు ఒకటి. మంత్రి గారి సమాధానంలో, ఇంకా 85,335 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించవలసి ఉందని, సుమారు 91,728 లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనిని బట్టి సుమారు 40 శాతం మంది లబ్ధిదారులకు స్థల సేకరణ చేయడం కాని, ఇళ్ల నిర్మాణం చేపట్టడం కాని జరగలేదని తెలుస్తోంది కాబట్టి వీరికి కూడా త్వరితగతిన ఇళ్లను ఇచ్చేందుకు పనులను వేగవంతం చేయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా, తూర్పు గోదావరి జిల్లాలో స్పెసిఫిక్‌గా ఏజెన్సీ ఏరియాలో 1/70 అనే ఎస్టీ చట్టం అమలులో ఉండడం వల్ల, ఏజెన్సీ ప్రాంతాలలో ఎస్సీ, బీసీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వీలులేదని అక్కడున్నటువంటి కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగింది. అందువల్ల, ఇందిరమ్మ ఇళ్లు ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం క్రింద అన్ని ప్రాంతాలలో ఎస్సీ, బీసీలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నా, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎస్సీ, బీసీలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. దాదాపు ఐదారు సంవత్సరాలనుండి కేసు కోర్టులో ఉంది కాబట్టి దీని మీద ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించే విధంగా కృషిచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా, ఇళ్ల స్థలాల కోసం తీసుకున్న వ్యవసాయ భూములకు సంబంధించి రైతులకు నష్టపరిహారం సకాలంలో ఇవ్వడం లేదు. అగ్రిమెంట్లు చేసుకోవడం, పెండింగులో పెట్టడం వల్ల నష్టపరిహారం సకాలంలో ఇవ్వకపోవడం జరుగుతుంది. దీనివల్ల, రైతులు రెండు విధాల నష్టపోతున్నారు. నష్టపరిహారం సకాలంలో రాకపోగా, ఫలసాయాన్ని కూడా వదులుకోవలసిన పరిస్థితి వస్తోంది కాబట్టి స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా, జిల్లాకు ఇవ్వవలసిన అమౌంట్ చాలా సంవత్సరాల నుండి పెండింగులో ఉంది. మా జిల్లాకు ఇవ్వవలసిన అమౌంట్ ఎప్పటిలోపు ఇస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నడిబొడ్డులో ఈ మధ్య కాలంలో దాదాపు 60 ఎకరాల దేవాదాయ శాఖ భూమిని స్థానిక ఎం.పీ, ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సీల సంయుక్త కృషి వల్ల సేకరించ డం జరిగింది. రాజమండ్రిలో దాదాపు 30 వేల అప్లికేషన్లు ఇళ్ల నిర్మాణం కోసం పెండింగులో ఉన్నాయి. ఇప్పటికే స్థలాన్ని సేకరించి, లభ్యమయ్యేలా చేసినా, ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టకపోవడానికి కారణం ఏమిటి? స్థలం ఉంది కాబట్టి వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రుద్రరాజు గారు చెప్పినట్లు రాష్ట్రమంతా 1/70 ఎస్టీ చట్టం అమలులో ఉన్న విషయం వాస్తవమే. ఏజెన్సీ ప్రాంతాలలో అక్కడున్న ఎస్సీలకు, బీసీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వరాదని కోర్టుకు వెళ్లిన మాట కూడా వాస్తవమే. ఎస్టీలకు సంబంధించిన భూములే కాకుండా మిగతా వాళ్లకు సంబంధించి కూడా దాదాపు 167 కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు 898 ఎకరాల భూమికి సంబంధించిన కేసులు కోర్టులో వివిధ దశలలో పెండింగులో ఉన్నాయి. దీనిలో 834 ఎకరాలు 33723 మందికి సంబంధించిన 94 కేసులు డిఎన్ అండ్ డిడి స్టేజీలో ఉన్నాయి. అలాగే, 214 ఎకరాలు 7069 మందికి సంబంధించిన 28 కేసులు పీబీ స్టేజీలోనూ, 63 లే అవుట్లకు సంబంధించి 343 ఎకరాలు, 16039 మందికి సంబంధించిన కేసులు అవార్డు స్టేజీలో ఉన్నాయి. అదే విధంగా, తూర్పు గోదావరి జిల్లాకు ఇవ్వవలసిన అమౌంట్ చాలా రోజుల నుండి పెండింగులో ఉందని అడిగిన దానికి.. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే దగ్గదగ్గరగా 2290 ఎకరాలు సేకరించాల్సింది ఉందనీ, భూ సేకరణ వివిధ దశలలో ఉందనీ ఇంతకు ముందే చెప్పడం జరిగింది. దీనిలో ఇంతకు ముందే రూ.121 కోట్లు రిలీజ్ చేయడం, ఖర్చు పెట్టడం కూడా జరిగింది. ఇంకా రూ.145కోట్లు అవసరం ఉంది. దీనిలో అత్యవసరంగా రూ.24.24కోట్లు విడుదల చేయవలసిందిగా ఆర్థిక శాఖను కోరడం జరిగింది. ఈ మొత్తాన్ని రిలీజ్ చేయగానే తగిన చర్యలు తీసుకోబడతాయని మనవి చేస్తున్నాను. రాజమండ్రిలో స్థల సేకరణ జరిగినా పెండింగులో ఉన్న 30 వేల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టడం లేదని గౌరవ సభ్యులు లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ గారు అడిగిన దానికి, ఒక్క తూర్పు గోదావరి జిల్లా మొత్తానికి 85,335 అప్లికేషన్లు ఇళ్ల స్థలాల కొరకు ఉన్నాయి. దీనిలో ఒక్క రాజమండ్రిలో ఇందిరమ్మ ఇళ్ల క్రిందే 30000 అప్లికేషన్లు పెండింగులో లేవు కాని, రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, హౌసింగ్ బోర్డు, హౌసింగ్ కార్పోరేషన్లకు సంబంధించి వివిధ దశలలో నిర్మాణం కావలసిన ఇళ్లు గౌరవ సభ్యులన్నట్లు 30000 వరకు ఉన్నాయి. వీటిలో కొన్ని రాజీవ్ స్వగృహ ద్వారా, కొన్ని రాజీవ్ గృహకల్ప ద్వారా, కొన్ని హౌసింగ్ బోర్డు ద్వారా నిర్మాణాలు జరుగుతున్నాయి. హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా నిర్మాణం జరగవలసిన వాటిపై అతి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, రాజమండ్రిలో సేకరించిన స్థలం దేవాదాయ శాఖ నుండి తీసుకోవడం జరిగింది. అక్కడున్న అర్చకులు చాలా ఉదారస్వభావంతో తమ భూమిని ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చారు. 30000 అప్లికేషన్లకు సంబంధించి ఇళ్లు కట్టించమని అడగడం లేదు. వెరీ క్లియర్‌గా మనకు అక్కడ భూమి ఉంది. మూడు, నాలుగు వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం ఉంది కాబట్టి వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా అడుగుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు లీగల్ కేసులకు సంబంధించి రెవ్యూ మీటింగు పెట్టారు. చాలా కేసులలో ఇక్కడున్న అధికారులు హైకోర్టుకు వచ్చి ఫాలో అప్ చేయడం లేదు కాబట్టి కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక జీపీని ఏర్పాటు చేసి పరిష్కరించే విషయాన్ని ప్రస్తావించారు. అప్పటి ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, తూర్పు గోదావరికి సంబంధించి లీగల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక జీపీని ఏర్పాటు చేసే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ గారు చెప్పినట్లు రాజమండ్రిలో దేవాదాయ శాఖ భూమిని ఇళ్ల స్థలాల కోసం సేకరించిన మాట వాస్తవమే కాని, ఈ భూమి ఒక్క ఇందిరమ్మ ఇళ్లకే కాకుండా

హౌసింగ్ కార్పోరేషన్‌కు, హౌసింగ్ బోర్డుకు, రాజీవ్ గృహకల్పకు, రాజీవ్ స్వగృహకు సంబంధించి కూడా ఉంది. హౌసింగ్ బోర్డుకు సంబంధించి మూడుసార్లు టెండర్లు పిలిచినా ఎవ్వరూ ముందుకు రాకపోతే, వెంటనే నిర్మాణాన్ని చేపట్టాలనే ఉద్దేశ్యంతో, ఈ మధ్యనే నామినేషన్ పద్ధతి మీద పనులు మొదలు పెట్టడం జరిగింది. వివిధ నిర్మాణదశల్లో ఉన్న వాటిని తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అదే విధంగా, లీగల్ కేసులకు సంబంధించి ప్రత్యేకంగా ఒక జీపీని నియమిస్తారా అని గౌరవ సభ్యులు గిడుగు రుద్రరాజు గారు అడిగిన దానికి, వాస్తవంగా ఈ అంశాన్ని జిల్లా కలెక్టరు మరియు సాంఘిక సంక్షేమ శాఖ చూస్తుంది. భూసేకరణ కార్యక్రమం మా శాఖకు సంబంధించింది కాకపోయినా సభ్యులు అడిగారు కాబట్టి సమాధానం వారి నుండి తెప్పించుకొని తెలియచేస్తున్నాను. లీగల్ కేసుల అంశాన్ని సంబంధిత మంత్రిగారికి, జిల్లా కలెక్టరుకు తెలియపరచడం ద్వారా వీలైనంత త్వరగా భూమిని సేకరించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను.

ఉ. 10.40

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు సప్లిమెంటరీ అడుగుటకు లేచి నిలబడ్డారు)

MR.CHAIRMAN: This question relates to housing scheme in East Godavari District. So I will allow supplementary pertaining to East Godavari District only.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో ఇండ్ల స్థలాలు లభ్యం కాకపోవడం వల్ల గృహాల నిర్మాణాలు చేపట్టడానికి వీలు కలగలేదు అన్నారు. కారణం ఏమిటనేది మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అక్కడ స్టే ఉన్నది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అక్కడ ఒక్కచోటే కాదు సార్, ...

MR. CHAIRMAN: I cannot allow discussion now. There are 8 more questions.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ప్రభుత్వం ధర విషయంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేసింది. మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు చెల్లించకుండా భూమిని ఇవ్వడానికి సిద్ధంగా లేరు. అందుకని ప్రభుత్వం మార్కెట్ రేటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదా? అలా ఉంటే, భూమిని ఇవ్వడానికి అభ్యంతరం లేదు. కనుక ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా, లేదా తెలియచేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలంలో చిన్న సన్నకారు రైతుల నుండి కూడా భూసేకరణ చేయడం జరిగింది. దయచేసి ఈ భూ సేకరణ చేసే విషయంలో చిన్న సన్నకారు రైతులకు ఏమైనా మినహాయింపు చట్టంలో ఉన్నదా, లేదా? లేకపోతే, చెయ్యమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. శిల్పామోహన్‌రెడ్డి : గౌరవ సభ్యులు సీతారాములు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా – తూర్పుగోదావరి జిల్లాలో భూమిని సేకరించలేకపోవడానికి భూముల రేటు చాలా ఎక్కువగా ఉండడం అంటే ఒక్కొక్క చోట దాదాపు 15, లక్షలు, 20 లక్షలు, 30 లక్షలు రూ.లు ఉంటున్న మాట వాస్తవం. అక్కడున్న పరిస్థితులలో సబ్ రిజిస్ట్రార్ చెప్పిన రేటుకు సంబంధించి అదే విధంగా మార్కెటు రేటు చూసుకొని సరైనటువంటి రేటును కలెక్టర్ నిర్ణయించడం జరుగుతుంది. ఈ విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకువెడతామని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీనివాసులు నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా – భూ సేకరణ విషయంలో చిన్న సన్నకారు రైతులకు సంబంధించి ఎక్కడా బలవంతంగా సేకరించడం అలాగే, ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన భూములను బలవంతంగా సేకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఏదైనా తప్పనిసరి పరిస్థితులలోనే తీసుకోవడం జరుగుతుంది కానీ, పూర్తి మినహాయింపు ఉండదని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

## ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, పి.హెచ్.సి.లు, ఉప కేంద్రాలలో నిదుల కొరత

ప్ర. సెం. 73 (3749)

సర్వశ్రీ /శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లీ), గుండుమల తిప్పేస్వామి (అనంతపుర్), డా. కె. రాజ్యలక్ష్మి (నామినేటెడ్)

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) నిధుల కొరత కారణంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేద్రాలు, ఉప కేంద్రాలు సరిగ్గా పని చేయడం లేదన్న విషయం వాస్తవమేనా ;

ఆ) విష జ్వరాలు, చికున్ గున్యా, డెంగూ, మలేరియా వంటి వాటివల్ల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సాధారణ ఆరోగ్య పరిస్థితులు క్షీణించాయా;

ఇ) అయితే, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను మెరుగుపర్చడానికి తీసుకున్న చర్య లేమిటి?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్) :

అ) లేదండీ. వాస్తవం కాదు.

ఆ) లేదండీ.

1. 2008 సంవత్సరంతో పోల్చుకుంటే 2009 సంవత్సరంలో మలేరియా సంఘటనలు తక్కువగా ఉన్నాయి. 2008 సంవత్సరంతో పోల్చుకుంటే 2009 సంవత్సరంలో డెంగూ, చికున్‌గున్యా సంఘటనలు పెరిగాయి.

2. 2008 సంవత్సరంలో 26,424 మలేరియా కేసులు, 313 డెంగూ కేసులు, 5 చికున్‌గున్యా కేసులు ఉండగా, 2009సంవత్సరంలో 24,798 మలేరియా కేసులు, 1190 డెంగూ కేసులు, 117 చికున్‌గున్యా కేసులు నివేదించబడ్డాయి.

ఇ) 1. మలేరియా, డెంగూ, చికున్‌గున్యా వంటి సీజను జ్వరాలను అరికట్టడానికి ఆరోగ్యశాఖ నివారణ చర్యలను తీసుకున్నది.

2. డెంగూ, చికున్‌గున్యా కేసులను త్వరితంగా రోగనిర్ధారణ చేసి, చికిత్స అందించడం కోసం అన్ని బోధన ప్రధాన కేంద్రాలలోను ఏరియా ఆసుపత్రులలోను రోగ నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

3. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఔషధాలు, మందులను సమకూర్చడం కోసం ఏటేటా డ్రగ్ బడ్జెటును కూడా పెంచడమవుతున్నది.

డా. మసాల పద్మజ : అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానమిస్తూ, వాస్తవం కాదని అన్నారు. నేను నిధుల కొరత కారణంగా PHCలు, సబ్ సెంటర్లు, సరిగా పనిచేయడం లేదని నేనంటే, – కాదని అంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 1,572 PHC సెంటర్లు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా సెంటర్లలో సరైన సదుపాయాలు లేనందువల్ల సరిగ్గా పని చేయడం లేదు. మరి నిధుల కొరత లేకపోతే ఎందుకని ఆయా సెంటర్లు సరిగ్గా పనిచేయడం లేదని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను. ఈరోజు దాదాపు నాలుగున్నర కోట్ల మంది వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రులకు వెడుతున్నారు. అందులో ఎక్కువ మంది గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన వారే ఉంటారు. అక్కడ వైద్యం కోసం వెడితే వైద్యులు ఉండరు, వైద్యులు ఉంటే మందులు ఉండవు. ఈ రెండూ ఉంటే సిబ్బంది కొరత. ఉదాహరణకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోనే ఇలా ఉంటే ఏజెన్సీలలో ఎంత దయనీయ పరిస్థితి ఉంటుందో చెప్పనలవి కాదు. రెండవ ప్రశ్న –సీజనల్ జ్వరాల వల్ల ఆరోగ్య పరిస్థితి క్షీణించిందా అని అడిగితే లేదండీ అంటూనే 2008వ సంవత్సరంతో పోల్చుకుంటే 2009 సంవత్సరంలో డెంగ్యూ, చికున్ గున్యా కేసులు పెరిగాయని అన్నారు. అంటే రెండూ కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్స్‌గా కనబడుతున్నాయి. నేను ఒక డాక్టరును. మరి గౌరవ హెల్త్ మినిస్టరు ఆయా జ్వరాలకు సంబంధించిన కేసులు పెరుగుతూనే ఆరోగ్య పరిస్థితి క్షీణించకుండా ఉండే కొత్త వ్యాధులేమైనా ఈ సమాజంలోకి వచ్చాయా తెలియచేయాలి. 2009 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దాదాపు కొన్ని లక్షల మంది ఈ వ్యాధులబారిన పడ్డారు. దాదాపు 800 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోతున్నా కూడా నివేదికలలో మాత్రం కొద్దిమంది అనే నమోదవుతున్నాయి. ఇది వాస్తవ విరుద్ధము. నివారణచర్యలను స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏ ఏ చర్యలు తీసుకున్నారంటే డ్రగ్ బడ్జెట్‌ను పెంచామని తెలిపారు. జాతీయ ఆరోగ్యం విధానం ప్రకారం 7 శాతం బడ్జెటును కేటాయించాలి. పక్క రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు 11%, 7%, 9% కేటాయిస్తున్నాయి. మనం లక్షా పదమూడు కోట్ల రూ. ల బడ్జెట్ అని ఘనంగా చెప్పుకుంటున్నాము. కానీ కేటాయిస్తున్నది మాత్రం మూడు శాతం కూడా కేటాయించడం లేదు. 2009 .....

(అంతరాయం)

అధ్యక్షా, నిన్ననే మహిళలకు ముప్పైమూడు శాతం రిజర్వేషన్ అన్నారు ఇవాళ మాట్లాడనివ్వకుండా చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావుగారూ, వారికి రాక రాక ఇప్పుడు అవకాశం వచ్చింది అందుకని ఎక్కువ సేపు మాట్లాడుతున్నారు, మీరు అప్పుడప్పుడూ వారికి కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : (మైక్ లేదు) అధ్యక్షా, కర్నూలు జిల్లా మహిళ అని సమయం ఎక్కువ కేటాయించినట్లు ఉన్నారు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : (మైక్ లేదు) ఛైర్మన్‌గారు నా మీద పెద్ద ఆరోపణ చేశారు. నేను కోరేదేమంటే 33 1/3శాతం రిజర్వేషనే కాదు, సభలో కూడా అంతే శాతం సమయాన్ని కూడా మహిళలకు కేటాయించవలసిందిగా కోరుతున్నాము.

(సభలో నవ్వులు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : (మైక్ లేదు) సార్, ప్రాంతీయ అభిమానంతో కాకుండా అందరికీ ఆ అవకాశం ఇవ్వాలి.

(సభలో నవ్వులు)

డా. శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, కర్నూలు జిల్లా అని నాకు అవకాశమిచ్చారని అన్నారు ఆ రకంగా అయినా నాకు సంతోషమే. అయితే, మాకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని మా ఎల్‌ఓపీ గారి మీద అభియోగం మోపారు కానీ, వాస్తవంగా మేమడిగే ప్రశ్నలు లాటరీలో ఎంపిక కాబడడం లేదు. ఇది మా దురదృ ష్టం . ఇప్పటినుండైనా మా ప్రశ్నలు వస్తాయని ఆశిస్తున్నాము.

MR. CHAIRMAN: As a Chairman I belong to the entire State. నాకు అన్ని ప్రాంతాలు సమానమే.

డా. శ్రీమతి మసాల పద్మజ : ధన్యవాదాలు అధ్యక్షా, మూడవ ప్రశ్న విషయానికి వస్తే, 2009-10 తో పోల్చుకుంటే 2010 -11 కు ఆరోగ్యం కొరకు కేటాయించిన బడ్జెట్‌లో 0.15 శాతం కోత విధించారు. ఇలా అయితే, PHCలకు సబ్‌సెంటర్లకు నిధులు సరిపోతాయా ఆ నిధులు సరిపోతాయా? వాటిని స్ట్రెంగ్తెన్ చేయడానికి వివరణ ఇవ్వవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, మంత్రిగారు నిధులు బాగానే ఇచ్చామని అన్నారు. కానీ, జిల్లాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్లకు యాభై శాతం మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. మలేరియాకు సంబంధించి Malaria Eradication Department ఉంది కాబట్టి ఆ ఫిగర్స్ కరక్ట్‌గానే ఉన్నాయి. కానీ ప్రశ్న 2 లో 2008 సంవత్సరంలో అయిదు చికున్ గున్యా కేసులు ఉన్నాయని అన్నారు కానీ, చిత్తూరు డిఆర్‌సి సమావేశంలో 658 కేసులు ఉన్నాయని అన్నారు.

ఉ. 10.50

కానీ ఒక్క చిత్తూరు జిల్లాకు సంబంధించి, జిల్లాలో జరిగిన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ మీటింగ్‌లో 658 చికెన్ గున్యా కేసులు, అలాగే డెంగ్యూ వ్యాధికి సంబంధించిన కేసులు 2009వ సంవత్సరానికి 175 కేసులు వున్నాయని తేలింది. అందుకు సంబంధించిన సమాచారం నా దగ్గర వున్న డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ ఇచ్చిన నివేదికలో వున్నది. అయితే, ఒక్క చిత్తూరు జిల్లాలోనే ఇన్ని కేసులున్నప్పుడు, రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నమోదయిన కేసులను కలిపినట్లైతే, చికెన్ గున్యా మరియు డెంగ్యూ వ్యాధుల సంఖ్య ఎక్కువగానే వుంటుంది. రాష్ట్రంలోని 23 జిల్లాల్లో

నమోదయిన కేసులు కరెక్టుగా రికార్డు కాలేదని నేను తెలియజేస్తున్నాను. రెండవది, నివారణ కొరకు ఏ విధమైన చర్యలు తీసుకుంటారనే విషయానికొస్తే, ముఖ్యంగా మునిసిపాలిటీల్లో ఈ చికెన్ గున్యా మరియు డెంగ్యూ వ్యాధులకు సంబంధించి నమోదయిన కేసుల వివరాలు జిల్లాలో వున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డి.ఎం.హెచ్.ఓ.) దృష్టికి రావడం లేదు. ఈ సమాచారం వచ్చేట్టు చూసుకోవాల్సిన అవసరం చాలా వుంది. మూడవది ఏమిటంటే, పి.హెచ్.సి.ల్లో 50% ఆరోగ్యశ్రీ పథకం క్రిందకు పోగా, దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిక్, హైపర్ టెన్షన్ వ్యాధిగ్రస్తులకు సంబంధించిన కేసులు ఆ పి.హెచ్.సి. పరిధిలో ఎంత మంది వున్నారు? వారికి రెగ్యులర్‌గా నెలసరి ఇచ్చే మందులకు ఎంత ఖర్చు అవుతుంది? అదే విధంగా ఆ పరిధిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారికి కంటిన్యూయస్‌గా మందులు ఇవ్వాల్సిన అవసరం వుంటుంది. వీటి గురించి రికార్డు చేసినట్లైతే, వాటికి తప్పకుండా నిధులు వేరుగా ఇవ్వాల్సిన అవసరం వుంది. ఎందుకంటే ఖమ్మం జిల్లాలో ఒక సర్వే నిర్వహించినప్పుడు, తెలుపు రంగు రేషన్ కార్డుదారులు 33% మాత్రమే వున్నారు. మిగితా వాళ్లు అంటే 67% పింక్ కలర్ కార్డుదారులే. అంటే 33% వ్యాధిగ్రస్తులు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళుతుండగా, మిగిలిన 67% వ్యాధిగ్రస్థులు ఇంకనూ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లుతున్నారు. కాబట్టి వీరికి ఇంకా ప్రభుత్వ ఆసుపత్రులపై వున్నటువంటి నమ్మకం అది. వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన కేటాయించిన నిధులో యాభై శాతం నిధులను మాత్రమే విడుదల చేస్తున్నారు. అట్లాగాకుండా, కేటాయించిన నిధుల్లో కోత విధించకుండా పూర్తి శాతం నిధులను ప్రభుత్వ ఆసుపత్రులకు విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి: అధ్యక్షా, నా ప్రశ్న ఏమని వుండిందంటే, పి.హెచ్.సి.ల్లో, సి.హెచ్.సి.ల్లో డాక్టర్ల, సిబ్బంది కొరత వుంది. సిబ్బందిని ఎప్పుడు నియమిస్తారో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరడం జరిగింది.

పి.హెచ్.సి.ల్లో, సి.హెచ్.సి.ల్లో నర్సుల నియామకాన్ని ప్రభుత్వం చేపట్టింది. అందుకు మీద్వారా మంత్రిగారికి అభినందనలు తెలియజేస్తూ, అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల, సిబ్బంది కొరత చాలా తీవ్రంగా వుంది. ఎప్పటిలోగా సిబ్బంది నియామకం జరుపుతారో తెలియజేయాల్సిందిగాను, అదే విధంగా డాక్టర్ల, సిబ్బంది యొక్క నియామకాల్లో ప్రభుత్వం ఏమైనా సరళాత్మకమైనటువంటి విధానం అవలంభించే ఆలోచన వుందా అనేది ఒకటి, రెండవది ఈమధ్యనే ప్రభుత్వం గ్రామీణ డాక్టర్లను నియమిస్తున్నామని, గ్రామీణ వైద్య వృత్తి విధానాన్ని ప్రవేశపెడుతున్నామని చెప్పింది. దానియొక్క విధి విధానాలు ఏమనేది మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, సోదరీమణి డా.మసాల పద్మజ గారు అడిగినట్లుగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిధుల కొరత వుందని, డాక్టర్ల, సిబ్బంది కొరత వుందని, మందుల కొరత కారణంగా సరైన సమయానికి వ్యాధిగ్రస్తులకు సరఫరా చేయడంలేదనే విషయాలపై వారి అభిప్రాయాలను తెలియజేశారు. గతంలో కూడా ఆ విషయాలపై ప్రభుత్వం చెప్పడం జరిగింది. వారు తెలియజేసినట్టుగా, వైరల్ వ్యాధులకు సంబంధించికానీ, మరే ఇతర ప్రాణాంతకమైన వ్యాధులు సంభవించినా కాని, ప్రభుత్వం కావల్సినటువంటి మందులను ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేయడం, అందుబాటులో ఉంచడం జరుగుతోంది. అదేవిధంగా మీరు ఒకసారి చూసినట్లైతే, రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ కనీ, విని,ఎరగని విధంగా రాష్ట్రాన్ని ఒక ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా చేయాలనేటటువంటి దృడ సంకల్పంతో, స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వైద్య, ఆరోగ్య శాఖకు సుమారు రూ.4,000.00 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా 2010-11వ

సంవత్సరానికిగాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారైనా డా.కె.రోశయ్యగారు వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 4,300.00 కోట్లు కేటాయించారు. ఇందులో, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి ఎన్.ఆర్.హెచ్.ఎం. ఫండ్స్ కింద గతంలో రూ.860.00కోట్లు వస్తే, ఈ సంవత్సరం రూ.1,100.00కోట్లు ఎన్.ఆర్.హెచ్.ఎం. ఫండ్స్ ద్వారా రాష్ట్రానికి వచ్చాయనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, డి.ఎఫ్.ఐ.డి. నిధుల విషయానికి వస్తే, రాష్ట్రానికి రూ.300.00కోట్లు డి.ఎఫ్.ఐ.డి. నిధులు రావడం జరిగింది. డి.ఎఫ్.ఐ.డి. నిధుల వినియోగానికి సంబంధించిన గడువు ముగిస్తుండడంతో, ఆ నిధుల సక్రమ వినియోగానికి గాను, రాష్ట్రంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలనే ఉద్దేశంతో, డి.ఎఫ్.ఐ.డి. గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది.

అయితే, గౌరవ సభ్యురాలు, డా.రాజ్యలక్ష్మి గారు చెప్పినట్లుగా, వున్నటువంటి సిబ్బంది,డాక్టర్ల కొరత విషయాలతో పాటు మిగితా ఇంకా కొన్ని ఇష్యూస్ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏ రకంగా బలోపేతం చేస్తుందనే విషయంలో, గతంలో కూడా మేము చెప్పడం జరిగింది. ఏమిటంటే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఉప కేంద్రాలను బలోపేతం చేస్తూనే, అందుకు కావల్సిన సిబ్బందిని కూడా, ఇప్పుడే గౌరవ సభ్యులు, శ్రీ జి.తిప్పే స్వామి గారు అడిగినట్టుగా, మూడు మాసాల వ్యవధిలోపలే డాక్టర్ల, సిబ్బంది నియామక ప్రక్రియను మొదలు పెట్టి ఖాళీ పోస్టుల్లో నియామకాలను భర్తీ చేస్తామని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతతో పాటు, మెరుగైన సౌకర్యాలు లేవనే విషయాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఉప కేంద్రాల్లో (సబ్ సెంటర్స్)లో కావల్సిన సిబ్బందిని, డాక్టర్లను మూడు మాసాల్లో భర్తీ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసుకుని, గౌరవ సభ్యులందరూ చెప్పినటువంటి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, త్వరలోనే గౌరవ సభ్యులందరికీ సమాచారం, అభిప్రాయాల నిమిత్తం నేను ప్రభుత్వం తరుపున ఉత్తరం వ్రాయడం జరుగుంది. మీ అభిప్రాయాలను, సమాచారాన్ని, మనోభావాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సబ్ సెంటర్స్‌ను, కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌ను స్ట్రెంథెన్ (బలోపేతం) చేయడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి ఎన్.ఆర్.హెచ్.ఎం.ఫండ్స్ ద్వారాగానీ లేదా మన రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖకు కేటాయించిన బడ్జెట్ ద్వారా గానీ నిధులను కేటాయించి పనులను పూర్తిచేయడమేగాకుండా, అందుకు కావల్సిన ఎక్విప్‌మెంట్, అంటే కనీసం సెకండ్ గ్రేడ్ పట్టణాల్లో కార్పొరేట్ స్థాయికి సమానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలనేటటువంటి ఒక దృఢ సంకల్పంతో ప్రభుత్వం వుంది. అందుకు కావలిసిన నిధులను త్వరలోనే విడుదల చేస్తుందనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రతి ఏరియా ఆసుపత్రిని, ఏజెన్సీ ఏరియాల్లో వున్న ఆసుపత్రులను, రూరల్ ఏరియాస్‌లో వున్న ఆసుపత్రులను ప్రభుత్వం బలోపేతం చేయడానికి, ఒక కన్సాలిడేటెడ్ పద్ధతిలో అంటే వివిధ ప్రాంతాల్లో వున్న సిబ్బందితో, పి.హెచ్.సి.లో వున్న సిబ్బంది పి.హెచ్.సి.లో లేరు, పి.హెచ్.సి.లో వున్న సిబ్బంది సబ్ సెంటర్స్‌లో లేరనే విషయాలను పరిగణనలోకి తీసుకుని, ఆ రకంగా ప్రస్తుతం వున్న సిబ్బంది ఎంత? ఇంకా ఎంత మంది సిబ్బందిని నియమించాలనే విషయాలను కూడా ఒక ప్రోగ్రామ్ పెట్టుకుని, ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వారా ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించిన సభ్యుల యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలనే ఉద్దేశంతో, మా శాఖ ముఖ్య కార్యదర్శి ద్వారా త్వరలోనే సభ్యులకు ఒక లెటర్ అందుతుందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. దాని ద్వారా గౌరవ సభ్యులిచ్చిన అభిప్రాయాలు, సూచనలు, కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్‌ను

ప్రభుత్వానికి ఇచ్చినట్లైతే, వాటిని పరిగణనలోకి తీసుకుని, ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, అదేవిధంగా రాష్ట్రంలోని ఏరియా ఆసుపత్రుల్లోగానీ, ఏజెన్సీ ఏరియాల్లో వున్న ఆసుపత్రుల్లోగానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గానీ, ఉప ఆరోగ్య కేంద్రాల్లోగానీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లోగానీ, కావల్సినటువంటి ఎక్విప్‌మెంట్ ఏర్పాటుచేస్తూ, డాక్టర్ల, సిబ్బందిని నియమించి, మందల కొరత కూడా ఎక్కడా లేకుండా, ఏ,ఏ వ్యాధికి, ఏ, ఏ వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌కు ఏ, ఏ మందులు వుండాలనే విషయాన్ని, ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన ఎక్విప్‌మెంట్ ఏర్పాటును గురించి ఆలోచించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.తిప్పేస్వామి: గ్రామీణ వైద్యుల గురించి వివరించండి మంత్రిగారు.

శ్రీ దానం నాగేందర్: అన్ని విషయాలు, గ్రామీణ ప్రాంతాల్లోగానీ, వేరే ఇతర ప్రాంతాల్లో గానీ, డాక్టర్ల, సిబ్బంది నియామకం మూడు మాసాల్లో పూర్తవుతుంది.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో విషజ్వరాలు ప్రబలినాయి. విషజ్వరాలు రావడానికి ముందే నివారణ చర్యలు తీసుకోవాలి. వచ్చిన తరువాత నివారణ చర్యలు తీసుకోవడమనేది రెండవ విషయం. కానీ హైదరాబాద్ నగరంలో దోమల బెడద ఎక్కువగా వుంది. ఇంకా మంత్రిగారి దగ్గరకు దోమలు భయపడి పోనట్టు వున్నాయి. ఏజెన్సీ ఏరియాలోనే గాకుండా నగరం మొత్తం కూడా బలమైన దోమలు రాత్రివేళల్లో ఎక్కువగా వుంటున్న కారణాన ప్రజలు వ్యాధులకు గురౌతున్నారు. దోమల నివారణకు గతంలో మునిసిపల్ సిబ్బంది ఫాగింగ్ మిషన్‌తో వీధులు తిరుగుతూ పొగ కొట్టేవారు. ఇప్పుడు అటువంటి నివారణ చర్యలు ఏమి కనబడడం లేదు. ప్రభుత్వం దోమల నివారణకు ఏదైనా ప్రత్యేకమైన స్కీమ్ ద్వారా చర్యలు చేపడుతుందా అని, మీద్వారా గౌరవ మంత్రిగారిని తెలియజేయవలసిందిగా నేను అడుగుతున్నాను.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, దోమల నివారణకు ప్రత్యేకంగా స్కీమ్ గానీ, దానికి ఒక పరిమితి అంటూ ఏది లేదు. నిరంతరం ఆ నివారణ ప్రక్రియ జరుగుతూ వుంటుంది. ప్రత్యేకించి దోమలను నిరోధించడానికి ఒక విధానం వుంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల్లో ఒక అవగాహన కల్పించడమనేది ఒకటి. 354 పి.హెచ్.సి. పరిధిలో, 608 గ్రామాల్లో ఐదు పర్యాయాలు మలేరియా వ్యాధి వ్యాపించి వున్నటువంటి పరిసర ఇళ్లల్లో జనరల్ స్ప్రే చేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలోని 23 జిల్లాలకు 23 మెట్రిక్ టన్నుల సైపాథిన్ 10%, అదే విధంగా 100 మెట్రిక్ టన్నుల డి.టి.డి. 50%, మరియు 200 మెట్రిక్ టన్నుల మెలాథిన్ 25% పంపడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో 3,550 మలేరియా ఎఫెక్టెడ్ గ్రామాల్లో యాంటి లార్వల్ మెజర్స్ కూడా తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి గతంలో కూడా ఒక సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. యాంటి లార్వల్ మెజర్స్‌లో భాగంగానే దోమలనుంచి ప్రొటెక్ట్ చేయడానికి ఫాగ్‌ను గానీ, మెడికల్ కిట్స్‌ను కూడా ప్రభుత్వం మలేరియా వ్యాధి వ్యాపించిన ప్రాంతాలకు ప్రొవైడ్ చేయడం జరిగింది. ఎలాగు చర్చకు వచ్చింది కాబట్టి, ఈ సందర్భంగా గౌరవ సభ్యులను మీద్వారా కోరేదేమిటంటే, దీనికి సంబంధించినంత వరకు ప్రభుత్వం ఒక సిస్టమాటిక్‌గా ప్లాన్ చేస్తుంది. సీజనల్‌గా అంటే ఋతువులు మారినప్పుడు వచ్చే వ్యాధుల నివారణను గురించి గానీ, దోమల నివారణకు చర్యలుగానీ, తప్పకుండా ప్రికాషనరీ మెజర్స్‌ను ప్రభుత్వం తీసుకుని, రాబోయే రోజుల్లో ఇంకా సిస్టమాటిక్‌గా, ఇప్పుడే మేడమ్‌గారు చెప్పినట్టుగా, 2008-09 కంటే కొంచెం వ్యాధులు తగ్గు ముఖం పట్టిందని, వారికి చెప్పేదేమిటంటే, తప్పకుండా ప్రభుత్వం ఆ విషయానికి ప్రియారిటీ ఇచ్చి,

రాబోయే రోజుల్లో దీన్ని పూర్తిగా ప్రజలకు యరాడికేట్ చేయడానికి ఒక పద్ధతి ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖ పనిచేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 11.00

ఆరోగ్యశ్రీకి సంబంధించి కొన్ని వ్యాధులను గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఆలోచించడం జరుగుతోంది. ఆరోగ్యశ్రీ యొక్క శాంక్టిటీని దెబ్బ తీయకూడద నే ఉద్దేశ్యంతో కొన్ని వ్యాధులను ఇందులో కలపలేదు. ఇప్పటికే లక్షలాది మంది ప్రజలు దీని ద్వారా లాభం పొందుతున్నారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న మరింత మందికి ప్రయోజనం కల్పించాలని, దీని శాంక్టిటీని దెబ్బ తీయకూడదనే ఉద్దేశ్యంతోనే కొన్ని వ్యాధులను ఇందులో కలపలేదని మనవి చేస్తున్నాను.

## ANTI- RABIES VACCINE

Q. No. 74 (3891)

DR. K. RAJYALAKSHMI

Will the Minister for Health & Family Welfare be pleased to state:

a) Whether anti rabies vaccine is available in all the hospitals including P.H.Cs in the State.
b) The number of dog bite cases registered and the utilisation of the vaccine in various centers; and
c) Whether the amounts spent on anti rabies vaccine has decreased as a result of taking up intra-dermal route with less quantity?

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (SRI DANAM NAGENDAR):

a) Yes Sir,
b) 2,83,095 dog bite cases were registered during 2009, for which 4,79,199 intra muscular vaccine and 61,456 intra dermal vaccine were utilised.
c) Yes Sir.

డా. (శ్రీమతి) కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేనిందాకా చెప్పినట్టు మునిసిపాలిటీలలో సంభవించే కుక్కకాటు కేసులు నమోదు కావడం లేదు. పిహెచ్‌సిలలో నమోదు అవుతున్నాయి. కరెక్టు ఫిగర్సు రావడం లేదు.

రెండవది, ఇంట్రామస్క్యులర్ వాక్సిన్ ఇక మీదట ఇవ్వక్కర్లేదని, ఇంట్రాడెర్మల్‌గానే ఇవ్వాలన్న ప్రతిపాదన ఒకటున్నది. కావలసినంత మందు ఎవైలబుల్‌గా వుంది. మందు ప్రొక్యూర్‌మెంటు జరుగుతోంది. కొన్ని చోట్ల లేకపోవడంతో వాళ్లకిచ్చిన అత్యవసర మందుల నిధుల నుంచే డబ్బు పెట్టి కొంటున్నారు. దీనికి కారణం ఏమిటి? ఒక్క చిత్తూరు జిల్లాలోనే 5 లక్షల 30 వేల యాంటీ రాబిస్ వాక్సిన్స్ కొనుగోలు చేయడం జరిగింది. మందు ఉండి సరఫరా చేయకపోవడం వల్ల ఇలా జరుగుతోందేమో. దాని మీద తగు చర్య తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

మూడవది, ఇంట్రాడెర్మల్ వాక్సిన్ ఇస్తున్నపుడు ఇంకా ఇంట్రా మస్క్యులర్ వాక్సిన్ ఇవ్వాల్సిన అవసరం ఏమిటి? అలా ఇవ్వడానికి కారణాలు ఏమిటి?

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, యాంటీ రేబిస్ ఇంజెక్షన్ సకాలంలో కావలసిన అన్ని పిహెచ్‌సి లకు సప్లయి చేయడం జరిగింది. ఎలాంటి కొరతా లేదని సభ్యులకు చెబుతున్నాను. 2009వ సంవత్సరంలో 8,795 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. ఈ కుక్క కాటు కేసులకు 4,79,199 ఇంట్రా మస్క్యులర్ వాక్సిన్‌లను వినియోగించడం జరిగింది. ఈ వాక్సిన్ ఖరీదు రూ.8,82,10,952. ఇదే కాకుండా 61,456 ఇంట్రా డెర్మల్ వాక్సిన్‌లను 100 ఎంఎల్ చొప్పున వాడటం జరిగింది. దీని ఖరీదు రూ.1,17,58,991. అంటే సుమారు రూ.9 కోట్ల 99 లక్షలు దీనికి పెట్టి వాక్సిన్స్ తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి మీకు తెలియంది కాదు. కార్పొరేషన్సులో స్ట్రే డాగ్సు ఎక్కడైతే వున్నాయో వాటిని పట్టుకోవాలన్నా ఇబ్బందికరంగా వుంది. రెడ్ క్రాస్ వాళ్లు, ఇతర సొసైటీల వాళ్లు అభ్యంతరం పెట్టడం జరుగుతోంది. స్ట్రే డాగ్సును తీసుకెళ్లి సేఫ్ ప్లేస్‌లో పెట్టాలనే ప్రయత్నం చేసినా, కోర్టుల ద్వారా ఆపడం జరుగుతోంది. అందువల్ల అవి పెరుగుతున్నాయి. అయితే వాటిని మేము నియంత్రించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. కేవలం దీనికోసం రూ.10 కోట్ల వరకూ ఖర్చు చేయడం జరిగింది. దీనికి కావలసిన వాక్సిన్‌ను కూడా పెట్టడం జరిగింది.

మీరు ప్రత్యేకించి ఒక వాక్సిన్ గురించి అడగటం జరిగింది. ఇంట్రా డెర్మల్ వాక్సిన్ ఇంజెక్షన్‌ను 6 నెలలకు సరిపడా అన్ని పిహెచ్‌సిలలో పెట్టడం జరిగింది.

## <u>ఎస్. ఇ. జడ్. భూములను ఇతర ప్రయోజనాల కోసం డీ నోటిఫై చేయడం</u>

ప్రశ్న నెం. 75 (3755)

సర్వశ్రీ ఎం. వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్), అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్), దాడి వీరభద్రరావు :

గౌరవనీయులైన సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా?

అ. ఇందు టెక్ జోన్ ప్రైవేటు లిమిటెడ్‌కు ఐ.టి.ఎస్.ఇ.జడ్. కోసం రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మండలంలో కేటాయించిన 250 ఎకరాల భూమిలో, కేవలం 35 ఎకరాలను మాత్రం ఐ.టి.ఎస్.ఇ.జడ్. కోసం వినియోగించుకొనుటకు అనుమతించవలసిందిగా ఆ సంస్థ దరఖాస్తు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. మణికొండలోని 8.37 ఎకరాల ఎస్.ఇ.జడ్. భూమిని ఐటియేతర ప్రయోజనం కోసం డీనోటిఫై చేయవలసిందని ఎం.ఆర్.హిల్సు టౌన్‌షిప్ వారు దరఖాస్తు చేసినారా?

ఇ. 15 ఎకరాల ఎస్.ఇ.జడ్. భూమిని ఇతర ప్రయోజనాల కోసం డీనోటిఫై చేయవలసిందిగా సంధ్యా ప్రాపర్టీస్ ప్రైవేటు లిమిటెడ్ కూడా దరఖాస్తు చేసినదా?

ఈ. అయినచో, ఆ వివరాలు ఏవి, వారి దరఖాస్తులు ఏ దశలో ఉన్నాయి?

ఉ. ఏవైనా ఇతర సంస్థలు కూడా ఐ.టి.ఎస్.ఇ.జడ్లలో వాటికి కేటాయించిన భూములను ఇతర ప్రయోజనాల కోసం డీనోటిఫై చేయవలసిందిగా దరఖాస్తు చేసినాయా?

ఊ. అయినచో, ఆ వివరాలేవి?

సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి) :

అ. 1. మెసర్స్ ఇందు టెక్ జోన్ ప్రైవేటు లిమిటెడ్ కు సర్వే నెం. 91/1, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలంలో మొత్తం 250 ఎకరాల భూమిని – 150 ఎకరాలు ఐ.టి.ఎస్.ఇ.జడ్ మరియు మిగతా 100 ఎకరాలు ఇతర సౌకర్యాలను కలుగజేయడానికి కేటాయించడమైనది. 150 ఎకరాలు తేది 10.04.2007 నాడు బోర్డాఫ్ అప్రూవల్, వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు ఐ.టి.ఎస్.ఇ.జడ్. గా గుర్తించడం జరిగింది.

2 . మెసర్స్ ఇందు టెక్ జోన్ ప్రైవేటు లిమిటెడ్ 35 ఎకరాలు మాత్రమే ఎస్.ఇ.జడ్. కొరకు వాడటానికి అనుమతి కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయలేదు. కాని వారు బోర్డాఫ్ ఎప్రూవల్, వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారికి 115 ఎకరాలు డీనోటిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసినారు. భూమి కేటాయింపు నిబంధనల ప్రకారం ప్రాజెక్టును అమలు చేయనందుకు తగిన కారణములు తెలుపమని ఎ.పి.ఐ.ఐ.సి. వారు మెసర్స్ ఇందు టెక్ జోన్ ప్రైవేట్ లిమిటెడ్ మీద 9.2.2010 నాడు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఆ. మెసర్స్ ఎమార్ హిల్స్ టౌన్ షిప్ ప్రైవేటు లిమిటెడ్ వారు బోర్డాఫ్ ఎప్రూవల్, వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారికి 2.95 హెక్టారుల భూమిని డీనోటిఫికేషన్ కొరకు దరఖాస్తు చేయడం జరిగింది.

ఇ. మెసర్స్ సంధ్యా ప్రాపర్టీస్ ప్రైవేటు లిమిటెడ్ వారు బోర్డాఫ్ ఎప్రూవల్, వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారికి 6.16 హెక్టారుల భూమిని డీనోటిఫికేషన్ కొరకు దరఖాస్తు చేయడం జరిగింది.

ఈ. 1. మెసర్స్ ఇందు టెక్ జోన్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క అభ్యర్థనను బోర్డాఫ్ ఎప్రూవల్, వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు విభేదించడం జరిగింది.

2. మెసర్స్ ఎమార్ హిల్స్ టౌన్‌షిప్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క అభ్యర్ధనను బోర్డాఫ్ ఎప్రూవల్, వాణ్యేజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు ఆమోదించడం జరిగింది.

3. మెసర్స్ సంధ్యా ప్రాపర్టీస్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క అభ్యర్ధనను బోర్డాఫ్ ఎప్రూవల్, వాణ్యేజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారు ఆమోదించడం జరిగింది.

ఉ. లేదండీ.

ఊ. ఉత్పన్నం కాదు.

శ్రీ ముండ్లమూరు వెంకట శివారెడ్డి : అధ్యక్షా, ఎస్ఇజడ్‌లలో ఎంత సొమ్ము అన్యాయంగా దోచుకుంటున్నారనే దానికి ఇది నిదర్శనం సార్. బస్ టూర్ వేయండి అందరం వెళ్లి చూసి వద్దాం. మేము కమిటీని వేయమని కూడా

అడగటం లేదు. 250 ఎకరాలు ఎలాట్ చేస్తే,150 ఎకరాలు ఎస్ఇజడ్ ఐ.టి. కోసం అన్నారు, 100 ఎకరాలు అదర్ ఎమినిటీస్ అన్నారు. 150 ఎకరాలు మాకు వద్దు బాబూ 35 ఎకరాలు చాలు మేము కట్టుకుంటాము, మిగతాది డీనోటిఫై చేయండీ అని వాళ్లు అడుగుతున్నారు. అంటే ఈ 115 ఎకరాలు, ఆ 100 ఎకరాలూ అమ్ముకుందామనా కాదా? స్ట్రెయిట్ క్వశ్చన్ అడుగుతున్నాను. మీరు 250 ఎకరాలు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? సర్వే చేయాల్సిన అవసరం లేదా? 35 ఎకరాలు చాలు బాబూ అని వాళ్లంటున్నారు. అంటే అక్కడ 215 ఎకరాలు అమ్ముకోవడం కోసం ప్రక్రియ తయారవుతోంది.

తర్వాత ఎమ్మార్ హిల్సు వాళ్లు కూడా మాకింత అవసరం లేదంటున్నారు. 8 ఎకరాలు డీనోటిఫై చేయమంటున్నారు.

తర్వాత సంధ్యా ప్రాపర్టీస్ వాళ్లు. వాళ్లు కూడా మాకింత అవసరం లేదు, 16 ఎకరాలు మీరు డీనోటిఫై చేయండి అంటున్నారు. అంటే దీనికి ఒక ప్రక్రియ మొదలైంది. ముందేమో వందల ఎకరాలు ఇచ్చేశారు. ఇప్పుడు డీనోటిఫికేషన్ కోసం గవర్నమెంటే స్టాంపు వేస్తోంది, రియల్ ఎస్టేట్‌లో అమ్ముకోమని. నేను అడిగేది, ఈ డీనోటిఫైడ్ ల్యాండ్ తిరిగి గవర్నమెంటు తీసుకుంటుందా? హేండోవర్ చేసుకుంటుందా లేదా అనేది మీరు చెప్పాలి. ఈ ఎస్ఇజడ్‌ల విషయంలో ఈ విధంగా నాంది పలికాం కాబట్టి ఇక అన్ని ఎస్ఇజడ్‌లూ డీనోటిఫై చేయమని అడుగుతారు. The purpose is only for real estate. రేట్లు లేవు కాబట్టి ఆగారు, కానీ లేకపోతే ఈ పాటికి ఎప్పుడో అమ్ముకునేవారు. ఎంప్లాయిమెంటు కూడా 56 వేలు ఇచ్చామంటున్నారు వాళ్లు. దీనికి సంబంధం లేనప్పటికీ, కౌన్సిల్ నుంచి ఒక టూర్ వేయండి. కమిటీ వేయమని కూడా అడగటం లేదు. పెద్దలున్నారిక్కడ. 40 ఎస్ఇజడ్‌లని గవర్నరు గారి ప్రసంగంలో కూడా చెప్పారు. 103 సెంట్రల్ యాక్సెప్టెన్సుతో వస్తాయి. 73 స్టేట్ గవర్నమెంటు అప్రూవ్ చేసింది. 40 ప్రాజెక్టులున్నాయి. ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. అదేదో కళ్లారా మనం వెళ్లి చూసి సంతోషపడదాము. డీనోటిఫికేషన్ పేరు మీద ల్యాండ్ అమ్ముకునే ప్రక్రియను మీరు ఆపుతారా లేదా? గవర్నమెంటు తిరిగి ఆ భూమిని తీసుకుంటుందా లేదా? స్ట్రెయిట్ క్వశ్చన్ అడుగుతున్నాను.

ఉ. 11.10

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, ఇందు టెక్ వారు మామిడిపల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఎస్ఇజడ్ ఏర్పాటుచేయడానికి 2006 లో ఎకరానికి రూ.20 లక్షల ధరతో ఆ రోజు ప్రభుత్వం కేటాయించడం జరిగింది . ఆరోజు 35 ఎకరాలు మాత్రం ఎస్ఇజడ్‌కు, 110 ఎకరాలలో మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు కేటాయించడం జరిగింది . పోయిన నెల వారు మమమ్ములను సంప్రదించకుండా నేరుగా కామర్స్ డిపార్ట్‌మెంట్, ఢిల్లీ వెళ్లి 110 ఎకరాలను డీనోటిఫై చేయాలని కోరినట్లుగా, మాకు తెలిసి వెంటనే స్పెషల్ సెక్రటరీని పంపి డిఫర్ చేయడం జరిగింది . వెంటనే కామర్స్ డిపార్ట్‌మెంట్‌వారు కూడా దానిని డిఫర్‌చేసి రిటరన్ చేశారు . వెంటనే దానికి సంబంధించి ఎపి ఐ ఐ సి ద్వారా ఇందు టెక్ వారికి ఫిబ్రవరి 9వ తేనాడు షోకాజ్ నోటీసు ఇచ్చి, 15 రోజులలోగా వివరణ ఇవ్వాలని కోరడం జరిగింది . మేము ఇచ్చిన ఇమార్‌హిల్స్ కు సంబంధించి 2003 లో అప్పటి ప్రభుత్వం 2258 ఎకరాల భూమి కేటాయించడం జరిగింది . అందులో గోల్ఫ్ కోర్ట్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ కట్టాలనే ఉద్దేశ్యంతో ఇవ్వడం జరిగింది . దానిని మా గౌరవ దివంగత ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు వచ్చిన తరువాత ఇందులో కూడా ఐటి సెజ్ 33 ఎకరాలలో ఏర్పాటుచేయాలనే కండిషన్ పెట్టి ఎగ్రిమెంట్

మార్చాము . సంధ్యా ప్రాపర్టీస్‌కు సంబంధించి 110 ఎకరాలు అప్పటిప్రభుత్వం 2003 సంవత్సరంలో జీరో కాస్ట్‌కు వారికి కేటాయించారు . అనంతరం రహేజా 70 లక్షల అడుగులలో నిర్మాణం చేయడం జరిగింది . 27 వేల మందికి ఎంప్లాయిమెంట్ ఇస్తామని చెప్పారు . 45 వేలమందికి ఇచ్చారు . వారికి ఎక్కడా ఎగ్రిమెంట్ లేదు . ఎస్ఇజడ్ కాకుండా నేరుగా కామర్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్లయి చేసి, బిజినెస్ పర్పస్‌లో వారి కన్వీనియెంట్ కోసం అప్రూవల్ తెచ్చుకున్నారు . అందులో ఎంవోయులో ఆ కండిషన్ లేదు . గతంలో డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత మార్కెట్‌కు సమానంగా దాదాపు రూ. 20, 30 లక్షల డబ్బులు కట్టించుకుని ఇంకా ఐటిని ప్రమోట్ చేయాలనీ ఉద్దేశ్యంతో ఎంకరేజ్ చేశారు . ఇందు టెక్‌కు ఆక్షన్ నోటీసు ఇచ్చాము . దాదాపు రూ. 200 కోట్లు వాళ్లు పెట్టుబడి పెట్టి ఐదువేల చదరపు అడుగుల నిర్మాణం చేశారు . గత రెండు సంవత్సరాలుగా ఆర్థికమాంద్యం, ఐటి రంగం లో ఉన్న పరిస్థితుల వలన వారు నష్టపోయారు . అయినా ఎగ్రిమెంట్ ప్రకారం చర్య తీసుకుంటున్నామని సభ్యులకు తెలియజేస్తున్నాను .

మేము ఎంతో పారదర్శకంగా , మా ప్రభుత్వం వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది . ఇది పేపర్లో మేము తెలుసుకుని చేసింది కాదు .

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ఇందు టెక్‌కు రాష్ట్రప్రభుత్వం రెకమండ్ చేయలేదని చెప్పారు . కేంద్రప్రభుత్వం అన్నీ నేరుగా డీల్ చేస్తున్నదని చెప్పారు. డిఫర్ చేశారు గానీ కంప్లీట్‌గా రిజెక్ట్ చేయలేదు. ఇంకా రెండు సంస్థలకు కేంద్రప్రభుత్వం డీ నోటిఫై చేశారు . రెండవది ఇకముందు రాష్ట్రప్రభుత్వం ప్రమేయం లేకుండా కేంద్రప్రభుత్వానికి డీ నోటిఫై చేసే విధానం ఆపుచేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? వారు మేము క్వశ్చన్ వేస్తే, లేకపోతే పేపర్లో ఐటం వస్తేనే తప్ప ప్రభుత్వం మూవ్ కాలేని పరిస్థితి కాకుండా ఎగ్రిమెంట్ ప్రకారం కాకుండా ఎన్ని ఐ టి సెజ్‌లు ఎంతెంత భూములను ఏ ఏ కండిషన్స్ మీద ఇచ్చారు ? వాటిని వయలేట్ చేసి గ్రౌండ్ కాలేనివాటి పైన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే దానిపైన గతంలో కూడా చర్చ జరిగింది . రెండుమూడు సార్లు అడిగినా చర్యలు తీసుకోలేదు . తీసుకున్న చర్యలు కనిపించలేదు . ఎస్ ఇ జడ్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎగ్రిమెంట్ వయలేట్ చేసిన వాటిని రద్దుచేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా, వారు నేరుగా మమ్ములను అప్రోచ్ కాకుండా సెంట్రల్ గవర్నమెంట్‌ను సంప్రదించారని తెలియగానే , ఇది ఏ పత్రికలో రాలేదు, ఎవరూ చెప్పలేదు . మాకు తెలిసిన సమాచారర మేరకు రెస్పాండై స్పెషల్ సెక్రటరీని అక్కడకు పంపాము . మా ఏగ్రిమెంట్ వయొలేట్ చేస్తునానరని మేము డిఫర్ చేయలేదు . మేము ఇచ్చిన తరువాత వారు డిఫర్ చేశారు . ఇమార్ ప్రాపర్టీస్, సందీప్ ప్రాపర్టీస్ ఎగ్రిమెంట్‌లో ఇది లేదు . 2003 లో అప్పటి ప్రభుత్వం కండిషన్స్ లేకుండా ఇచ్చారు . బిజినెస్ పర్పస్‌లో ఇమార్ ప్రాపర్టీస్‌కు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు గోల్ఫ్‌కోర్టుకు ఇవ్వడానికి వీలులేదని 30 ఎకరాలలో ఐటి పార్కు కట్టాలని చెప్పడం జరిగింది . సంధ్యా ప్రాపర్టీ వారికి ఇచ్చిన 110 ఎకరాలలో ఆ కండిషన్ లేదు . జీరో కాస్ట్‌తో ఇవ్వడం జరిగింది . బిజినెస్ పర్పస్ కన్వర్ట్‌చేశారు కాబట్టి తప్పలేదు. మేము ఇచ్చిన ఎస్ ఇ జడ్‌లు ఎక్కడ వయలేట్ చేసినా అనిన కంపెనీలకు నోటీసు ఇచ్చాము . గత రెండు సంవత్సరాలుగా ఉనన పరిస్థితి దృష్ట్యా, ప్రపంచవ్యాప్తంగా కూడా ఐటి డౌన్ అయింది . మనం భారతదేశంలో నాలుగవస్థానంలో ఉన్నాము . మనకు ఉనన

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడా లేదు . ఎక్స్‌పోర్ట్‌లో 32 వేల కోట్ల రూ.ల టార్గెట్‌తో ముందుకు పోతున్న సమయంలో యాజిటేషన్ వచ్చినందున డౌన్ అవుతున్న దానిని ఎంకరేజ్ చేయాలని, ఐటి రంగానికి సంబంధించి హైదరాబాద్ కేంద్రంగా 2005 లో రాజశేఖర రెడ్డిగారి ఐటి పాలసీ వలన ఈ ప్రోత్సాహం వచ్చింది. ల్యాండ్ తీసుకున్నవారు వయలేట్ చేసినట్లుగా మాదృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఇందుటెక్ వారిది పేపర్లో వస్తే చర్యలు తీసుకోలేదు. మా దృష్టికి రాగానే తీసుకున్నాము. చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఐటి సిజ్‌లకు అనుమతి ఇచ్చిన తరువాత ఏమన్నా పెట్టుకోవచ్చు అని మంత్రిగారు అంటున్నారు . ఐటి సెజ్ క్రింద కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ చేసిన తరువాత దానిని ఆ పర్పస్‌కే వినియోగించాలి తప్ప ఇతర ప్రయోజనాలకు వాడడానికి విలులేదు . మీరు ఏదన్నా స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఇస్తే బాగుంటుందని చెప్పారు . మేము అధికారంలో లేము . మేము మినిస్టర్లం కాము . ప్రభుత్వం చేయాల్సిన పని, మమ్ములను ఐడెంటిఫై చేయాలని అంటే ఎట్లా? మీకు యంత్రాంగం ఉంది, ఎగ్రిమెంట్ వారు వయలేట్ చేస్తునానరా లేదా ప్రభుత్వర చూడాలి తప్ప మేము చూసేది ఏమిటి ? మాదృష్టికి చాలా తక్కువ వస్తుంది . ప్రభుత్వ ఫంక్షనింగ్‌లో ఐటి సెజ్‌లు ఎన్ని ఇచ్చారు ? వాటి ఫంక్షనింగ్ ఏవిధంగా ఉంది ? డీవియేట్ అవుతున్నారా ? అయితే క్యాన్సిల్ చేస్తారా లేదా ? ఖచ్చితంగా రద్దు చేస్తారా ? లేకపోతే హౌస్‌కమిటీ వేయండి . మొత్తం ఐటి సెజ్‌లు చూద్దాము . మీ కాంగ్రెస్‌వాళ్లే అందులో ఎక్కువమంది ఉంటారు .

ఉ.11.20

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఈ హౌజ్ క్రియేట్ అయిన తరువాత మన సభకు ఒక హౌజ్ కమిటీ కూడా రాలేదు. మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము. ఒక్క హౌజ్ కమిటీ కూడా కాన్‌స్టిట్యూట్ కాలేదు. ప్రభుత్వం హౌజ్ కమిటీకి అంగీకరించలేదు. దీని మీద ఒక హౌజ్ కమిటీని వేయండి. తమరు ప్రభుత్వానికి ఆ విధంగా ఒక డైరక్షన్ ఇవ్వండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : సర్, మా అంతట మేము ఎంక్వైరీ చేసుకుంటూ, ఎవరు డీవియేట్ అయ్యారనేది వాచ్ చేసి యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. దానికి తోడు ఇంకా ఏమైనా మీ దృష్టికి వచ్చినట్లయితే , వాటిని మా దృష్టికి తీసుకురమ్మని చెప్పాను. మేము అధికారంలో వున్నాము, వాచ్ చేస్తున్నాము. అదే పరిస్థితులలో ఐటి ఇండస్ట్రీని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది కాబట్టి ఐటి పార్కును కూడా తీసుకురాబోతున్నాము. అంతే కాని, నన్ను నేనుడిఫెండ్ చేసుకోవలసిన అవసరం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

వాళ్లు డైరక్టుగా వెళ్లి అప్రూవల్ తెచ్చుకోవచ్చు. దానికి సంబంధించి నేను ఇంతక ముందే చెప్పాను. ఇప్పుడు థర్డ్ టైమ్ చెబుతున్నాను. ఇమార్ ప్రాపర్టీస్ వారు, సంధ్యా ప్రాపర్టీస్ వారు డైరక్టు గా వెళ్లి అప్రూవల్ తెచ్చుకోవడం జరిగింది. ఎందుకంటే అది మా అగ్రిమెంటులో లేదు. ఇందూ టెక్‌కు సంబంధించి అగ్రిమెంటును డీవియేట్ అయ్యారు కాబట్టి వారికి షోకాజు నోటీసు ఇవ్వడం జరిగింది. ఎస్ఇజడ్‌లకు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్‌లకు పెద్ద తేడా లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇవి ప్రైవేటు ల్యాండ్స్ కావు, గవర్నమెంటు ఇస్తున్న ల్యాండ్స్.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : సర్, సెజ్‌లకు సంబంధించి, కొన్ని కమర్షియల్ టాక్సుల కన్‌సెషన్లు కాని, వాట్ కన్‌సెషన్లు కాని, ఇన్‌కం టాక్స్ కన్‌సెషన్లు కాని వున్నాయి. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్‌ను ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతున్నారు. 'సెజ్' కు ఎవరూ అంత ఇంపార్టెన్సు ఇవ్వడం లేదు. ' సెజ్ ' ల మీద పెద్ద పెద్ద బెనిఫిట్లు వస్తున్నాయని కాదు. అయినా సరే, ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన ల్యాండ్స్ ఎక్కడైనా మిస్ యూజ్ చేసినట్లయితే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుంది. ప్రభుత్వం ఐటి డవలప్‌మెంట్ కోసం కొన్ని కండిషన్లతో ల్యాండ్స్ ఇవ్వడం జరుగుతోంది. అయితే వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి, వయలేషన్ వుంటే, వారి మీద చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు వయలేషన్ అబ్‌జర్వ్ చేస్తున్నామంటున్నారు కదా, ఎన్నిటిలో వయలేషన్ వుందని అబ్‌జర్వ్ చేసారు ?

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : సర్, మేము ట్రాన్స్‌పరెంట్‌గా వుండి, ఇంత క్లారిటీతో ఇన్నిసార్లు చెప్పిన తరువాత కూడా వారు ఆ విధంగా మాట్లాడడం చాలా దురదృష్టం. వారి హయాంలో జీరో కాస్ట్‌తో ఎకరం 10000 రూపాయలు, 20000 రూపాయలకు బయట వ్యక్తులకు వేలాది ఎకరాల భూమిని అప్పజెప్పారు. రియల్ ఎస్టేట్ వారికి ఇచ్చారు. ఇప్పుడు ఇక్కడ ఇట్లా మాట్లాడితే ఎట్లా ? మరి మేము ఐటి రంగాన్ని డవలప్ చేయకపోతే ఎట్లా ? నేను ఇంత క్లియర్‌గా ప్రభుత్వం యొక్క విధానం గురించి చెప్పడం జరిగింది.

మరి వారి హయాంలో వారి ప్రభుత్వం జీరో కాస్ట్‌తో గోల్ఫ్ కోర్సుకు, హౌజింగ్ కాంప్లెక్సుకు వేలాది ఎకరాల భూమిని ఇచ్చారు. ఇక్కడ మేము ఇచ్చింది మార్కెట్ రేటుకు సమానంగా వుంది. సంధ్యా ప్రాపర్టీస్ వారికి మేము 6, 7 సంవత్సరాల క్రితం ఎకరం రూ.20 లక్షలు చొప్పున ఇవ్వడం జరిగింది. మీలాగ జీరో కాస్ట్‌తో ఇవ్వలేదు.

మిస్టర్ చైర్మన్ : ఇప్పటికే ఈ క్వశ్చన్‌కు 25 నిమిషాలు ఇచ్చాను. మీరు మరొక రూపంలో వస్తే, అలా చేస్తాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : సర్, వారు అడగకముందే మేము యాక్షన్ తీసుకున్నాము. ఇంత క్లియర్‌గా చెప్పిన తరువాత కూడా హౌజ్ కమిటీ కావాలంటే ఎట్లా? అందరూ ఒకేలాగ వుంటారనుకుంటే ఎట్లా? ప్రభుత్వం చాలా క్లారిటీతో వుంది.

( ప్రతిపక్షాల నుంచి తీవ్ర అంతరాయం )

మీ హయాంలో కేర్ టేకర్ సిఎంగా వున్నపుడు ఐఎంజి వారికి ఎకరం రూ.50000 చొప్పున 450 ఎకరాలు కేటాయించారు.

(తిరిగి అంతరాయం)

అంతా చెప్పాలంటే చాలా చరిత్ర వుంది. మీరు వేరొక రూపంలో వస్తే నేను ఆన్సర్ చేస్తాను. పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగానే వున్నట్లుగా కనపిస్తుంది. వారు చేసినట్లుగానే అందరూ చేస్తారని ఊహించుకుంటున్నారు. ఈ విషయంలో హౌజ్ కమిటీ అవసరం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN : No, I am not allowing anybody.

(తెలుగుదేశం సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

(***పచ్చ కామెర్లు,*** అనే మాటను రికార్డుల నుంచి తొలగించాలని, మంత్రిగారు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం సభ్యులు **వెల్** లో నిలుచుని డిమాండ్ చేసారు )

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, గౌరవ సభ్యులను వారి వారి సీట్లలోకి వెళ్లి కూర్చోవలసిందిగా తమరి ద్వారా రిక్వస్టు చేస్తున్నాను. దయచేసి ప్రశాంతంగా వుండవలసిందిగా కోరుతున్నాను. వారందరూ వెళ్లి సీట్లలో కూర్చుంటే ప్రభుత్వ పరంగా కొన్ని విషయాలను చెబుతాను.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

ఉ. 11.30

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: అక్కడ వారికి లీడర్ ఉన్నారు. ఇక్కడ లీడర్ ఉన్నారు. మంత్రులు ఉన్నారు. వారు మాట్లాడతారు. అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు, గౌరవ సభ్యులు శివారెడ్డిగారు ప్రశ్నలు అడిగారు. మంత్రిగారు ఖచ్చితంగా సమాధానం చెప్పారు. ఎటువంటి లోపాలైనా, ఎవరైనా మా దృష్టికి తెచ్చినవి ఉంటే వాటి మీద చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటున్నాము. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే షోకాజ్ నోటీస్ ఇచ్చాము. కేంద్ర ప్రభుత్వం నుండి వారికి అనుమతి రాకుండా అడ్డుకున్నాము. షోకాజ్ నోటీస్‌కి రిప్లై వచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా మంత్రిగారు చెప్పారు. ఆ ఒక్క ప్రాజెక్ట్‌లోనే కాదు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి ఏ ఎస్ఇజడ్.,లు కానీ ఏ విధమైన పొరపాటు జరిగినా, దాని మీద ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వపరంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. ఇన్ని విధాలుగా చెప్పిన తరువాత, ఇటీవల ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోని రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న విషయాలన్నింటిని ప్రకటించడం జరిగింది. కాబట్టి సభ్యులకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ఈ రోజు ఉన్న పరిస్థితి తమకు, గౌరవ సభ్యులందరికి తెలుసు. ఈ రోజు ఇటువంటి ఆర్థిక పరిస్థితుల్లో ఈ రెసిషన్ సమయంలో ఇప్పటికే మనకు ఉన్న ఐటి వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఉంది. దీని వల్ల

చాలా మంది యువత ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఉంది. ఏ విధమైన మెరుగైన పరిస్థితి తీసుకురావాలనే భారత ప్రభుత్వం మన ప్రభుత్వం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పని చేస్తున్నప్పుడు, వాటిని తిరిగి రివైవ్ చేసే విషయంలో చక్కని సూచన ఇచ్చి సహక రించాలని తమ ద్వారా ప్రతిపక్ష నాయకులకు సూచిస్తున్నాను. అటువంటి వాటి మీద హౌజ్ కమిటి అని పట్టుదలకి పోకుండా ఉండాలని కోరుతున్నాను. వారి దృష్టిలో ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ఇంకా లోపాలు ఉంటే చెప్పమనండి. తప్పకుండా ఏ కంపెనీ అయినా కూడా వారిని ఉపేక్షించ వలసిన అవసరం లేదు. ఏ ఒక్క కంపెనీపట్ల పక్షపాత ధోరణి లేదు. భూముల విషయంలో ఇప్పుడుకాని, గతంలోకానీ ఎప్పుడు భూములు ఇచ్చినా అవి సక్రమంగా ఈ సంస్థలకు ఏ ఉపయోగం నిమిత్తం నిబంధనల మేరకు ఇచ్చామో, అవి అమలుచేయకపోతే వాటిని వెనుకకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గౌరవ మంత్రిగారు చాలా స్పష్టంగా జవాబు చెప్పారు. కాబట్టి ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే, హౌజ్ కమిటి విషయంలో పట్టుదలకి పోకుండా తరువాత ప్రశ్నకు వెళ్లడానికిగాని సభను సజావుగా జరుపుకోవడానికి సూచనలు ఇచ్చి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

MR.CHAIRMAN: I am not allowing anybody. ఇంకా మనకు ఆరు ప్రశ్నలు ఉన్నాయి. వాటి గురించి అడగండి. Puvvada Nageswara Rao garu, if you want, I will allow the discussion but, you should come with the Motion. If I have deviated from the prescribed procedure then I have to allow others too. Already, we have discussed 25 minutes on this subject. Government is not ready. You can't expect the Government.

( అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, నోటీస్ ఇచ్చాము. వన్ సబ్మిషన్......

మిస్టర్ ఛైర్మన్ః రానివ్వండి. అలా చేద్దాము. First of all, you give notice, then we will discuss on the issue. I am not allowing anybody on this subject.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః సబ్మిషన్ కూడా ఇవ్వరా.....

( అంతరాయం )

MR.CHAIRMAN: Now, I am going to next question. I will postpone this matter. Dadi Veerabhadra Rao garu I am not allowing.

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు మా గురించి మాట్లాడారు. మున్సిపల్ మినిస్టర్‌గారు మాట్లాడారు. వారు న్యాయం చేస్తారని ఆశించాము. హౌజ్ కమిటికి డిమాండ్ చేశాము. మున్సిపల్ మినిస్టర్‌గారు గౌరవంగా మాట్లాడారు. దానిని అంగీకరిస్తాము. మంత్రిగారు అపీల్ చేశారు. కాబట్టి మా సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు. న్యాయం చేస్తారని ఆశించాము. హౌజ్ కమిటికి డిమాండ్ చేశాము. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ట్రాన్స్‌పరెంట్‌గా నా ప్రభుత్వం పని చేస్తుందంటూ ఆరు సూత్రాల ప్రణాళిక చేశారు. సభలో డిస్కస్ చేయడానికి

సమయం చాలదు. అక్కడికి సభ్యులను తీసుకువెళ్లడానికిగాను హౌజ్ కమిటిని వేసి ఐటి సెజ్‌లో ఎన్ని గ్రౌండ్ అయ్యాయో చూడడానికి అవకాశం ఇవ్వాలి. రెండవది, ఏదయినా ప్రశ్న అడిగితే తిరిగి ఎదురు దాడి చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారు. పచ్చకామెర్లు ఉన్నాయనే పద్ధతిలో మాట్లాడారు. మాకు పచ్చకామెర్లు ఉన్న మాట వాస్తవమే. ప్రశ్నకు సమాధానం ఇచ్చే మంత్రిగారికి "ఎయిడ్స్" ఉందని చెబుతాము. దీనికి ముగింపు ఉందా?

( అంతరాయం )

ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఈ విధంగా జబ్బులను ఆపాదించడం సరైనది కాదు. జబ్బులను ఆపాదిస్తారా?

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు తమ తమ స్థానాలలో నిలబడి, మరి కొందరు పోడియం వద్దకు చేరుకుని మాట్లాడసాగారు)

జబ్బులను ఆపాదిస్తారా?

(ఆ పదాలను విత్‌డ్రా చేయండి, వారిని క్షమాపణ చెప్పమనండి అంటూ శ్రీ పి. సుధాకర రెడ్డి పోడియం వద్దకు చేరుకున్నారు)

శ్రీ దాడి వీరభద్రరావుః వారిని క్షమాపణ చెప్పమనండి....

(అంతరాయం)

MR.CHAIRMAN: I will go through the record and remove irrelevant matter.

(గౌరవ మంత్రిగారిని పట్టుకొని ఎయిడ్స్ ఉందని అంటే ఎలా? అని శ్రీ పి. సుధాకర రెడ్డి అనసాగారు)

(ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు మంత్రి క్షమాపణ చెప్పాలంటూ పోడియం వద్దకు చేరుకున్నారు)

శ్రీ డి. నాగేందర్ ః గౌరవ సభ్యులకు ఒక్క మాట చెప్పదలచాను. దాడి వీరభద్రరావుగారు గుర్తు తెచ్చుకోవాలి. వారు అధికారంలో ఉన్నప్పుడు....

(శ్రీ పి. సుధాకరరెడ్డి దాడి వీరభద్రరావుగారి మాటలు రికార్డ్ నుండి తొలగించాలి, ఆయన క్షమాపణ చెప్పాలిఅని అనసాగారు )

శ్రీ డి. నాగేందర్ః పచ్చకామెర్లు అని సామెత ఉంది. జనరల్‌గా అనేది. దానికి వారు ఆలోచించాలి. తప్పు పట్టడం కాదు. వారు అడుగుతున్నారు.

(పోడియం వద్ద చేరుకున్న గౌరవ తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ సభ్యులు పరస్పరం వాగ్యుద్ధానికి దిగారు)

(శ్రీ అరికెల నర్సారెడ్డి మంత్రిగారు క్షమాపణ చెప్పాలని అనసాగారు)

శ్రీ పి. సుధాకరరెడ్డి తమాషాలు చేద్దామనకుంటున్నారా? పో... పో....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ రౌడీయిజం ఏమిటి? వారు తమాషాలు చేస్తున్నారని మమ్ములను అంటున్నారు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Remaining questions i.e. 76, 77, 79 and 80 are deemed to have been answered and Short Notice Questions are postponed.

**ENHANCEMENT OF SCHOLARSHIPS FOR NURSING STUDENTS**

Q. No. 76 (3902)

SRI JUPUDI PRABHAKARA RAO;

Will the Minister for Medical Education be pleased to state:

a) Whether it is a fact that the nursing students are organizing agitations demanding to enhance the amounts of scholarships in accordance with the increased prices;
b) If so, the action taken in this regard;
c) the number of students undergoing nurse training in the State at present together with the quantum of funds released so far;
d) the measures taken to snaction scholarships to SC, ST, BC nursing studnets in the institutions such as NIMS;
e) whether there is any proposal to enhance the scholarships; and
f) If so, the details thereof?

MINISTER FOR MEDICAL EDUCATION ( SRI P.SUDARSHAN REDDY) :

a) No, Sir, Nursing students agitated for enhancement ofstipends, but not scholarships.
b) The DME has proposed enhancement of stipends to Nursing students and the proposal is under active consideration.
c) 2248 Nursing students are undergoing training in the state at present. A sum of Rs.1.50 crores has been released so far in this financial years.
d) Government is sanctioning the scholarship for B.Sc. (N) students in NIMS, Hyderabad as follows:-
   Rs.32,750/- for Scheduled Caste Students
   Full amount for Scheduled Tribes Students
   Rs.12,000/- for Backward Class Students
   Full amount to minorities
   Rs.75,000/- for M.Sc. Nursing (SC) students.
e) No Sir,
f) Does not arise.

## LAND FOR THERMAL POWER PLANT, SRIKALULAM DISTRICT

Q. No.77 (3528)

SRI M.V.S. SARMA, SRI SRI GORLE HARI BABU NAIDU, SRI GADE SRINIVASULU NAIDU,

Will the Minister for Revenue, Relief, Rehabilitation & ULC be pleased to state:

a) Whether it is a fact that a number of Thermal Power Plants are permitted to be constructed in and around Srikakulam District;
b) If so, the details of such plants including their location, proposed capacities, companies that have been permitted, land requirement of each plant etc;
c) Whether the State Government has allotted any land for these plants; and
d) If so, the details thereof?

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND ULC
(SRI DHARMANA PRASADA RAO)

a) Yes Sir,
Two (2) Thermal Power Plants are being constructed in Srikakulam District.
b),c) & d): Details of the land allotment in favour of:

(1) Name of the Company:
M/s East Coast Energy Pvt Ltd., Hyderabad.

Extent of land allotted:
Ac.3333-45 Cts

Proposed Capacity:

2600 MW Power Plant

Location of the land alienated:

Kakarpalli, Akasalakkavaram, Kotapadu, Pothinaidupet,
Vaddithandra Villages of Santhabommali Mandal, Srikakulam District.

2) Name of the Company:
M/s Nagarjuna Construction Company Ltd.

Proposed capacity:
1980 MW thermal Power Project

Extent of land allotted:

Ac. 972-69 CTs

Location of the land alienated:

Rushikudda Gollagandi, Baruvapet, Benkili Villages of Sompeta Mandal
Srikakulam District.

## BUILDING FOR BELLAMPALLY MUNICIPAL COUNCIL

Q. No.79 (3852)

SRI PUVVADA NAGESWARA RAO, SRI POCHIM REDDY SUBBA REDDY (KADAPA, ANANTHAPUR, KURNOOL), SRI JILLI WILSON ;

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that funds were released for the construction of building for Bellampally Municipal Council;
b) If so, the reasons for not taking up the construction of the said building till now;
c) Whether the Government will prevail upon the management of the Singareni colleries for acquisition of land for the construction of the said building; and
d) If so, the time by which the construction of the said building is likely to be taken up and completed?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN EVELOPMENT (SRI ANAM RAMA NARAYANA REDDY):

a) Yes Sir,
b) Due to delay in identification of suitable site, the construction work could not be taken up till now.
c) No Sir, The site of existing e-seva building has been identified and approval has been given by the Director of town and Country Planning and commissioner & Director of Municipal Administration for taking up construction of Municipal Office Building.
d) Construction is expected to start in three months and will be completed within one year after starting the work.

## CULTIVATION OF B.T. BRINJAL

Q.No. 80 (3589)

SRI K.LAKSHMI DURGESH PRASAD, SRI GUNDUMALA THIPPE SWAMY, SRI POCHIM REDDY SUBBA REDDY;

Will the Minister for Agriculture be pleased to state:

a) Whether it is a fact that the Government has decided to encourage the cultivation of B.T.Brinjal;
b) whether it is a fact that Agricultural Scientists and Experts have opined that conssumption of B.T.Brinjal is harmful to health;
c) whether it is also a fact that several States are not in favour of cultivation of said B.T. Brinjal; and
d) If so, the latest decision of the Government thereon?

MINISTER FOR AGRICULTURE (SRI N. RAGHUVEERA REDDY) :

a) No, Sir.
b) Certain Agricultural Scientists and experts have expressed their apprehension that B.T.Brinjal could be harmful to health.
c) Yes, Sir.

d) The State Government had addressed Government of India not to permit the commercial release of B.T.Brinjal until its safety to human and animal health and the environment is convincingly established. The Government of India have announced that the commercial release of B.T.Brinjal is deferred.

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes tea break.

(Then the House adjourned at 11.37 A.M. for tea break)

మ.12.50

(AFTER THE TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.58 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, I will go to the business. సభ్యులందరూ మంత్రివర్యులతో సహా నా ఛాంబరులో కలిసి సభ సజావుగా జరపడానికి చర్చించుకున్నాం. సభ జరగడానికి అందరి సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం.

(హర్షధ్వానాలు)

మ. 1.00

ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ నాయకత్వంలో శాసనమండలి గౌరవాన్ని కాపాడే పద్ధతిలో ఈ అంశం పరిష్కారమైనందులకు ధన్యవాదాలు. కాకపోతే, మాలాంటి ఇండిపెండెంట్లకు ఎప్పుడో రాక, రాక ప్రశ్నలు వస్తాయి. ఈ రోజు బీ.టీ వంకాయ రుచి గురించి మన వ్యవసాయశాఖ మంత్రిగారు చెబుతారేమో విందామంటే కుదరలేదు. మీరు డీమ్డ్ టూబీ ఆన్సర్డు అన్నారు కాబట్టి దాని మీద ప్రస్తావన లేదు.

అధ్యక్షా, తెలుగు భాష అమ్మభాష వంటిదని మన ముఖ్యమంత్రిగారు చెబుతూ, తెలుగుభాషకు ప్రాధాన్యతనిస్తామని చెప్పడం జరిగింది. కానీ, గతంలో కడప జిల్లాలోని మైదుకూరు ప్రాంతంలో ఒక స్కూలులో ఇంగ్లీషు మాట్లాడలేదని ఒక విద్యార్థి మెడకు బోర్డును వేలాడేసిన సంఘటన, నిన్న విజయవాడ సెయింట్ ఆన్స్ స్కూలులో మూడవ తరగతి విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడకపోవడం వలన టీచరు, మేనేజ్‌మెంట్ వారు బట్టలు విప్పి బెంచీమీద నిలబెట్టినటువంటి సంఘటన చాలా బాధాకరమైనటువంటివి. కాబట్టి, కాన్వెంటు పాఠశాలలు ఉన్న చోట ఖచ్చితంగా త్రిభాషా సూత్రం అమలు జరిగేటట్లు తగు చర్యలు చేపట్టవలసిందిగా మీ ద్వారా నేను సంబంధిత విద్యాశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేకమైన చట్టం ద్వారా అయినా సరే తప్పనిసరిగా త్రిభాషా సూత్రానికి కట్టుబడి ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత స్కూలుకు గుర్తింపును ఇచ్చేటప్పుడే ప్రభుత్వం చూడవలసిన బాధ్యత ఉన్నది. ఇప్పుడు జరిగిన సంఘటనల దృష్ట్యా ఆయా పాఠశాలల యొక్క గుర్తింపును రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, petitions.

<u>సభా కార్యక్రమం</u>

<u>చీమకుర్తి ఘటనపై చర్చకు అనుమతి గురించి</u>

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) అధ్యక్షా, చీమకుర్తి గనులలో నిన్న ముప్పై మంది కూలీలు చనిపోవడం జరిగింది. దానిపై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరు గారు సంఘటనా స్థలంలో ఉన్నారు. ఆయనెలా సమాధానం చెబుతారు?

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) అది రిప్లై సార్, అంతకు ముందు ఇక్కడ చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: So you want a discussion but not reply from the Minister?

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) ఇది చాలా ముఖ్యమైన విషయం సార్. దాదాపు ముప్పై మంది చనిపోయారు. మినిస్టరు గారు అక్కడ ఉన్నారు కాదనడం లేదు.....

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఎక్స్‌ట్రా చెప్పేదేమన్నా ఉన్నదా?

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) ఎక్స్‌ట్రా అంటే నాకర్థం కాలేదు సార్. ఇక్కడ ఇంతమంది కూలీలు చనిపోతే, వ్యాపారస్థులు అమెరికాలో ఉండి ఇక్కడ పేద వాడి రక్తాన్ని దోచుకుంటున్నారు సార్.

MR. CHAIRMAN: No mike to you. I have not given mike to you.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) తన్నుకునేదానికన్నా ఈ విషయం మాట్లాడడమేమీ తక్కువ కాదు కదా సార్! ప్రాణాలు పోతున్నాయి. వాటిదగ్గరకు వచ్చేసరికి మైకులు ఇస్తున్నారు. మాకు ఇవ్వడం లేదు. జనాల గురించి మాట్లాడడానికి మైకులు ఇవ్వకుంటే మేమెందుకు సార్ ఇక్కడ? ఇదేమన్నా నా సొంత విషయమా? మనం మానవతా దృక్పథంతో చూడవలసిన విషయం ఇది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ప్రభాకరరావు గారూ ఒక్క నిముషం. సంబంధిత మంత్రిగారు సంఘటనా స్థలంలో ఉన్నారు. రాగానే వారిచేత స్టేట్‌మెంట్ ఇప్పించడం జరుగుతుందని నేను పొద్దున చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : కానీ, గౌరవ సభ్యులు ఇప్పుడే డిస్కస్ చేద్దామంటున్నారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు.) సార్ సంబంధిత మంత్రిగారు మూడు రోజుల తరువాత వస్తారు, మనకు రేపటి నుండి మూడు రోజులు హౌజ్ లేదు. దీనిని డిస్కస్ చేయవద్దా? నాలుగు రోజుల తరువాత ఎప్పుడు డిస్కస్ చేస్తారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ప్రభాకర రావుగారూ! ఒక్క నిముషం. దయచేసి అర్థం చేసుకోండి. డిస్కస్ చేసిన తరువాత రిప్లై ఇవ్వకపోతే బాగుండదు. తదుపరి వర్కింగ్ డే రోజున తప్పనిసరిగా మంత్రిగారిని ఇక్కడ స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా కోరడం జరుగుతుంది. ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ గానీ, తదుపరి డిస్కషన్ గానీ చేయడం బాగుంటుంది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : (మైక్ లేదు) మంత్రిగారు నాలుగు రోజుల తరువాత వచ్చిన తరువాత ఆయన అక్కడ జరిగిందేమిటనేది చెబుతారు గానీ, సబ్జెక్ట్ మీద రిప్లై ఆయన ఇవ్వరు కదా సార్. My appeal to the House is that - ముప్ఫై మంది పేద కూలీలు ఎక్కడినుండో పని కోసం వచ్చి గని పై భాగం కుప్పకూలిపోయి చనిపోతే వాళ్ల గురించి మాట్లాడడానికి మనకి సమయం లేకపోతే if it is not important to the House then what for we are here? ఎప్పుడో నాలుగు రోజుల తరువాత వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామంటే ఎలా సార్? మీరంతా ఆలోచించి చెప్పండి The place of incident falls in my district and very near to my village.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం కాదనడం లేదు. గౌరవ సభ్యుల అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.అయితే, ప్రస్తుతం సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమగ్రమైన సమాచారం ఇప్పుడు లభ్యం కాదు. సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గౌరవ సభ్యులను ఏదైనా స్పెషల్ మెన్షన్ చేయమనండి. ఇప్పుడే మిత్రులు రఘువీరారెడ్డిగారు తదుపరి వర్కింగ్ డే నాడు సంబంధిత మంత్రిగారిచేత స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. స్టేట్‌మెంట్ చేసినప్పుడు అక్కడ జరిగిన సంఘటనా వివరాలు, సహాయక చర్యలు సంబంధించినవన్నీ వస్తాయి. అప్పుడు అదనంగా గౌరవ సభ్యులు ఇచ్చేటువంటి సలహాలు సూచనలు లేదా ప్రభుత్వం తరఫునుండి ఇంకా రావలసిన రిలీఫ్ వంటివి కోరితే ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి వచ్చింది., ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంత కలెక్టరుతో మాట్లాడారు, మొత్తం సిబ్బంది అంతా అక్కడ ఉన్నారు. ఒక సంఘటన జరిగింది, దోషులు ఉండి ఉండవచ్చు, నిర్లక్ష్యం జరిగి ఉండవచ్చు. ఇవన్నీ ఇప్పుడు మనం చెప్పడానికి లేదు. అక్కడ చెయ్యవలసిన పనులు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తదుపరి స్పందిస్తే బాగుంటుంది. ఈ విషయమై అందరికీ కన్‌సర్న్ ఉంది. ముప్ఫై మంది చనిపోవడం కంటే ముఖ్యమైన విషయం ఏముంటుంది? కాకపోతే ఈ సమయంలో సమగ్రమైన సమాచారం రాదనేది ఛైర్మన్ గారి అభిప్రాయం.

## అర్జీల సమర్పణ

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, పట్టు పరిశ్రమ శాఖలో దాదాపు ఇరవై, ముప్ఫై సంవత్సరాలనుండి 1500మంది కంటిజెన్సీ లేబర్‌గా పనిచేస్తున్నారు. వీరికి జాబ్ గ్యారంటీ కల్పించాలనీ, రెగ్యులరైజ్ చెయ్యాలనీ కోర్టుకు కూడా వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవడం జరిగింది. అయితే కొంతమంది అధికారులవల్ల, వారిని రెగ్యులరైజ్ చేయలేదు. దయచేసి 1500 కంటిజెన్సీ వర్కర్లను రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం చేపట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది.)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకి, రాష్ట్రంలోని మిగతా మునిసిపాలిటీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతోపాటు 010 ఖాతాలో జీతాలు చెల్లించే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరడమైనది. ఈ విషయమై తమరు వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

<u>అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట</u>

**<u>" ముషీరాబాద్ మండలంలో ప్రభుత్వ భూమి అక్రమ స్వాధీనత " సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు వ్యవహార కార్యవిధాన ప్రవర్తన నియమావళిలోని 70వ నియమం క్రింద, ఎంఎల్‌సీ శ్రీ పోట్ల నాగేశ్వరరావు మరియు తదితర సభ్యులు ఇచ్చిన నెం.135నోటీసుకు సమాధానం.</u>**

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూ శాఖామంత్రి) : డిబిఆర్ మిల్స్ లోయర్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్నది. ఇది హైదరాబాద్ జిల్లా, ముషీరాబాద్ మండలం, బాకారం గ్రామంలోని సర్వేనెం.157/1, 157/2, 157/3, 158/1, 159/1 లో ఉంది. రెవిన్యూ రికార్డుల ప్రకారం, పై సర్వే నెంబర్లలోని భూమిని " పాన్‌మక్తా, మఫీ ఇనాం " భూమిగా వర్గీకరించడమయింది. పాన్‌మక్తా అంటే మంజూరు చేసిన భూమి మీద ప్రభుత్వ యాజమాన్య హక్కులను పరిరక్షించడానికి మక్తా గ్రాంటు పై నామ మాత్రపు మొత్తన్ని నిర్ధారించడమయిందని అర్థం .

2. ప్రస్తుత కేసులో, ప్రస్తావనలోని ఉన్న భూమిని 1307ఫస్లీ (1898 ఏడి) సంవత్సరానికి డిప్యూటీ కమీషనర్ ఇనామ్ ఎంక్వయిరీ సుభే బిదార్ కార్యాలయం గగన్ మహల్ మక్తా ఎల్చి బైయిగూడ మక్తాదారు, సెక్రటరీ స్టేట్ పైగా ఎదుల్జీ కుమారుడయిన షాపూరుజీ గారికి జాగీరు /గ్రాంటుగా ఇవ్వడం జరిగింది.

3. 1898 ఏ.డి. తేదీగల సదరు ముంతాకాబ్‌కు చెందిన నెం. 10వ కాలమ్‌లో పేరుతో సహా గ్రాంటు వివరాలను పేర్కొనడమయింది. ముంతాకాబ్ ప్రకారం, ప్రస్తావనలో గల భూమి మక్తా, పాన్‌మక్తా భూమిగా నమోదు అయి వుంది. ఆర్.ఎస్.చెనాయ్ పూర్వీకుడు ఈ భూముల ఆదాయానికి లబ్ధిదారులుగా ఉన్నారు. యాజమాన్య హక్కులను ప్రభుత్వానికి నిహితపర్చడమయింది. పాన్‌మక్తా భూయజమాని మాత్రమే సదరు భూమిపై వచ్చే ఆదాయాన్ని పొందడానికి హక్కు కలిగి ఉన్నారు. ప్రాధమిక ముంతాకాబ్ ప్రకారం శ్రీ షాపూర్‌జీ పాన్‌మక్తా భూకమతందారుగా ఉన్నారు. ఆ విధంగా, షాపూరీజీకి ప్రస్తావనలో గల భూమిపై ఆదాయాన్ని పొందడానికి మినహా ఎటువంటి హక్కు, అధికారం లేదని స్పష్టమయింది.

4. పాలకులు చేసిన ప్రతి గ్రాంటు (ఆయా సందర్భాన్ని బట్టి అటా లేదా అట్టియ) అనుదాన స్వీకర్త జీవిత కాలం మాత్రమే చెల్లుబాటులో ఉంటుంది. అనుదాన స్వీకర్త మరణించిన మీదట గ్రాంటు రీగ్రాంటు చేయడానికి పాలకులకి తిరిగి చెందుతుంది. మునుపటి అనుదాన స్వీకర్త వారసులకు లేదా ఒకరికి లేదా వారిలో కొందరికి లేదా పూర్తిగా కొత్త వారికి తిరిగి మంజూరు చేసే స్వేచ్ఛ ఉంది.

ప్ర. 1.10

5. ప్రస్తావనలో గల భూమి జాగిర్దారు అయిన షాపూర్‌జీ మరణించిన తరువాత, ఆయన వారసులు స్వంతానికి లేదా వారసత్వం కోసం ముంతాకాబ్ జారీ చేయడానికై రాజుకు (హైదరాబాదు నిజామ్) దరఖాస్తు చేయలేదు.

6. 1950వ సంవత్సరంలో నిజామ్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన తరువాత, రెవిన్యూ రికార్డులను సమర్ధ అధికారులు వాడుకలోకి తీసుకుని రావడం జరిగింది. రాజు నుండి శ్రీ షాపూర్‌జీ ఎట్టి ముంతాకాబ్‌ను పొందనప్పటికీ, ప్రభుత్వానికి రెవిన్యూ చెల్లింపు కోసం ప్రస్తావనలోకి భూమి విషయంలో రెవిన్యూ రికార్డులలో ఆయన పేరు కొనసాగుతున్నది. రెవిన్యూ రికార్డుల ప్రకారం ఆ భూమిని ప్రభుత్వ భూమిగా చూపించడమయింది.

7. ఈ విషయం ఈ విధంగా వుండగా, ఈ పాన్‌మక్తా భూమి నుండి 22 ఎకరాల 07 గుంటల భూమిని రిజిస్టర్డ్ లీజు డీడ్‌ల ద్వారా శ్రీ షాపూర్‌జీ చెనాయ్ నుండి శాశ్వత కౌలుపై మలాని కుటుంబం తీసుకుని డి.బి.ఆర్. మిల్స్‌ను ఏర్పాటు చేసింది. గ్రాంటును శ్రీ షాపూర్‌జీ చెనాయ్‌కు తిరిగి మంజూరు చేస్తూ రాజు ఉత్తరువులను జారీ చేయనందున, భూమిని కౌలుకు ఇవ్వడానికి ఆయన ఎటువంటి హక్కును కలిగి లేరు.

8. డి.బి.ఆర్. మిల్స్ ఆర్థికంగా ఖాయిలా పడిన తరువాత, ఈ విషయాన్ని బి.ఐ.ఎఫ్.ఆర్.కు నిర్దేశించడం జరిగింది. నెం. 109/87 కేసులో, బోర్డు 28-5-1997 తేదీగల తన ఉత్తరువు ద్వారా సర్క్యులేటు చేయబడిన, రంగారెడ్డి అసోసియేట్స్‌చే సమర్పించబడిన ప్రతిపాదనను మార్పులతో మంజూరు చేస్తూ 3-5-2007 తేదీన ఆదేశాలను జారీ చేసింది. దానిని డి.బి.ఆర్. మిల్స్ లిమిటెడు 2007లోని డబ్ల్యూ.పి. నెం. 11173లో సవాలు చేయడం జరిగింది. దీనిని 8-2-2008 తేదీన జారీ చేసిన ఆదేశాలను రద్దుపరచవలసిందిగా 2008లో రిట్ అపీలు నెం. 391ను దాఖలు చేయడం జరిగింది. స్టేటస్‌కో ఉత్తరువులను కూడా మంజూరు చేయడం జరిగింది.

9. డి.బి.ఆర్. మిల్స్ లిమిటెడు 2005లో డబ్ల్యూ.పి.నెం. 10801 ను దాఖలు చేసి, బాకారం గ్రామంలో సర్వే నెం. 157/1, 157/2, 157/3, 158/1, 158/2లలో గల పిటీషనర్ల స్వాధీనత, భూమి అనుభోగదారుతో ప్రతివాదులు అనగా హైదరాబాదు కలెక్టరు, అప్పటి ముషీరాబాదు ఎంఆర్‌ఓ జోక్యాన్ని నిరోధించడానికి 29-4-2005 తేదీన 2005లో డబ్ల్యు.పి.నెం.13892లో మధ్యంతర ఉత్తరువులను పొందింది.

10. భూమి హైదరాబాదు నగరం నడిబొడ్డున వుండి, అక్కడ కాలుష్య కారక పరిశ్రమను లేదా అక్కడ ఏదేని పరిశ్రమను నిర్వహించడం సాధ్యం కానందున, మెస్సర్స్ డి.బి.ఆర్. మిల్స్ లిమిటెడు పునరుద్ధరణ కోసం ఏ విధమైన రాయితీలను, సహాయాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆసక్తి లేదని, బి.ఐ.ఎఫ్.ఆర్.కు తెలియజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేగాక, డబ్ల్యూ.పి. నెం. 391/2008లో వారు చేరడానికి హైకోర్టుకు వారి నిర్ణయాన్ని తెలియజే యాలని, గౌరవ అడ్వకేటు జనరల్‌ను ఈ కేసులో వాదించవలసిందిగా ప్రభుత్వం కోరింది.

11. 2003లోని ఓ.ఎస్.నెం. 69 లోని రాజీ పత్రంపై 2003 సంవత్సరం సిసిసిఏ నెం. 329, 350, 2004 సంవత్సరం 74, 131లో కేసులు నమోదు చేయడమయింది. సదరు కేసును కొట్టివేయడమయింది. శ్రీ ఎం.శ్రీనివాస్ మరియు ఇతరులచే ప్రాతినిధ్యం వహించే ఉద్యోగుల యూనియన్ ఈ విషయాన్ని గౌరవ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాదు కలెక్టరు 26-8-2008 తేదీన దాఖలు చేసిన ఇంటర్వేన్షన్ పిటీషన్‌ను తిరస్కరించడం జరిగింది. శ్రీ ఎం.శ్రీనివాస్ మరియు ఇతరులు 2005 లో దాఖలు చేసిన ప్రధాన ఎస్ఎల్పి నెం. 19446 ను 13-8-2009 తేదీన కొట్టివేయడమయింది.

12. హైదరాబాదు కలెక్టరు, ఈ భూమి ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేస్తూ, 12-5-2008 తేదీ గల ఆర్.సి.నెం. ఎల్.పి. 02/3916/2005 ద్వారా జిల్లా రిజిస్ట్రారుకు కూడా తెలియజేశారు. హైకోర్టు ఉత్తరువుల ప్రకారం, తదుపరి జిల్లా రిజిస్ట్రారు 6 ఎకరాలకు దస్తావేజు చెల్లుబాటును కల్పించారు.

13. భూమిని అభివృద్ధి చేయడానికి మెసర్స్ మహేశ్వరి మెగా వెంచర్స్ అగ్రిమెంటు హోల్డర్ నిరాక్షేపణ అంటే (ఎన్.ఓ.సి.) ధృవపత్రం కోసం సమర్పించారు. 24-8-2009 తేదీన జరిగిన సమావేశంలో ఎన్.ఓ.సి. కమిటీ దానిని తిరస్కరించింది.

ప్రభుత్వం 25-11-2009 తేదీగల రెవిన్యూ (అసైన్. 3) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 1671 ద్వారా హైదరాబాదు కలెక్టరు అభ్యర్థనపై ప్రభుత్వ ప్రయోజనాలను సమర్థించడానికి ఈ కేసును అడ్వకేటు జనరల్‌కు అప్పగించడమయింది. ప్రస్తావనలో గల భూమిని సంరక్షించడానికి అన్ని చర్యలు తీసుకోవడమవుతున్నది."

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు స్టేట్‌మెంట్‌లోని 12వ పేరా మళ్లీ ఒకసారి చదవండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: హైదరాబాదు కలెక్టరు, ఈ భూమి ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేస్తూ, 12-5-2008 తేదీగల ఆర్.సి.నెం. ఎల్.పి. 02/3916/2005 ద్వారా జిల్లా రిజిస్ట్రారుకు కూడా తెలియజేశారు. హైకోర్టు ఉత్తరువుల ప్రకారం, తదుపరి జిల్లా రిజిస్ట్రారు 6 ఎకరాలకు దస్తావేజు చెల్లుబాటును కల్పించారు.

MR. CHAIRMAN: (Addressing Sri Potla Nageswar Rao) The Hon'ble Minister has given detailed statement containing four pages. Still, do you want to seek any clarification?

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, ఇది హైదరాబాదు నడిబొడ్డులో వున్నటువంటి భూమి. ప్రభుత్వానికి చెందిన సుమారు రూ. 450.00 కోట్ల ఆస్థి. ఇంతకు ముందే, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఆస్థిని కాపాడడానికి అవసరమైనటువంటి చర్యలన్నింటినీ తీసుకుంటామని చెప్పారు.అయితే ఇటీవలి కాలంలో సుప్రీమ్ కోర్టు కేసు కొట్టివేసిన తరువాత దీని మీద కొంతమంది వ్యాపార వర్గాలు కానివ్వండి లేకపోతే కొంత మంది రాజకీయ నాయకుల యొక్క కళ్లు పడడం వల్ల, దీనికి మలసాని అనే అతను 1984 వ సంవత్సరం వరకు అక్కడ మిల్‌ను రన్‌చేసి వాళ్ల దగ్గర లీజ్‌కు తీసుకున్న మాటను మంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు. తరువాత 1984 వ సంవత్సరంలో మిల్‌ను రన్ చేయడానికి కృష్ణంరాజు అనే అతను వచ్చి ఆనాటి ప్రభుత్వానికి, నాకు మిల్‌ను రన్ చేసే శక్తి నాకుంది, మిల్‌లో పనిచేసే కార్మికులను కాపాడుతానని ఒక ప్యాకేజీతో ముందుకు వస్తే, ఆనాటి ప్రభుత్వం వారికి ఇవ్వడం జరిగింది. అది 1991 వ సంవత్సరం వరకు అడపాదడప అంటే ఆరు నెలలకొకసారి మిల్ మూతపడుతూ, తెరుస్తూ అప్పటి వరకు నడుస్తూ వచ్చింది. అయితే, మలాని, కృష్ణంరాజు కుమ్మక్కై మధ్యలో

వచ్చినటువంటి వ్యక్తులు, వివాద పరిష్కారం నిమిత్తం కోర్టుదాక వెళ్లి, ఇంతకు ముందు మంత్రిగారు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తూ, తరువాత ఈ మధ్యకాలంలో బిగ్ బజార్‌కు సంబంధించినటువంటి రాజ్‌కుమార్ అనే ఒక ఎం.డి., హైదరాబాదులో వారు, వీరు కలిసి ఒక గోడ కట్టడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవమేనా అని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. తరువాత దీంట్లో ప్రమేయం వుండి, దీన్ని ఏరకంగా, ఆరు ఎకరాలను షాపింగ్ మాల్ కట్టడానికి లీజ్‌కు తీసుకుని, దాన్ని రిజిస్టర్ కూడా చేసుకున్న దాఖలాలుకూడా వున్నాయనడానికి మా దగ్గర ఆధారాలున్నాయి.అయితే ఆరు ఎకరాల భూమి రిజిస్టర్ చేసి, ఈ షాపింగ్ మాల్‌ను నిర్మించిన తరువాత మిగిలిన భూమిని రియల్ ఎస్టేట్ చేసి అమ్ముకోవాలనేటటువంటి ఒక వ్యూహంలో చాలా మంది పెద్దల యొక్క ప్రమేయం వుందని మాకు తెలిసినది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి ఏమైనా వచ్చిందా అని తమరి ద్వారా నేను వారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవ సభ్యులు చెప్పింది కరెక్టే. ప్రభుత్వవాదనలో ఎక్కడా తప్పు జరగలేదు. ఇతరత్రా అంశాల్లో ప్రభుత్వం ఎటువంటి వాటిని ప్రోత్సాహించడం లేదు. అయితే, కోర్టు ఆర్డర్స్ ప్రకారం ఆరు ఎకరాల భూమిని మాత్రం రిజిస్టర్ చేయాల్సివచ్చింది. గవర్నమెంటు రిజిస్టర్ చేయకూడదని నెం. 22/A క్రింద నోటిఫై చేసి వుంది. అలా నోటిఫై చేసి వున్నా కూడా, హైకోర్టుకు వెళ్లి ఆర్డర్ తీసుకుని వచ్చి రిజిస్ట్రార్ ద్వారా ఆరు ఎకరాలను రిజిస్టర్ చేయడం జరిగింది. ఇంకా అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించేందుకు తగిన ప్రభుత్వవాదనలను వినిపించడానికి నిర్ణయించింది. అవసరమైన చర్యల్లో భాగంగానే కేసును అడ్వకేట్ జనరల్‌కు అప్పగించడం జరుగుతోంది. అన్ని విధాల ప్రభుత్వం పోరాడుతుంది. ఎట్టిపరిస్థితుల్లోను ఇది ప్రభుత్వ భూమి. భూమిని రక్షించేందుకు సర్వశక్తులు ఒడ్డి ప్రభుత్వం పోరాడుతోంది. ఏది ఏమైనప్పటికి ఈ విషయంలో ప్రభుత్వం శాయిశక్తుల ప్రయత్నం చేస్తోంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్ ఆ భూమి ఎన్ని ఎకారాలకు సంబంధించింది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఎక. 22.07 గుంటల భూమి. నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో వుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఈ ఆరు ఎకరాలకు సంబంధించి, the District Registrar was informed by the Collector, Hyderabad vide Rc. No.LPO2/3916/2005, dated 12-5-2008 stating that the land belongs to the Government. అంత వరకు బాగుంది. But, as per the direction of High Court, the District Registrar proceeded further and got the document validated for six acres.

హైకోర్టు ఉత్తరువులు ఇచ్చిన తరువాత, గవర్నమెంటు ఇది ఖచ్చితంగా ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్న తరువాత, హైకోర్టు ఉత్తరువుల మీద డివిజన్ బెంచ్‌కిగానీ లేదా సుప్రీమ్ కోర్టుకు గానీ అపీల్‌కు వెళ్లకుండా, రిజిస్ట్రేషన్‌కు ఎందుకు అలవ్ చేశారు సార్ ! అంశంలో క్లారిటీ కోసం అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అందులోని ఈవెంట్స్ చూస్తే, ఏమి జరిగిందంటే, హైకోర్టు, దీనికి సంబంధించి అంటే మనం ఇచ్చిన ఆర్డర్ మీద రిజిస్టర్ చేయడానికి ఒక కంటెమ్ట్ ఇచ్చింది. ఆ కంటెమ్ట్ ఆర్డర్‌ను బేస్ చేసుకుని ఒక జడ్జిమెంట్ ప్రకారం, ఆరు ఎకరాలను రిజిస్టర్ చేయడం జరిగింది. కంటెమ్ట్ ఆర్డర్ మీద రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ విషయంలో ప్రభుత్వం సుప్రీమ్ కోర్టు వరకు వెళ్లడం జరిగింది. 1888 వ సంవత్సరం నుంచి ఈ కేసు

నడుస్తోంది. ఇది చాలా పురాతనమైనటువంటి కేసు. 1999 వ సంవత్సరంలో ప్రభుత్వం ఆనాడు కొంత లీనియంట్‌గా వ్యవహరించడం వల్ల, ఇది తప్పుదారి పట్టింది. 2005 వ సంవత్సరం నుండి ప్రభుత్వం చాలా యాక్టివ్‌గా పరిశీలించడం మొదలుపెట్టింది. దీనికి సంబంధించి ఒక బోర్డు పెట్టడం జరిగింది. అక్కడి నుంచి కొండనంతటిని త్రవ్వి అసలు విషయాన్ని అంతా రాబట్టితే, ఇది పక్కా గవర్నమెంట్ ల్యాండ్ అని మన రికార్డ్స్ చెబుతున్నాయి కనుక ఇప్పుడు గోడ కట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం అలవ్ చేయడం లేదు. అక్రమంగా గోడ నిర్మించే కార్యక్రమాన్ని అడ్డుకుని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. అవసరమైతే సుప్రీమ్ కోర్టు దాకా మళ్లీ కేసును తీసుకువెళ్లి, భూమిని కాపాడేందుకు అవసమైనటువంటి అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఆరు ఎకరాలను కూడా తిరిగి రాబట్టేందుకు మళ్లీ సుప్రీమ్ కోర్టుకు ప్రభుత్వం వెళ్లి, అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది కదా !

శ్రీ ధర్మాన ప్రసాదరావు: టోటల్ ప్రాపర్టీని కాపాడుకునేందుకు, రక్షించుకునేందుకు వుండే అ అన్నిరకాలైనటువంటి లీగల్ ప్రొసీజర్స్‌ను అన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రాపర్టీ మొత్తం ప్రభుత్వానిదనేదే ప్రభుత్వ వాదన. మన రికార్డ్స్ కూడా అదే చెబుతున్నాయి. అందుకోసం భూమిని రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది.

MR. CHAIRMAN: Now, the Papers to be Laid on the Table are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2008-2009, in compliance with Section 619 (A) of the Companies Act, 1956.
2. A copy of the 9th Annual Report of the Andhra Pradesh Central Power Distribution Company Limited for the year 2008-2009, as required under Section 619 (A) of the Companies Act, 1956.

మ.1.20

**<u>2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు</u>**

శ్రీ పాలడుగు వెంకట రావు: అధ్యక్షా, టైము చాలా తక్కువ ఉంది. తర్వాత కంటిన్యూ చేయడానికి అవకాశం ఇవ్వండి. ఇప్పుడు రెండు గంటల వరకూ ఇవ్వండి.

అధ్యక్షా, 2010-11 బడ్జెటును నేను బలపరుస్తూ ఇందులో చాలా సంతోషపడే విషయాలు కొన్ని ఉన్నాయి. జాగ్రత్త పడటమే కాదు, వార్నింగ్స్‌గా వుండే సమస్యలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిన్న నేను మనవి చేశాను, నాకు సంతోష పడే ఒక విషయం నిన్న చెప్పాను. ముఖ్యమంత్రి గారు చదివేరు కాబట్టి వారికి కూడా తెలిసేవుండాలి. సమానత్వంతో కూడిన వృద్ధిని సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. ఇది చాలా పెద్ద ఆదర్శం. ఈ ఆదర్శం వైపు ముందుకు వెళ్లడానికి సంపదను ఏ రకంగా డిస్ట్రిబ్యూట్ చేస్తారని

అనుకున్నపుడు మనం ఆల్‌రెడీ మన్మోహన్ సింగు గారు వచ్చేక లిబరల్ పాలసీలు తీసుకున్నప్పటికీ పేద వాళ్ల విషయంలో పెన్షన్సు, బియ్యం రేషన్ కార్డులు అనేక విషయాలలో డిస్ట్రిబ్యూషన్‌కి చాలా పెద్ద ఎత్తున కాన్‌సెంట్రేషన్ పెట్టాము. కాని ఇప్పుడు ప్రధాన మంత్రి గారు ఇచ్చిన బడ్జెట్ ఏదైతే ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్నది నిన్న సాయంత్రం నుంచి ఫాలో అయితే, ఏ డిస్ట్రిబ్యూషన్ అయితే కావాలనుకుంటున్నామో ఆ పేదరికాన్ని ఎటాక్ చేయాలనుకుంటున్నామో దానికి కావలసిన సంపద లేదు అన్న మాట నిన్న ప్రణబ్ ముఖర్జీ గారి మాట ల్లో కనబడుతోంది. వారిచ్చిన ఆర్థిక సర్వే రిపోర్టు ప్రకారం చూస్తే భారతదేశంలో సంపద ఏదైతే వుందో , అభివృద్ధి ఏదైతే వుందో అది చాలదు. ఈ పెట్టిన బడ్జెటు రూ. 1 లక్షా 13 వేల కోట్లు ఇది మొత్తం 8 కోట్ల మంది ప్రజానీకానికి చాలేట్టు లేదు. మరి ఈ సంపదను ఎట్లా పెంచుకోవాలీ అంటే రెండు మూడు మార్గాలున్నాయి. టాక్సేషన్ ద్వారా వెళ్లాలి. ఫ్యాన్సీ ఏమిటంటే, లిబరల్ పాలసీ వచ్చేక బడ్జెట్‌లో ఏ రకమైన టాక్సేషన్ లేకుండా ఉండటం అనేది గొప్పదనం అనుకుంటున్నాం మనం. ఇది వరకైతే ల్యాండ్ మీద టాక్సు, ఎక్సైజ్ టాక్సు వంటివి వెయ్యడం రాజాజీ గారి టైము నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడు ఎంత సేపూ కమర్షియల్ టాక్సు, ఎక్సైజు టాక్సుల వంటి వాటి మీద వచ్చే దానితో గడపాలని అనుకుంటున్నాము. ఇది సరైన పద్ధతి కాదు. There are many avenues. సార్. దేశం విషయం వదిలిపెట్టండి, ఈ రాష్ట్రంలోనే అనేక ప్రాంతాల నుంచి, సోర్సెస్ నుంచి సంపదను పెంచుకోడానికి అవకాశం ఉందని నేను ఫీలవుతున్నాను. పోయినసారి బడ్జెటు చర్చలో కూడా నేను చెప్పాను.

నేనే కనక ఫైనాన్సు మినిస్టరును అయితే ఏదో చేస్తానని పెద్దలు (సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారి వైపు చూపిస్తూ) నిన్న ముఖ్యమంత్రి గారు లేని టైములో మాట్లాడేరు. నేను సబ్జెక్టు డీవియేట్ అయి మాట్లాడుతున్నాను, ఈయన గాంధీభవన్‌కు వెళ్లి కాంగ్రెసు పార్టీలో జాయిన్ అవుతున్నానని చెబితే, కావాలంటే వీరికి ఫైనాన్సు మినిస్టరు పదవి ఇవ్వడానికి మా ముఖ్యమంత్రి గారికి పెద్ద అభ్యంతరం ఏమీ వుండదు. కాంగ్రెసు పార్టీ హారిజాంటల్ పార్టీ.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్. గతంలో రాజశేఖర రెడ్డి గారు పవర్ గురించి అసెంబ్లీలో మాట్లాడుతూ ఒక్కసారి ఆ ట్రాన్స్‌కోను, ఎపిఎస్‌ఇబిని నాకు అప్పజెప్పి, నాకు ఆ పోర్టిఫోలియోని ఒక్క సంవత్సరం అప్పజెప్పండి అన్నారు. వారు అలా అన్నారు కాబట్టే, ఇప్పుడు ఆర్థిక శాఖా మంత్రి గారు ఎలాగు ముఖ్యమంత్రి అయిపోయారు కాబట్టే అలా అన్నాను. మంత్రి గారన్నారు, మీకు అవకాశం ఇస్తాము, మీరు బడ్జెట్ ఎలా పెడతారో పెట్టి చూడండి అన్నారు. బడ్జెట్ పెట్టాలంటే నన్ను ఫైనాన్సు మినిస్టరుని చెయ్యండి ఒక సంవత్సరం అన్నానండి.

SRI PUVVADA NAGESHWARA RAO: It is the prerogative of the Chief Minister to induct any Member into his cabinet. మంత్రివర్గంలో ఎవరినన్నా చేర్చుకోవాలంటే, చీఫ్ మినిస్టరు గారే చేర్చుకోవాలి. వేరే వారికి డెలిగేషన్ ఆఫ్ పవర్సు ఇచ్చారేమో మాకు తెలియదండి. కాంగ్రెసులో ఎవరు చేరినా ఆర్థిక మంత్రి ఇవ్వాలని మీరేదో చెబుతున్నారు. చేరండి, ఇప్పిస్తామంటున్నారు. But I do not think that it is correct. It is the prerogative of the Chief Minister.

శ్రీ దాడి వీరభద్రరావు : ఆకర్ష పథకాన్ని మళ్లీ సూచిస్తున్నారు. నేషనల్ గవర్నమెంటు ఫారమ్ చేసి కన్‌సల్టేటివ్ కమిటీస్‌ని వెయ్యమని చెబుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, ఇది సంకీర్ణ ప్రభుత్వం కాదు. కాంగ్రెసు ప్రభుత్వం.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏడు సీట్లతోనే తేడా వస్తోంది సార్. కాంగ్రెసు ప్రభుత్వం కాస్త జాగ్రత్త పడాలి.

శ్రీ పాలడుగు వెంకటరావు : అందుకే అంటున్నాను. వీరభద్రరావు గారు మాట్లాడిన దానిలో కూడా కొంత పాజిటివ్‌గా వుంది. కొంచెం ముఖ్యమంత్రి గారికి సపోర్టివ్‌గా వున్నారని చెప్పడం కోసమే చెప్పాను తప్ప వారు టిడిపిని వదిలిపెట్టి మా పార్టీలోకి వస్తారని నేను అనుకోవడం లేదు. ఆ అవకాశాలు లేవు. ఒప్పుకోరు కూడా.

అందుకని నేను చెప్పేదేమిటంటే, ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు కాబట్టి, త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఫస్టు వార్నింగ్ సిగ్నల్ మొదటి పేజీలోనే వుంది. దీనిని ఎట్లా పూరించుకుంటామో నాకైతే అర్థం కావడం లేదు. నేను కూడా సివిల్ సప్లయిస్ మినిస్టరుగా పని చేశాను. ఈ సంవత్సరం 204 లక్షల టన్నుల దగ్గర నుంచి 40 లక్షల టన్నులు తగ్గే అవకాశం ఉంది. ఇది చిన్న విషయం కాదు. It is the first warning signal to the entire state. ఎప్పుడైతే ఈ స్టేట్‌లో 40 లక్షల టన్నులు పడిపోయిందో it is a warning signal to New Delhi. దీనిని మనం ఎలా పూరించుకుంటామో, ఢిల్లీ ఎలా మనకు పూరిస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఒక పక్క బియ్యం కార్డులు ఉన్నాయి. దానికి దీనికి సంబంధం వుంది. కార్డుకి 30 కేజీల బియ్యం ఇస్తామన్నారు. పోనీ 20 కేజీలు అనుకున్నా 2 కోట్ల కార్డులకు మ్యాచ్ కావడానికి గవర్నమెంటు ఏ రకమైన చర్య తీసుకున్నప్పటికీ, మీ ఆఫీసర్లకు డైరెక్షన్సు ఇచ్చినప్పటికీ కూడా, ఎట్లా చేస్తారన్నది నాకు అర్థం కావడం లేదు. ఆలోచిస్తే బియ్యం ఎక్కడ నుంచి వస్తాయి? డబ్బు ఉంటే ఉండవచ్చు. అవసరం అయితే బ్యాంకుల నుంచి అప్పు కావాలంటే తెచ్చుకోవచ్చు. మీరు ఈ రెండింటినీ మేళవించి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంకు మీరు ఎట్లా వెడతారో నాకు అర్థం కావడం లేదు. రాష్ట్రం మీద ఉన్న ఈ పెద్ద బాధ్యత అనగా 40 లక్షల టన్నుల నష్టాన్ని మీరెట్లా పూరించగలుగుతారనేది నాకు అర్థం కావడం లేదు.

తర్వాత, రెండో వార్నింగ్ సిగ్నల్ రెండవ పేజీలో ఉంది. మొన్న వచ్చిన వరదల వల్ల అంటే శ్రీశైలం గాని, కృష్ణా గాని, నాగార్జునసాగర్ గాని వరదల వల్ల సుమారు రూ.12,800 కోట్ల సంపద నాశనం అయిపోయిందని చెప్పారు. ఇది రెండవ వార్నింగ్ సిగ్నల్. ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్‌ను ఆనెస్టుగా ప్రవేశపెట్టినపుడు దీనిని ఏ విధంగా పూరించగలుగుతాము?

మ.1.30

దీనిని మనం ఏ రకంగా పూరించుకోగలుగుతాము. గవర్నమెంట్‌కు ఇది చాలా పెద్ద ఛాలెంజ్. ఎట్లా పూరించాలని చెప్పకుండా దీనిపైన విమర్శలు వస్తున్నాయి. మీ గవర్నమెంట్ ఉందా? మీ ముఖ్యమంత్రిగారు మాటలు ఎవరన్నా వింటున్నారా, మంత్రులు వింటున్నారా, గవర్నమెంటు బజారులో ఉందా? అధికారులు ఎక్కడయినా వింటున్నారా అనే మాట గడిచిన నాలుగు మాసాల నుండి వింటున్నాము. గవర్నమెంట్ లేదనేవారు గవర్నమెంట్ నుండి వచ్చే అన్ని సదుపాయాలు పొందుతూనేవున్నారు. ప్రజల దగ్గర రాజకీయపక్షాలు బెనిఫిట్స్ పొందుతున్నాయి. ఈ రెండు వార్నింగ్ సిగ్నల్స్ ప్రతిపక్షాలు దృష్టిలో పెట్టుకోకుండా, ప్రజా ప్రతినిధులు మాట్లాడడం న్యాయసమ్మతమైన మాట కాదు. దానికి మార్గం చెప్పాలి. ముఖ్యమంత్రిగారిని ప్రతి నిముషం మీ చేతులలో ఏముంది? రిమోట్ కంట్రోల్ ఎక్కడో ఉందనే మాట మాట్లాడడం కాదు. ముఖ్యమంత్రిగారు 45 సంవత్సరాలుగా నాకు తెలుసు. నేను బిఏ ఫస్టియర్‌లో ఉన్నపుడు విన్నాను. అప్పటికీ

ఇప్పటికీ మార్పు నాకు కనపడలేదు . అదే రూపు, అదే బట్ట, అదే ప్రవర్తన ఉంది . దేశభక్తి ఉన్నవ్యక్తి . 1961 లో రోశయ్యగారిని దూరం నుండి చూశాను . 72 లో ఇద్దరం ఈ హౌస్‌లో కూర్చున్నాము . ఆనాటి నుండి రంగాగారి శిష్యుడుగా ఇక్కడకు వచ్చి బాధ్యతతో వ్యవహరిస్తున్న పెద్దమనిషి . రాష్ట్రంలో రాజశేఖర రెడ్డిగారు చనిపోయారనే మాట అక్కడ నుండి చెప్పినపుడు చనిపోయారనే మాట భరించడానికి ఇప్పటికీ మా హృదయాలు ఒప్పుకోవడంలేదు . ఆ ఫోటో చూచినపుడు ఇండ్లల్లో ఆడవాళ్లు కూడా ఒప్పుకోవడంలేదు . ఏమిటి ఇంత అన్యాయం జరిగింది ఇంతటి రాజశేఖర రెడ్డి, రాష్ట్రాన్ని కుదిపివేసిన వై ఎస్ ఆర్‌గారు కాంగ్రెస్‌పార్టీలో అమోఘమైన చీఫ్ మినిస్టరుగా చేసిన ఆయన ఆవిధంగా చనిపోవడం, రాష్ట్రంలో ప్రజలందరూ ఏడుస్తున్నారు. విద్యార్థులు, ఆడవాళ్లు, మగవాళ్లు కూడా ఏడుస్తున్నారు . నా మనసు కూడా ఇంతవరకు రాజీ పడలేదు. ఇది అనుభవించాల్సి వచ్చింది, చూడాల్సి వచ్చింది . ఆ వ్యవహారం తిరిగి మళ్లీ ఈ ముఖ్యమంత్రిగారు నడుపుతూ, ఆయన మాటలలో నడుపుతున్నానని, విశాఖపట్టణం శ్రీకాకుళం, తిరుపతిలకు వెళ్లినపుడు , ఇక్కడకు వచ్చినా , ఆయన ఏమి చెబుతున్నారు ? అనుకోకుండా వచ్చాను, నేను నెత్తిన కిరీటం వేసుకోవడంలేదు . ఈ వై ఎస్ ఆర్‌గారు పెట్టిన బాధ్యతను, రాష్ట్రం పెట్టిన బాధ్యతలను నేను నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నానే మాట ముఖ్యమంత్రిగారు ఇప్పటికి పదిసార్లు చెప్పడం జరిగింది . ఈ ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది . ఎన్నికల ముందు చెప్పిన మాటలు, వాగ్దానాలకు ఇప్పటికీ కట్టుబడి ఉంది అని వై ఎస్ ఆర్‌గారు చెప్పిన మాటలు ముఖ్యమంత్రి రోశయ్యగారు నెరవేర్చడానికి సిద్ధపడిన విషయం మనవిచేస్తున్నాను . పువ్వాడ నాగేశ్వర రావుగారు , వైఎస్ఆర్‌గారి మరణం గురించి చెప్పిన ఒక విషయం విన్నపుడు నా మనసు కదిలింది . ఆయన చావు గురించి, యాక్సిడెంట్ గురించి మాట్లాడారు . అది యాక్సిడెంట్ అని మనసుకు తృప్తిపడాల్సి వచ్చింది . అవునా కాదా అనే విషయం దర్యాప్తు చేయాలని అన్నారు . పోయినసారి బడ్జెటులో వై ఎస్ ఆర్‌గారు ఇక్కడ ఉన్నపుడు చెప్పాను . గాంధీగారు చనిపోయినపుడు ఒక కవిరాశారు . మొట్టమొదట వారు చనిపోగానే స్వర్గానికి వెళితే మొదటి ద్వారం వద్ద అంతకుముందే చనిపోయిన స్వతంత్ర్యం నా జన్మహక్కని చెప్పిన తిలక్ వచ్చి స్వాగతం చెప్పారట . వై ఎస్ఆర్‌గారు చనిపోతే స్వర్గసీమలో మొదటద్వారం దగ్గర ఇందిరాగాంధీ నిలబడి నా బిడ్డ వచ్చాడు అని తీసికెళ్లడానికి రెడీగా ఉందట . కాంగ్రెస్‌పార్టీ తరపున బ్లాస్టయిన ఇంకొక మహా నాయకుడు రాజీవ్ గాంధీ కూడా అక్కడ వున్నారు . అక్కడవున్నా, రాష్ట్రాన్ని, ప్రజలను, ఆడపిల్లలను, ఆదుకునే మనసున్న వై ఎస్ ఆర్‌గారు ఖచ్చితంగా దీవిస్తారు అక్కడనుండి రాష్ట్రాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారు నడిపిస్తారు అని నమ్ముతున్నాను . ముఖ్యమంత్రి రోశయ్యగారిని ఇబ్బంది పెట్టే దిశలో ఉన్నవారు నాకు తెలుసు . మాపార్టీలో ఉన్నవారు తెలుసు . అపోజిషన్ పార్టీలో వారూ తెలుసు . ఏమి మాట్లాడుతున్నారో వింటున్నాము . ఇది సరైనది కాదని అభిప్రాయపడుతున్నాను . వైఎస్ఆర్‌గారి మరణం తరువాత వెంటనే రాష్ట్రపగ్గాలు తీసుకుని నడిపించే పెద్దమనిషిగా నడుపుతున్నాడు . మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే బజారులోకి పోలీసుమ్యాన్‌గా రావడానికి సిద్ధంగా లేరు . ఆయన ప్రజా నాయకుడుగా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు . ఢిల్లీ దగ్గర కూడా కావలసిన సత్తా చూపేందుకు సిద్ధంగా వున్నానని చెబుతున్నారు తప్ప బిరుదుల కోసం బయటఛానల్స్‌లో మాట్లాడి ఇష్టం వచ్చినట్లుగా నోరుపారేసుకుని మాట్లాడేదానికి సమాధానం చెప్పడం కష్టమని మవిచేస్తున్నాను.

బియ్యం దిగుబడి పడిపోవడం డేంజర్ సిగ్నల్ అంటూ, రెండు కోట్ల రేషన్‌కార్డుల విషయం ముఖ్యమంత్రిగారు మనవిచేశారు. నేను సివిల్ సప్లయిస్ మినిస్టరుగా ఉన్నపుడు 1 కోటి 20 లక్షల

కార్డులు ఉండేవి . దాడి వీరభద్ర రావుగారు సభనుండి బయటకు వెళ్లిపోయారు ఉండి ఉంటే బాగుండేది, 1983 లో బియ్యం ఇవ్వాలని అనుకున్నపుడు 1 కోటి 15 లక్షల కార్డులు ఉన్నాయి . ఆ రోజు ఉన్న 6 కోట్ల ప్రజలకు 1 కోటి 15 లక్షలు ఇచ్చారు . తరువాత ప్రభుత్వం ఈ స్కీమును ప్రకటించేప్పటికి అది తప్పుడు స్కీముగా బజారుకు వెళ్లింది . ఫేవరిటిజం, ఇతరుల మంచికోసం, అనుకూలంగా ఉన్నవారికి, ఇతరులకు ఫ్రెండ్స్ కోసం బియ్యం స్కీము తప్పుడు మార్గానికి తిరిగింది. వాటిని రిమూవ్ చేయాలంటే, 89 లో విపరీతంగా నా వెంటపడ్డారు . ఒక కార్డు అర్హులైన వారిది తీసివేసి ఉంటే నేను నా అధికారుల మీద చర్య తీసుకుంటాను, లేకపోతే నేను కూడా వెళ్లిపోతానని తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లినపుడు అంటే, అప్పుడు జక్కంపూడి రామ్మోహన్ రావు, సింగీతం మొదలైనవారి సమక్షంలో 15 వేల కార్డులు రిమూవ్ చేశాము . ఈ కార్డులు ఆరోగ్యశ్రీ స్కీం వచ్చిన తరువాత వీటి విలువ పెరిగింది . బియ్యం సబ్సిడీకి సుమారు ప్రతికిలోకు రూ. 7, 8 లు ప్రభుత్వానికి పడుతుంది . దీనిని ఏ రాష్ట్ర భరించలేదు . రాష్ట్రం కాదు, ముఖ్యమంత్రి కాదు ఇంత పెద్దఎత్తున జరిగే అన్యాయం ఎవరూ భరించలేరు . మీరు కట్‌త్రోట్‌గా కార్డులు తీసివేయాల్సిందే . కాబట్టి దీనిని తీసివేసి ఆరోగ్యశ్రీకి స్మార్ట్ కార్డులు పెట్టుకుంటే పేదవాళ్లకు అందరికీ ఇవ్వాల్సిందీ . రేషన్‌షాపులలో పెద్ద పెద్ద వారి దగ్గర ఈ రకమైన కార్డులు పెట్టుకుని పేదవాడికి న్యాయం చేస్తామని అంటే పేదవాడి డబ్బు ఇతరులకు పంచుతున్నట్లు అవుతుంది . దీనిని ఖచ్చితంగా మరి మీరు వచ్చి 5 నెలల కాలం అయింది . ఇంతకాలం పట్టాల్సిన అవసరం లేదు . ఎక్కడో మీ ఆఫీసర్స్ ఆలోచనల మధ్య, మీ ఆలోచనల మధ్య పొంతన కుదరడంలేదు . క్రింద ఎంఆర్‌వో నుండి విఆర్‌వో దగ్గర మీ వరకు తీసుకుంటే ఎవరికో ఇది చేయడం పెద్దఇష్టం లేదు . కాబట్టి రెండుకోట్ల కార్డుల ఛాలెంజింగ్‌గా ఉంది . దీనిని ఏ విధంగా తీసుకోవాలనేదానిపైన ఎడ్మినిస్ట్రేషన్ పట్టు చూపాల్సిన అవసరం ఉంది . 15 రోజులలో కార్డులు కట్ చేయవచ్చు . దానికి కావలసిన శక్తి మీ ఆఫీసర్స్‌కు లేకపోవచ్చు . ఇన్ని లక్షల మంది ఉద్యోగులు రాష్ట్రంలో ఎక్కడచూచినా ఉన్నారు . ప్రజలు ఎంత తింటున్నారో, ఉద్యోగస్థులు శాలరీస్ ద్వారా అంత తింటున్నారు . ఎడ్మినిస్ట్రేషన్ పరంగా ఇది జరగడంలేదు . అందువలన మొత్తం రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నది . కార్డుల విషయంలో మీరు చేయలేరు అని మనవిచేస్తున్నాను . చేయాలంటే కట్‌త్రోట్‌గా ఉండాలి . కరువు వచ్చి రూ. 12 వేల కోట్లు నాశనం అయింది . 40 లక్షల టన్నుల బియ్యం పడిపోయిన దానికి ప్రభుత్వం ఏవిధంగా ఆలోచించుకుంటుందో నాకు తెలియదు గానీ, ఈ 30, 40 సంవత్సరాల కాలంలో ఇంత పెద్ద సవాలు ప్రభుత్వానికి ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి రాలేదు . ఎప్పుడు చూచినా 1 కోటి 30 లక్షల టన్నుల బియ్యం మనకు దొరికేవి . తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు దర్జాగా ఇచ్చే పరిస్థితి నుండి ఇపుడు మనమే తెచ్చుకునే అవసరం వచ్చింది . దీనిని గమనించాలని కోరుతున్నాను . సమానత్వం అని అంటున్నాము . లిబరల్ పాలసీలో సమానత్వం అంటే నాకు ఎక్కడంలేదు. నేను కేంద్రప్రభుత్వంతోను, ఈ ప్రభుత్వంతోను డిఫర్ అవుతున్నాను . క్యాపిటలిజంలో సమానత్వం అనేది సాధ్యమా? మీరు అనుకునే సమానత్వం డిస్ట్రిబ్యూషన్ సిస్టం, సోషలిజంలో ప్రైమ్‌గా ఉంది .

మ.1.40

మార్క్స్ చెప్పాడనో, లేక లెనిన్ చెప్పాడనో కాదు. ఎవరినైనా చెప్పనివ్వండి. ప్రపంచంలో ఈవెన్ క్యాపిటలిజమ్ నుంచి వచ్చిన ఒబామా కూడా తనకు కావలసిన స్కీమ్స్ ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు తీసుకుంటున్నారు. కాని మనం అట్లా కాదు. మనం ఓట్ల కోసం చేయడం లేదు. ప్రజల సంక్షేమానికి వెళ్లేటపుడు మనం డిస్ట్రిబ్యూషన్ సిస్టంమీద

ఆధారపడేటపుడు, క్యాపిటలిస్టు లిబరలైజేషన్ పాలసీ ద్వారా వెళ్లేటపుడు, తీవ్రమైన కాంట్రాడిక్షన్లు వుంటాయి. అక్కడ బడ్జెటు ప్రవేశపెడుతున్నారు. మీరు ముళ్ల మధ్య వున్నారు. గ్లోబలైజేషన్ అనేది ముళ్లు. అవి మామూలువి కాదు.

ఒక ప్రక్కన వెల్త్ డిస్ట్రిబ్యూషన్ వుంది. అది ఇంకా పెద్ద అగ్ని. ఈ రెండింటిని మీరు ఎట్లా సమన్వయం చేసుకుంటారంటే, నాకు అనిపించేది, ఇది కుదరేది కాదు. ఖచ్చితంగా మనకు కావలసింది నెహ్రూయిన్ సోషలిస్ట్ ప్యాటర్న్ సొసైటీ సోషలిస్టు సొసైటీ అనేది ఇందిరాగాంధీ గారు చెప్పిన దానికి మనం కట్టుబడి, డెమాక్రసీని ప్రజాస్వామ్యబద్ధంగా మనం ఎంచుకుని, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కు, వెల్త్ విషయాలలోకి ప్రజాస్వామ్య బద్ధంగా వెళ్లినపుడే తప్ప, ఈ రెండింటినీ ఒక తాడు లాగ చేద్దామంటే ప్రపంచంలో ఎక్కడా కుదరలేదు, కుదరదు కూడా. నేను ఇట్లా చెబుతున్నానని నన్ను అపార్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను.

మనకు కావలసిన దాని గురించి మహాత్మా గాంధీ గారు ఎప్పుడో చెప్పారు. దానికి ఈనాడు నేను కొత్తగా భాష్యం చెప్పవలసిన అవసరం లేదు. ఏ విధంగా చేసుకోవచ్చునో జెసి కుమారప్ప చెప్పారు. ఆయన ఎవరో మీకు బాగా తెలిసే వుంటుంది. ఆయనది కర్నాటక కాబట్టి. He is a student of Oxford University (Economics) ఈ దేశంలో సంపద ఏ రకంగా రావాలి అనేది చెప్పారు. ఎప్పుడు, ఆయన మహాత్మా గాంధీ గారి కంటే ముందే. ప్రపంచంలోని దేశాలన్నీ ఫాలో అవుతున్నాయి. ఆయనను మనం ఒదిలి పెట్టేసి, కొత్తగా ఏదో ఎకానమీ అంటే కష్టం .

హ్యూమన్ ఫేస్‌లో మన ఫేస్ వేరు, అమెరికా ఫేస్ వేరు. ఆ ఫేస్ కాదంటున్నాడు నాన్‌చౌన్‌స్కీ. నేను చెప్పేది కాదిది. అమెరికాలో వుండే పెద్ద పెద్ద స్కాలర్స్ చెప్పారు. స్విడ్జ్ నుంచి ఎంతో మంది మహానుభావులు చెప్పారు. అమెరికా వారు చెప్పేది వరల్డ్ డాలర్ చేయాలి, గ్లోబలైజేషన్ కావాలి, గ్లోబల్ మొత్తం వారి చేతులలోకి రావాలి. మీరు చెప్పే గ్లోబలైజేషన్ అనేది ఏదైతే వుందో, మీరు దానిని గ్లోబల్ ఎకానమీ అంటున్నారు కాని, It is a disaster to the global economy. ఇది నేను చెప్పేది కాదు.

మనకు కావలసింది, మన దేశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి. అమెరికాను దృష్టిలో వుంచుకునో, వారి గ్లోబలైజేషను గురించో కాదు. వారి గ్లోబలైజేషనంటే, ప్రపంచ బ్యాంకు గురించో, ఐఎంఎఫ్ గురించో వుంటుంది. మనకు కావలసింది అది కాదు. మనం ఇండియాను దృష్టిలో పెట్టుకుని, మన గ్లోబలైజేషను ఎట్లా ఉపయోగించుకోవాలనే దానిని గురించి నేను మాట గానే చెబుతున్నాను తప్ప, ఒక వార్నింగ్ గానే చెబుతున్నాను తప్ప ఏదో మారుతుందని నేను అనుకోవడంలేదు. But, I must be on the records. కాని ఈవాళ మన ప్రణబ్ ముఖర్జీ గారు ట్రై చేస్తున్నారు. ఈ రెండింటినీ ఏ రకంగానైనా ఎడ్జస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. అది ఆయన మాటలలో కనపడుతోంది.

ఇక్కడ కూడా మన రోశయ్య గారికి మనవి చేసేది ఏమిటంటే, మన ముందు ఒక పెద్ద లక్ష్యం వుంది. ఈ లక్ష్యం నెరవేరాలంటే మన కళ్ల ముందు అన్‌ఎంప్లాయ్‌మెంట్ కనపడుతోంది, ల్యాండ్స్ కనపడుతున్నాయి. బయట ఉన్న ఈ మొత్తాన్ని అర్థం చేసుకునేటపుడు, పేద వాడిని కాపాడాలనుకునేటపుడు, రైతును కాపాడాలనుకునేటపుడు, మనకు ఎకానమీ సిస్టమ్ జెసి కుమారప్ప గారు చెప్పినట్లుగా కావలసిందే తప్ప, అక్కడ వున్న ఒబామాయో, లేక ఇంకొకరో చెప్పే ఎకానమీ మాత్రం కాదని చెబుతున్నాను.

ఇక్కడ ఒక విషయం మనవి చేస్తాను. మొన్న జీరో అవర్‌లో మాట్లాడేందుకు తమరు సమయం ఇచ్చారు. మొట్టమొదటిసారిగా ప్రధాన మంత్రిగా వచ్చిన మన్‌మోహన్ సింగ్ గారు కరప్షన్ విషయంలో లెటర్స్ వ్రాసారు. మంత్రులందరికీ లెటర్స్ వ్రాసారు. ఈ లెటర్స్ ఏవైతే వున్నాయో, ఆంధ్రదేశంలో వుండే మన పొలిటీషియన్స్ అందరికీ వచ్చాయనని మనం అనుకోవాలి. అట్లా కాకుండా ప్రధానమంత్రి గారు చుట్టూ వుండే మంత్రులకో, ఎంపిలకో చెప్పారనుకుంటే మనం దెబ్బ తింటాము. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఇంకా ప్రధాన మంత్రి కాక ముందే చెప్పారు. He was so emotional in his ideology. నెహ్రూ గారి కంటే ఎమోషనల్ లీడర్ మరొకరు వున్నారని నేను అనుకోవడం లేదు. ఎమోషనల్ అంటే కుస్తీ పట్టడానికి కాదు. ఐడియలాజికల్ ఎమోషన్, ఆల్ట్రూయిస్ట్ లీడర్. ప్రపంచం మొత్తాన్ని తన చేతులలోకి తీసుకోవాలనుకునే ఎకానమిస్ట్ లీడర్ కాదు, ఒక ఆల్ట్రూయిస్ట్ లీడర్. గాంధీ గారి చేతులలో తయారైన ఒక మహా మేధావి. ఆయనకున్న ఎమోషన్ ఇండియాలో ఎవరికీ లేదు. ఆ ఎమోషన్ కనుక ఇంకొకరికి వుండి వుంటే, ఇండియా మరొకలాగ వుండేది.

ఆయన చెప్పారు, ఎవరికయితే కరప్షన్ వుందో, వారిని, I will hang them to the street poles. స్వాతంత్ర్యం రాక ముందే చెప్పారు. కాని ఇక్కడ మనం ఎంత మందిని హాంగ్ చేసాము ? నేను ఇప్పుడు ఎవరినీ హాంగ్ చేయమని చెప్పడం లేదు. ఈ దేశానికి కావలసిన సంపద ఎక్కడ క్రియేట్ అయిందో, అది దొంగల దగ్గర వుంది. దొంగలలో చాలా మంది రాజకీయ వ్యవస్థలలోకి వస్తున్నారు. ఇది నేను చెప్పేది కాదు, పండితులు చెబుతున్నారు. ఈ దొంగల నుంచి దూరంగా సంపదను పెట్టుకోకపోతే మనం రాజకీయాలలో బానిసలం అవుతాము. నెహ్రూ గారి కాలంలో పెద్దగా క్యాపిటలిస్టులు లేరు, దాల్మియాలు లేరు, జెయిన్లు లేరు, టాటాలు లేరు, బిర్లాలు లేరు.

ఈ రోజున బిర్లాలు వున్నారు, వారి మనుష్యులు వున్నారు. వారి ఏజంట్లు వున్నారు. నేను వారి గురించి కామెంట్స్ ఏమీ చెప్పడం లేదు. ఈ రోజున మనం ప్రజలను కాపాడుకోవాలంటే, ముందర మనం ఎంత క్లీన్‌గా వున్నాము ? మనం క్లీన్‌గా వుండాలని ప్రయత్నిస్తున్నామా అనేది ఒకసారి చూసుకోవలిన అవసరం వుంది. ఇది చిన్న విషయం కాదు. First of all, we have to clean the Political House. లిటికల్ హౌజ్‌ను క్లీన్ చేసినపుడే మనం ప్రజల ముందు బోల్డ్‌గా నిలబడడానికి అవకాశం వస్తుంది.

నేను ఒక ఉదాహరణ చెబుతాను, ఏమీ అనుకోవద్దు. కృష్ణారావు గారికి బాగా తెలుసు. ఆంథోనీ గారు ఒక ఆర్టికల్ వ్రాసారు. జనరల్‌గా ఆయన వ్రాయరు. ఒక ఎక్స్ సిఎం చనిపోతే, ఆ చనిపోయిన ముఖ్యమంత్రి, తాను కలసి, we used to meet in bus and discuss the issues of public importance. దార్లో పోతూ వుంటే, బస్సులో మాట్లాడుకుంటూ వుండే వారమని వ్రాసారు. ఆ చనిపోయిన ముఖ్యమంత్రి గారు వాసుదేవన్ నాయర్. ఇద్దరూ మాజీ ముఖ్యమంత్రులే. మేము ఇద్దరమూ అప్పుడప్పుడు బస్సులో ఎక్కి మాట్లాడుకుంటూ వుండే వారం అంటే, ఏ రకమైన ఎకనామిక్ ఆనెస్టీ ? ఒక పొలిటికల్ లీడర్‌షిప్‌లో ఇండియాలో మనం ఊహించగలమా ? నేను మనస్సులోనే ఇద్దరికీ దండం పెట్టుకున్నాను.

అందుకనే నేను మనవి చేసేది, ఇండియాలో పొలిటికల్ సిస్టమ్‌లో ఎకనామిక్ ఆనెస్టీ లేకపోతే లీడర్లు బానిసలైపోతారు. మనం ఎప్పుడైతే బానిసలమైపోతామో, క్రింద వున్న ప్రజలు క్వశ్చన్ చేసే హక్కు లేకుండా పోతారు. ఆర్‌డిఒలను, ఎంఆర్‌ఒలను అడగలేరు. చివరకు ప్రజలు బాగా ఇబ్బంది పడిపోయే పరిస్థితి వస్తుంది.

ఇక్కడ నాకు అనిపిస్తుంది, అనేక రకాలుగా సంపద బయటకు పోతోంది, అడిగే దమ్ము పొలిటీషియన్లకు లేకుండా పోతోంది. ఎకనామిక్ ఆనెస్టీ మనకు కావాలి. మన్మోహన్ సింగ్ గారు ఏదయితే చెప్పారో, అది మనకు కావాలి.

ఢిల్లీలో ఆర్థిక పరంగా ఎక్కడెక్కడ తప్పులు జరుగుతున్నాయో చూసుకోవడం కోసం, అలర్ట్ చేయడం కోసం ఎకనామిక్ విజిలెన్స్ డిపార్టుమెంట్ సెంట్రల్ గవర్నమెంటులో వుంది. ఎక్కడైనా తప్పులు జరుగుతూ వుంటే, ముందర వార్నింగ్ ఇస్తారు. ఎవరైతే కట్టవలసిన డబ్బులు ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తారో, వారిని గురించి ముందుగా వార్న్ చేయడానికి ఎకనామిక్ విజిలెన్స్ డిపార్టుమెంట్ వుంది. కాని మనకు ఆ విధంగా ముందుగా హెచ్చరించడానికి అటువంటి డిపార్ట్‌మెంట్ లేదు. మనం కూడా ఆలోచించుకుని అటువంటి డిపార్టుమెంటును ఇక్కడ పెట్టుకుంటే తప్ప, సంపద పెంచుకోడానికి అవకాశం రాదు. ఇది ఫలానా వ్యక్తులు ఇట్లాగ అని చెప్పడం గురించి నేను మాట్లాడడం లేదు.

మ. 1.50

మనం మైనింగ్ విషయం తీసుకుంటే, కళ్లముందే ఇసుక, రాళ్లు పోతూ ఉంటాయి. అది డబ్బు మరొకటి కాదు. అనేక సందర్భాల్లో చాలా మంది ఎకనామిక్ అఫెన్డర్స్ అవుతున్నారు. దీని వల్ల రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతోంది. ఇందిరమ్మ సోషలిస్టిక్ సొసైటీ ఉందో దానిని పరిశీలిస్తున్నాము. ఈ విషయాన్ని ఆలోచించుకోవాలని. ప్రస్తుతం భారతదేశంలో ప్రతి వారు నా కొడుకుకి ముందే రూ.10 కోట్లు సంపాదించి మూట అక్కడ పెడదామని, రేపు నాకుతురుకి సరిగ్గా పెళ్లి కాదేమోనని ఇప్పుడే రూ.10 కోట్లు సంపాదించి పెడదామనీ, నా మనవడికి కార్ ఉండదేమోనని ముందుగానే రూ.20 కోట్లు సంపాదించాలని అనుకుంటున్నారు.

We are not prepared to give the citizens a society wherein we cannot give guarantee to provide employment, social security etc. ఈ రోజు మన్‌మోహన్‌సింగ్‌గారు రైట్ టు ఎడ్యుకేషన్, రైట్ టు హెల్త్, రైట్ టు వర్క్, రైట్ టు ఫుడ్ అని చెప్పారు. మొత్తం నాలుగు రైట్స్ ఇస్తామని మన్‌మోహన్‌సింగ్‌గారు చెప్పారు.

(అంతరాయం)

వచ్చే పార్లమెంట్‌లో ఉంది. ఈ రోజు రాజ్యాంగబద్ధంగా ఏదయితె చెప్పామో వాటిని తీసుకోవాలి. మన్‌మోహన్‌సింగ్‌గారు ఊరికే చెప్పలేదు. లేఖలు అందరికి వ్రాయడం జరిగింది. ఎక్కడయితే మోసం, లంచగొండితనం ఉందో, అక్కడ ఇన్‌ఎఫీషియన్సీ ఉంటుంది. నెపోలిజం ఉంటుంది. దీని ప్రభావం ఎక్కువగా పేదవారిపై ఉంటుంది. అదంతా పోవాలని అంటే, డైరక్ట్‌గా ముఖ్యమంత్రిగారు వచ్చి మీరు బాగున్నారా, మీ పరిసరాలు బాగా ఉన్నాయాఅని అన్నప్పుడు ఉపయోగం ఏమీ లేదు. ముందుగా మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని బాగు పరచుకుంటే అప్పుడు సంఘాన్ని బాగుపరచినట్లు అవుతుంది. అప్పుడే ప్రభుత్వ ఎఫీషియన్సీ పెరుగుతుంది. ఎంత డెమాక్రటిక్ ప్రాసెస్‌లో మనం ఉంటే అంత ఇన్‌ఎఫీషియన్సీగా ప్రభుత్వం ఉంటుంది. ఇది ప్రపంచంలో రష్యా, చైనా, ఏ అడ్మినిస్ట్రేషన్‌తో కూడా పోల్చుకోలేము. ఈ సంఘం పూర్తిగా బాగు పడాలంటే పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని మన్‌మోహన్‌సింగ్ గారు చెప్పారు. వారిని తప్పు పట్టకూడదు. ఆయన తీసుకున్న నిర్ణయాలను పొగుడుతూ తెలుగుదేశం పార్టీకానీ, చంద్రబాబునాయుడుగారు కానీ దాని గురించి మాట్లాడలేదు. సిపిఐ., సిపియం., వారు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు. భారతదేశం మొత్తం సైలెంట్‌గా ఉంది. మన్‌మోహన్‌సింగ్‌గారు ఈ దేశం ఇలా ఉండాలని చెబుతూఉంటే, ఈ దేశంలొ ఉన్న ఎన్‌జిఓల సంఘంకానీ, జల విజ్ఞాన సమితి ఎవరూ కూడా మాట్లాడలేదు.

( అంతరాయం )

ఏఐసిసి ప్రెసిడెంట్ అయిన యుపిఏ ఛైర్‌పర్సన్ చెప్పిన డైరెక్షన్ అది. భారతదేశంలో దీనిని ఉపయోగించాలన్నప్పుడు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రధాన మంత్రి నిర్ణయాలను మేము ఆమోదించమని కాదు. మేమూ హర్షించాము. ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఒక తీర్మానం పాస్ చేసి వారి మంత్రివర్గానికి, వారి ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన కోడ్ ఆఫ్ కండాక్ట్‌ని మేము అబ్‌జర్వ్ చేస్తామని క్యాబినెట్‌ని పాస్ చేయమనండి. అలా అయితే బాగుంటుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు : బడ్జెట్ మీద చర్చ గురించి చెప్పేటప్పుడు ఆ సలహా ఇచ్చి ఉంటే సంతోషపడేవాడిని. ఢిల్లీ నుండే ప్రక్షాళన అనేది కావాలి. అక్కడ చుట్టూ ఉన్న పరిశ్రమల వర్గం నుండే ప్రక్షాళన కాకుంటే మనం ఏమి చేయలేము. అప్పుడు మనం కట్టుబానిసలమే అవుతాము. ఈ రోజు బడ్జెట్‌లో మార్పులు వస్తున్నాయి. ఉద్దీపనలు ఇవ్వలేము, ప్రతి సంవత్సరం మీకు ఇవ్వవలసిన కన్సెషన్‌లు ఇవ్వలేము, దానికి ఫుల్‌స్టాప్ పెట్టండని అంటున్నారు. ఇక గ్రామ సీమల నుండి సంపద పొందకపోతే మొత్తం భారత దేశాన్ని రక్షించలేమని ప్రణబ్‌ముఖర్జీ ఒకసారి చెప్పారు. గ్రామసీమల్లో ఉన్న ప్రజానీకాని, రైతాంగానికి భూమికి సంబంధించిన విషయాల్లో ఉద్దీపనలు చేయవలసిన అవసరం ఉంది. లేకుంటే దేశాన్ని రక్షించలేరు. అమెరికాలో 40 శాతం సంపద భూమి నుండి వస్తుంది. ఫ్రాన్స్‌లో కూడా అంతే. ఎక్కడయినా భూమి నుండే సంపద వస్తుంది. ఎక్కడయినా అభివృద్ధి అనేది రావాలంటే అది భూమి నుండే రావాలి. పారిశ్రామికీకరణ ద్వారా తుపాకులు రావచ్చు, మిస్సైల్స్ రావచ్చు, విమానాలూ రావచ్చు. కానీ పొట్టకు మాత్రం అన్నం రాదు. ప్రపంచంలో భూమి మీద ఉన్న సంపదను పెంచి తీరాలి. అప్పుడే చనిపోయిన రాజశేఖరరెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపినట్లవుతుంది. కోటి ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలన్నప్పుడు దాని వల్ల రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీరడమేకాకుండా యావత్ భారతదేశంలోని పేద ప్రజలకు అన్నం పెడతామనే భావనను రాజశేఖరరెడ్డిగారు కలిగిఉండేవారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలన కోసం భారతదేశం ఎవరికీ లొంగి ఉండకూడదని వారనేవారు.

రాజశేఖర రెడ్డిగారు తీసుకొన్న ప్రాజెక్టులన్నీ కూడా ఈ రోజు ముఖ్యమంత్రిగారు పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. దానికిగాను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. దానికి కావ లసిన డబ్బు విషయంలో ఢిల్లీకి వెళ్లి పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ఈ రెండు, మూడు ప్రాజెక్టుల విషయంలో మంత్రులు ఏదో పని మీద ఢిల్లీకి వెళ్లడం కాదు. ఈ పని మీదనే రెండు మూడు రోజులు అన్నం తిన్నా, తినక పోయినా వెళ్లమనండి, ఏ.పి. భవన్‌లో మంచం ఉన్నా, లేకున్నా ప్రధానమంత్రిగారి ఇంటి వద్దకు బిషాణా వేసుకొని ఖచ్చితంగా పోలవరం, ప్రాణహిత,చేవెళ్ల ప్రాజెక్టులను వెంటనే తీసుకురావాలని తమద్వారా మంత్రులను కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రియారిటితో వస్తానన్నారు. అడ్డగోలుగా డబ్బు తెచ్చి క్రింద పారేసి పైన ఉన్న ప్రాజెక్టులను ఆపములని అన్నారు. సైంటిఫిక్ పాయింట్‌గా చెప్పారు. మంత్రివర్గాన్ని కోరేదేమంటే, వెంటనే ఢిల్లీకి వెళ్లి ఎవరి ప్రయత్నం వారు చేద్దాము. కనీసం రూ.15,000 కోట్లు మూడు సంవత్సరాలపాటూ తెచ్చుకుంటే నాలుగు సంవత్సరాల్లో రాజశేఖరరెడ్డిగారు చెప్పిన మాటలను పూర్తి చేసిన వారమవుతాము. ప్రజలకు ఇచ్చిన హామీలు తీర్చినవారమవుతాము. ఇక్కడ ఉన్న డిస్ట్రిబ్యూటర్ సిస్టం చిన్నది కాదు. 70 లక్షల మంది అనాధలకు డబ్బులు ఇవ్వడం ముసలివారికి డబ్బులు ఇవ్వడం, స్కాలర్‌షిప్స్ ఇవ్వడం బిసి., మైనారిటి వారికి డబ్బులు ఇవ్వడం మొదలైనవన్నీ చిన్న విషయాలు కావు. ప్రపంచంలో ఎవరూ ఇటువంటివి చేయలేదు. మనకు ఢిల్లీ నుండే నిధులు రిలీజు కావలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

ఇక మున్సిపల్ శాఖామాత్యులకు సంబంధించి మాట్లాడదలచాను. మున్సిపాలిటీలను చూడగానే అద్దంలాగా కనబడనివ్వాలి. మున్సిపాలిటీలకు డబ్బు లేదా? హైదరాబాద్‌లో డబ్బు లేదా? ఒక్కో బిల్డింగును చూస్తూ ఉంటే రూ.100 కోట్లు, రూ.200 కోట్లు అన్నట్లుగా ఉంటాయి. ఒక్కో ఇంట్లో దాదాపు 20 ఏసిలు బయట నుండే కనబడతాయి. ఒక్కో ఇంట్లో 15 బెడ్‌రూమ్స్ ఉంటాయి. అధ్యక్షా, మమ్ములను ఎందుకు ఇంకా అవమానపరుస్తారు? ఇంత పెద్ద మేడలు కనబడుతున్నాయి. మాకు కనీసం ఒక లక్ష రూపాయలతో ఇల్లు కట్టలేరా? రూ.30,000లతో మాత్రమే ఇల్లు కడతారా?

మ.2.00

అధ్యక్షా, ఇంత పెద్ద ఇళ్లు ధనికులకుంటే, కనీసం ఒక లక్ష రూపాయలతోనైనా ఇల్లు కట్టించమని పేదవాళ్లు అడుగుతున్నారు. రూ.30000లతో ఇల్లు కడతారా? ఈ విధంగా అడుగుతున్నందుకు మంత్రి వర్గంలో ఎవ్వరూ నన్ను అపార్థం చేసుకోవద్దు. నేను మాత్రం ఇన్‌సల్ట్‌గా ఫీల్ అవుతున్నాను. అధ్యక్షా, ధనికులకేమో రూ.30కోట్లతో ఇల్లు కావాలి, పేదవాళ్లకేమో రూ.30000లతో ఇల్లు ఏమిటండి? ఎందుకీ ఈ అన్యాయం? పేదరికాన్ని అవమానించవద్దు. ఇన్ని లక్షల ఇళ్లు కడతామని చెప్పవద్దు, తగ్గించి కట్టండి పరవా లేదు. ప్రభుత్వం పేదవాళ్లకు ఇళ్లు కట్టదలచుకుంటే కనీసం మూడు వందల అడుగులలో ఒక బెడ్రూం, ఒక బాత్రూం, ఒక కిచెన్ ఉండేటట్లు చూడండి. పెద్ద ఇల్లు అక్కరలేదు. రెండు బెడ్రూంల ఇల్లు అక్కరలేదు. దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి గారు చెప్పిన ట్లు, ఒకేసారి పేదరికం టొటాలిటీని జీరో శాతానికి తీసుకువస్తామన్న మాటను దయచేసి ప్రక్కన పెట్టండి. ప్రభుత్వం పేదవాళ్లకు 18 లక్షలు ఇళ్లు కట్టిస్తామని మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోండి. 18 లక్షలకు బదులు 10 లక్షల ఇళ్లే కట్టించండి. కాని కట్టించిన ఇల్లు మటుకు పేద వాడు తల ఎత్తుకొని తిరిగే విధంగా ఉండాలి. చాలామంది ధనికులు వారి యొక్క బిల్డింగులు, వాళ్ల ఇళ్లలో ఉన్న ఏ.సీలు చూచుకుంటూ ఉంటారు. అలాగే, పేదవారు కూడా తన ఇంటికి వచ్చి ఇంట్లో బాత్రూం ఉంది కాబట్టి నా భార్య చెంబు పుచ్చుకొని బయటకు వెళ్లనక్కరలేదనుకునే విధంగా ఇందిరమ్మ ఇళ్లు కట్టించండి. మరీ ఎక్కువ ఇళ్లు కాకుండా 10 లక్షల ఇళ్లే కట్టించండి. కనీసం లక్ష రూపాయలు లేకుండా కట్టే ఇల్లును ఇల్లు అంటారా? పేదరికాన్ని ఇన్‌సల్ట్ చేయవద్దు. I am glad. ప్రభుత్వం నన్ను పేదవాడిగా గుర్తిస్తే చాలు, పేదవాడిగా ఇన్‌సల్ట్ చేయవద్దనుకుంటాడు. కాబట్టి రూ.30000లతో ఇల్లు కట్టడమనేది న్యాయం కాదు. కాంగ్రెస్ వ్యక్తిగా ఈ మాట అంటున్నానంటే మీరు బాధ పడవచ్చు. I am really sorry. నేను భరించలేను.

( హర్షధ్వానాలు)

ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే డబ్బును మరొక పది వేల నుండి ఇరవై వేల రూపాయల వరకు పెంచమని ఐదు సంవత్సరాల క్రితమే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారిని అడిగితే పాలడగూ డబ్బులు ఎక్కడున్నాయన్నారు. అదే విషయాన్ని మరల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీలో అడిగినప్పుడు రోశయ్య గారు కూడా ఉన్నారు. ఆ సమన్వయ కమిటీ సమావేశంలో మరొక రూ.10000లు లేక రూ.20000లు పెంచమని అడిగినప్పుడు పాలడగు కాదులే అన్నారు. రాజశేఖరరెడ్డి గారు నాకన్నా వయస్సులో చిన్న వాడైనా ఆయనంటే నాకు వీక్‌నెస్ ఉంది కాబట్టి ఏమి మాట్లాడలేదు. But, I did not agree. రాజశేఖరరెడ్డి గారు చెప్పినవిధంగా అన్ని లక్షల ఇళ్లు కడతామని ఈ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయానికి నేను వ్యతిరేకం.

అలాగే శానిటేషన్ విషయంలో, జిల్లాకు రెండు, మూడు మున్సిపాలిటీలను మోడల్‌గా తీసుకొని వాటిని అద్దంలాగా ఉంచండి. Make it clean. మున్సిపాలిటీలను స్లమ్ లేకుండా ఉంచలేరా? ఒక్క మున్సిపాలిటీ కూడా స్లమ్ లేకుండా ఉంచలేరా? కాబట్టి మున్సిపల్ శాఖ మంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, డబ్బు లేదనకుండా వాటిని క్లీన్‌గా ఉంచే పద్ధతిలో ఏర్పాటు చేయండి.

MR.CHAIRMAN: Venkata Rao garu, please complete.

Sri P. VENKATA RAO: I will complete Sir. Make the Municipality clean and healthy. థియరీ చెప్పడం లేదు. ప్రాక్టికల్‌గా చెబుతున్నాను. అధ్యక్షా, ఇంతకుముందు నేను ఏం.ఎల్.ఏగా ఉన్నప్పుడు చేసిన కొన్ని పనులు నాకు ఓట్ల రూపంలో కలిసి రాకపోయినా మరో విధంగా కలిసి వచ్చాయి. ఏమి చేశానన్నది ఇప్పటికీ ప్రజల ముందు కనపడుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 50లక్షల మంది వరకు వెండర్స్ ఉన్నారు. వారు అమ్మే వస్తువులను నెత్తి మీద పెట్టుకొని ఒక చోటు నుండి మరొక చోటుకు వెళ్లాలంటే కాలి నడకన వెళ్ల వలసి వస్తుంది. ..

MR. CHAIRMAN: Venkata Rao garu I will adjourn the House. ఎంతసేపండి. Members are waiting. Please, conclude.

SRI P. VENKATA RAO: Kindly, permit me Sir. I am not wasting the time of the august House. సంక్షేమం విషయంలో పేదవారు తమ ఎనర్జిని సేవ్ చేసుకోవడానికీ, ఆర్థికంగా ముందుకు వెళ్లడం కోసం ఒక పది వేల రూపాయలు ప్రభుత్వ సబ్సిడి రూపంలోను, పది వేల రూపాయలు బ్యాంకు నుండి అప్పుగా ఏర్పాటుచేసి, మరొక ఐదు వేల రూపాయలు లబ్ధిదారుడే స్వయంగా సమకూర్చుకోవడం ద్వారా చిన్న టీ.వీ.ఎస్ మోటర్ సైకిల్ కొనుక్కునే ఏర్పాటుచేస్తే ఎనర్జి వేస్ట్ లేకుండా వాళ్లు అమ్మే వస్తువులను ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. దీనివల్ల వెండర్ల యొక్క ఎనర్జి సేవ్ అవడమే కాకుండా, వాళ్లు బ్రతకడానికి పనికివస్తుంది. ఆ వాహనానికి కావలసిన పెట్రోలు అతని డబ్బుతోనే కొనుక్కోగలుగుతాడు. దీని వల్ల ఎకానమీ పెరుగుతుంది. ఈ విధంగా చేస్తే, ఐదు రోజులలో వాళ్లు ఆర్థికంగా ముందుకు వెళ్లడాన్ని మనం చూడగలుగుతాము.

MR.CHAIRMAN: Venkata Rao garu, once again I am telling I will adjourn the House. Already, it is 2.05 P.M. It is too late. సభ్యులు ఎదురు చూస్తున్నారు. How much time will you take? Actually, I have to conclude by 1.30 P.M.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, వీరభద్రరావు గారు నిన్న నా సమయాన్ని తినేసారు. నిన్న ఒక నిమిషం మాత్రమే ఇచ్చారు.

విద్యకు సంబంధించి, రాష్ట్రమంతా హైదరాబాదు మీదనే కేంద్రీకరించబడి ఉంది. ఇది న్యాయం కాదు. విద్యార్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో పాస్ కావడానికి అవసరమైన ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్లను, స్టడీ సర్కిళ్లను తిరుపతి, విజయవాడ, వరంగల్, విశాఖపట్టణం, గుంటూరు మొదలైన పట్టణాలలో నెలకొల్పి, అనుభవమున్న మంచి, మంచి ఉపాధ్యాయులను నియమించినట్లయితే విద్యార్థులు హైదరాబాదు వరకు రాకుండా సరిపోతుంది. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ.30, 40 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే చాలు. శ్రీకాకుళం, విశాఖపట్టణం, తిరుపతి మొదలైన దూర ప్రాంతాల నుండి నిరుద్యోగులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం ఇక్కడకు వచ్చి ప్రిపేర్ కావడమనేది

కుదిరే పని కాదు కాబట్టి ఎక్కడిక్కడ స్టడీ సర్కిళ్లను నెలకొల్పి పేద విద్యార్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేరయ్యే అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఆదర్శ రైతు విధానానికి సంబంధించి, ఈ విధానాన్ని రద్దు చేయమని మీకు దండం పెడుతూ కోరుతున్నాను. ఎందుకంటే, ఈ విధానంలో ఆదర్శం ఉంటే ఉండవచ్చు గాని, రఘువీరా రెడ్డిగారిలోను, మీలోను ఆదర్శం ఉంది కాని, అక్కడ మటుకు ఆదర్శం లేదు. ఆదర్శ రైతు విధానాన్ని రద్దు చేస్తే ప్రభుత్వానికి చాలా డబ్బు ఆదా అవుతుంది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి హర్షద్వానాలు )

ఈ విధంగా ఆదా అయిన డబ్బును రైతాంగానికి మరొక రకంగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుంది కాబట్టి ఆదర్శ రైతు విధానాన్ని స్క్రాపు చేయమని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ప్రజల ఓరియంటేషన్‌గా ఉన్న ప్రభుత్వాన్ని బలపరుస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తూ, ఇంకా ఈ బడ్జెట్‌ను పెంచుకోవడానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Tuesday, the 2nd March, 2010

(Then the House adjourned at 2-07 P.M., to meet again at 10.00 a.m., on Tuesday, the 2nd March, 2010.)